# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్
ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,120 | పేజీలు -12 | గురువారం - 26 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-
PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094


## ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయి కానీ
## ఎప్‌స్టీన్ కుంభకోణంపై బిల్‌గేట్స్




ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉండటంపై క్షమాపణలు చెప్పిన బిల్‌గేట్స్

ఆయన నేరాల్లో భాగస్వామ్యం కాలేదని స్పష్టీకరణ

## నా జోక్యం లేకపోతే 3.5 కోట్ల మంది ప్రాణాలు పోయేవట: ట్రంప్




పాక్ ప్రధాని స్వయంగా ఈ మాట చెప్పారన్న అమెరికా అధ్యక్షుడు

భారత్ పాక్ యుద్ధాన్ని తానే ఆపానంటూ ట్రంప్ ప్రగల్భాలు

## ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి మోదీకి ఘన స్వాగతం పలికిన నెతన్యాహు

- ఇజ్రాయెల్‌కు చేరుకున్న ప్రధాని మోదీ
- విమానాశ్రయంలో మోదీకి స్వాగతం పలికిన నెతన్యాహు
- పలు రంగాల్లో కీలక ఒప్పందాలు చేసుకోనున్న భారత్-ఇజ్రాయెల్



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. టెల్ అవీవ్‌లోని బెన్-గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మోదీకి ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వయంగా విచ్చేసి, ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి ఘనస్వాగతం పలికారు. 2017లో తొలిసారి ఇజ్రాయెల్‌లో పర్యటించిన మోదీ, మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆ దేశ గడ్డపై అడుగుపెట్టడం మిగతా.. 2లో

## తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి




- కుమ్మెర జాతర ఘటనపై కేటీఆర్ ఆగ్రహం
- చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్
- సమాజం తలదించుకోవాల్సిన ఘటన జరిగిందన్న కేటీఆర్
- నిందితులను కాపాడే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అన్న కేటీఆర్

# మార్చి 16 నుంచి బడ్జెట్ సమావేశాలు..

- ★ ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా
- ★ సహజ మరణం పొందినా రూ.10 లక్షల పరిహారం
- ★ 17.07 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్య సేవల పథకం
- ★ 652 ప్రైవేట్ ఆస్పత్రుల్లో 1,998 రకాల వైద్య సేవలు
- ★ మార్చి 31లోగా మెట్రో రైలు తొలి దశ టేకోవర్ పూర్తి
- ★ జనగణనలో భాగంగా మే 11 నుంచి ఇళ్ల గణన
- ★ తెలంగాణ వైద్య విధాన పరిషత్.. డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మార్పు



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త. వారికి ఆరోగ్య భద్రత, జీవిత బీమా సదుపాయాన్ని కల్పిస్తూ ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రకటించింది. ఉద్యోగుల ప్రమాద బీమా పథకం కింద దేశంలో ఎక్కడా లేనివిధంగా 7.57 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రమాద బీమా వర్తించనుంది. ప్రమాదంలో మరణిస్తే రూ.1.25 కోట్లు, 60 ఏళ్ల వరకు సహజ మరణం పొందితే రూ.10 లక్షల ప్రయోజనం కలగనుంది. రాష్ట్ర ప్రభుత్వ, కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5.19 లక్షల మంది మిగతా.. 2లో

## మోదీ ఇజ్రాయెల్ పర్యటన.. "నమస్తే మోదీ" అంటూ ఇజ్రాయెల్ పత్రిక స్వాగతం




మరికాసేపట్లో ఇజ్రాయెల్ లో ల్యాండ్ కానున్న భారత ప్రధాని

ప్రత్యేకంగా స్వాగతించిన 'ద జెరూసలేం పోస్ట్'

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శంతను నారాయణ్ సమావేశం



- ఉద్యోగాలపై ఏఐ, నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలపై చర్చ
- ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై వారి మధ్య చర్చ
- రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్న సీఎం

హైదరాబాద్: అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణను తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, మిగతా.. 2లో

## కేరళ కేరళం అయింది.. మరి ఏళ్లుగా బెంగాల్ పేరు ఎందుకు మారడం లేదు?

కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు కేంద్రం ఆమోదం

తమ 'బంగ్లా' ప్రతిపాదన పెండింగ్‌లో ఉండటంపై మమతా బెనర్జీ ఆగ్రహం

మలయాళంలో 'కేరళం' అని పిలవడమే పేరు మార్పుకు కారణం

'బంగ్లా' పేరు బంగ్లాదేశ్‌తో గందరగోళం సృష్టిస్తుందని కేంద్రం అభ్యంతరం



ఢిల్లీ: కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చేందుకు కేంద్ర మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. మిగతా.. 2లో

## "ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యం వద్దు"..

అధికారులతో సమీక్షలో ఏపీ సీఎం చంద్రబాబు

రాజమహేంద్రవరం, శ్రీకాకుళం ఘటనలపై ఆరా

శ్రీకాకుళం డయేరియా బాధితుల్లో ఇద్దరికి సీరియస్

మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు సీఎంకు తెలిపిన అధికారులు




అమరావతి: ప్రజారోగ్యం విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. శ్రీకాకుళంలో విజృంభిస్తున్న డయేరియా, రాజమహేంద్రవరంలో మిగతా.. 2లో



## దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు

- నందిపల్లి గ్రామంలోని ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న జగన్
- భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని వ్యాఖ్య
- ఆలయ కమిటీని అభినందించిన జగన్

అమరావతి: కడప జిల్లా వేంపల్లె మండలం నందిపల్లి గ్రామంలోని నందీశ్వర ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో వైసీపీ అధినేత జగన్ పాల్గొన్నారు. శివ నామస్మరణతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగణంలో జగన్ సంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాల్లో మిగతా.. 2లో

# పారిశ్రామికాభివృద్ధికి 'క్లస్టర్' వ్యూహం..

- ఉద్యోగాల కల్పనపై మంత్రి లోకేష్ కీలక ప్రకటన
- క్లస్టర్ విధానంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్ల గుర్తించామన్న మంత్రి లోకేశ్
- ప్రపంచస్థాయి నైపుణ్య శిక్షణ, ఉద్యోగావకాశాలకు 'నైపుణ్యం' పోర్టల్
- పరిశ్రమల భాగస్వామ్యంతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల బలోపేతం



అమరావతి: రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసి, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం 'క్లస్టర్ బేస్డ్' విధానంతో ముందుకు వెళ్తోందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. సూపర్-6 హామీల్లో భాగంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు మిగతా.. 2లో

## జనసేన, బీజేపీతో అందుకే కలిశాం

మార్కాపురంలో చంద్రబాబునాయుడు




- మార్కాపురం జిల్లా కళ, వెలిగొండతో జలకళ, హార్టికల్చర్ రైతుల జీవితాల్లో కళకళ కార్యక్రమంలో చంద్రబాబు
- వేదిక వద్ద ఏర్పాటు చేసిన ర్యాంపుపై కలియతిరుగుతూ ప్రసంగం
- వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామని హామీ

# జనసేన, బీజేపీతో అందుకే కలిశాం

అమరావతి: గత వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసమైందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. పునర్నిర్మాణం కోసం గత ఎన్నికల్లో ప్రజల సహకారం కోరానని తెలిపారు. రాష్ట్రం కోసమే జనసేన, బీజేపీతో కలిసి ఎన్డీయే కూటమిగా ఏర్పడి ప్రజల ఆశీస్సులు అందుకున్నామని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేటుతో అఖండ విజయం కట్టబెట్టారని ఆనందం వ్యక్తం చేశారు. అరకు నుంచి ఉమ్మడి ప్రకాశం వరకు ఒక్క సీటు కూడా వైసీపీకి రాలేదని అన్నారు. 'మార్కాపురం జిల్లా కళ, వెలిగొండతో జలకళ, హార్టికల్చర్ రైతుల జీవితాల్లో కళకళ' కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన ర్యాంపుపై కలియతిరుగుతూ ప్రజల హర్షాతిరేకాల మధ్య ఆయన ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో ప్రకాశం, మార్కాపురం జిల్లా అంతా కూటమిని వంద శాతం గెలిపించాలని కోరారు. 150 కిలోమీటర్లు ప్రయాణించి ఒంగోలుకు వెళ్లాల్సిన ఇబ్బందిని తొలగిస్తూ మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నామని అన్నారు. మార్కాపురం జిల్లా మదనపల్లి జిల్లా, అలాగే పోలవరం జిల్లాను కూడా ఏర్పాటు చేశామని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలు నీరు, సౌకర్యాలు లేక ఇబ్బందులు పడ్డారని, మార్కాపురానికి మరో వరంగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఈ ప్రాజెక్టుకు తానే శంకుస్థాపన చేశానని, అదే ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఇప్పుడు తనకు అవకాశం వచ్చిందని అన్నారు. 2019-24 మధ్య రాష్ట్రానికి చీకటి రోజులు అని వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు ఒక్క అడుగు పడలేదని అన్నారు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే 4.35 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయని, గిద్దలూరు, ఎర్రగొండపాలెం, కనిగిరి లాంటి నియోజకవర్గాలతో పాటు ఉదయగిరి, కడప, బద్వేలుకు కూడా నీళ్లు వెళ్తాయని అన్నారు. గతంలో తాను ముఖ్యమంత్రిగా కొనసాగి ఉంటే 2021లోనే ప్రాజెక్టు పూర్తి చేసి నీళు ఇచ్చేవాళ్లమని వెల్లడించారు. గత పాలకుడు పనులు పూర్తి అయ్యాయని దొంగ నాటకాలు ఆడారని, పనులు పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేశారని విమర్శించారు. నిజంగానే ప్రాజెక్టు పనులు పూర్తి అయి ఉంటే ఇప్పుడు నేను రావాల్సిన అవసరమే ఉండేది కాదని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తి చేస్తానని నాలుగు సార్లు సభలు పెట్టి నాలుగు తేదీలు ఇచ్చాడని అన్నారు. ఉత్తుత్తి ప్రాజెక్టుకు రిబ్బన్ కట్ చేసి మోసం చేశాడని మాజీ ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. రూ.9081 కోట్ల నిధులు ఈ ప్రాజెక్టుకు అవసరమని, ఇప్పటి వరకు నిర్మాణానికి రూ.5451 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. భూసేకరణకు రూ.484 కోట్లు, పునరావాసానికి రూ.184 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రణాళిక చేశామని, మరో రూ.2,540 కోట్లు ఖర్చు చేస్తే కానీ వెలిగొండ పనులు పూర్తి కావని అన్నారు. గడచిన 20 నెలల్లో రూ.540 కోట్లు ఖర్చు చేసి పనులు వేగంగా చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. రూ.456 కోట్లతో విలువైన ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసి బహిరంగ సభకు వచ్చానని తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు ఖర్చు చేసి పనులు అయిపోయాయని పంగ నామాలు పెట్టారని మండిపడ్డారు. ఎవరు మంచి చేస్తే వారికి అండగా నిలిస్తేనే ప్రజల జీవితాలు మెరుగవుతాయని అన్నారు.

# తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి

హైదరాబాద్: తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని, సమాజం తలదించుకోవాల్సిన ఘటన కుమ్మెర జాతరలో జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుమ్మెర జాతరలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుమ్మెర గ్రామస్థులు ఈరోజు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన కేటీఆర్ మాట్లాడుతూ, ఈనాటికీ కులం పేరు మీద దాడులు దారుణమని అన్నారు. రెండేళ్ల చిన్నారికి కులం తెలుసా, మతం తెలుసా, పసిగుడ్డు ఏం అడిగిందని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ ఘటనకు కారణమైన 8 మందిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారి ప్రాణాలు తీసిన వారికి ఎవరూ అండగా నిలవవద్దని అన్నారు. నిందితులను కాపాడేయత్నం సిగ్గుమాలిన చర్య అన్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలని కేటీఆర్ అన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.

## ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయి కానీ
# ఎప్‌స్టీన్ కుంభకోణంపై బిల్‌గేట్స్

ఢిల్లీ: సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో తన పేరు ఉండటంపై మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్ గేట్స్ స్పందించారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నాయని, కానీ ఆయన నేరాల్లో భాగస్వామ్యం కాలేదని స్పష్టం చేశారు. జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో తనకు సంబంధం ఉండటంపై బిల్ గేట్స్ తన గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. తాను చట్టవిరుద్ధంగా ఏ పని చేయలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయని ఆయన అంగీకరించడం గమనార్హం. నేరాల్లో మాత్రం భాగస్వామ్యం లేదని 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' ఇంటర్వ్యూలో ఈ అంశాలను పేర్కొన్నారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు, అతని సమావేశాలలో గేట్స్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొనడం తాను చేసిన తప్పు అని అంగీకరించారు. ఎప్‌స్టీన్ నేరాలు తమ ఫౌండేషన్ విలువలకు, లక్ష్యాలకు వ్యతిరేకమని తెలిపారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు తమ ప్రతిష్ఠకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు.

## నా జోక్యం లేకపోతే 3.5 కోట్ల
# మంది ప్రాణాలు పోయేవట: ట్రంప్

అమెరికా : అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి పది నెలల కాలంలోనే ఏకంగా 8 యుద్ధాలను ఆపానని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇందులో భారత్, పాక్ ల మధ్య జరిగిన యుద్ధం అతి ముఖ్యమైందని అన్నారు. తాను జోక్యం చేసుకోనట్లైతే ఆ రెండు దేశాల మధ్య అణు యుద్ధం జరిగేదని చెప్పారు. అప్పుడు కనుక తన జోక్యం లేకపోతే 3.5 కోట్ల మంది ప్రాణాలు పోయేవని స్వయంగా పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ తనతో చెప్పారన్నారు. భారత్-పాక్ గొడవ పడుతుంటే తాను చూస్తూ కూర్చోలేదని.. యుద్ధం ఆపకపోతే రెండు దేశాల మీద 200 శాతం టారిఫ్ విధిస్తానని బెదిరించడంతో ఇద్దరూ దారికి వచ్చారని ట్రంప్ చెప్పుకొచ్చారు. గతేడాది మే నెలలో భారత్ 'ఆపరేషన్ సింధూర్' పేరుతో పాక్ మీద విరుచుకుపడినప్పుడు.. అది అణు యుద్ధానికి దారితీయకుండా ఆపింది తానేనని ఆయన 'స్టేట్ ఆఫ్ యూనియన్' ప్రసంగంలో ప్రకటించారు.

ఎవరి మధ్యవర్తిత్వం లేదన్న భారత్..

యుద్ధాన్ని ఆపింది తానేనని ట్రంప్ ఎన్ని డబ్బాలు కొట్టుకున్నా.. భారత్ మాత్రం దీన్ని అస్సలు ఒప్పుకోవడం లేదు. "మా మధ్య ఎవరూ మధ్యవర్తిత్వం వహించలేదు.. మా ఆర్మీ ఆఫీసర్ల మధ్య జరిగిన చర్చల వల్లే కాల్పులు ఆగాయి" అని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. ఏప్రిల్ 2025లో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ సరిహద్దు దాటి ఉగ్రవాదుల ఊచకోత కోసింది.

## మోదీ ఇజ్రాయెల్ పర్యటన.. "నమస్తే మోదీ"
# అంటూ ఇజ్రాయెల్ పత్రిక స్వాగతం

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2017 తర్వాత ఆయన చేస్తున్న రెండో పర్యటన కావడంతో ఇజ్రాయెల్ ప్రభుత్వం, అక్కడి మీడియా ఘన స్వాగతానికి ఏర్పాట్లు చేశాయి. ముఖ్యంగా ఇజ్రాయెల్ టాప్ వార్తాపత్రిక 'ద జెరూసలేం పోస్ట్' ప్రధాని మోదీ గౌరవార్థం ఒక ప్రత్యేక ఫ్రంట్ పేజీని డిజైన్ చేసింది. పత్రిక ఎడిటర్-ఇన్-చీఫ్ జ్వికా క్లెయిన్ తన 'ఎక్స్' ఖాతాలో ఈ స్పెషల్ కవర్ పేజీని షేర్ చేశారు. ప్రధాని మోదీ అభివాదం చేస్తున్న ఫోటోతో పాటు "వెల్కమ్ మోదీ", "నమస్తే" అంటూ హెడ్డింగ్స్ ఇచ్చారు. భారత్-ఇజ్రాయెల్ మధ్య బలపడుతున్న మైత్రికి ఇది నిదర్శనమని పత్రిక పేర్కొంది. ఈ పర్యటనలో మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్ 'నెసెట్' ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ గౌరవం దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించబోతున్నారు. ప్రధాని నెతన్యాహుతో కలిసి మోదీ రక్షణ, భద్రత, సైన్స్ అండ్ టెక్నాలజీ, మరియు గాజాలో తాజా పరిస్థితులపై చర్చలు జరపనున్నారు. అలాగే ఇజ్రాయెల్ లోని హోలోకాస్ట్ మెమోరియల్ 'యాద్ వాషెమ్'ను కూడా సందర్శిస్తారు. పర్యటన షెడ్యూల్ (భారత కాలమానం).. మధ్యాహ్నం 4:00 గంటలకు మోదీ ఇజ్రాయెల్ లో అడుగుపెడతారు. సాయంత్రం నెసెట్ లో ప్రసంగిస్తారు. రేపు ఉదయం ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌తో భేటీ మరియు కీలక ఒప్పందాలపై ప్రధాని మోదీ సంతకాలు చేస్తారు.

# దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు

మొదటి పేజి తరువాయి



శివ నామస్మరణతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగణంలో జగన్ సంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన హోమాలు, ప్రత్యేక అభిషేకాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాలుపంచుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం గావించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... దేవాలయాలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. "భక్తి మార్గం ద్వారానే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల పునర్నిర్మాణం జరగడం వల్ల ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. నందిపల్లిలో ఈ మహోత్సవాన్ని ఒక పండగలా నిర్వహించడం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు. కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, ఇతర సభ్యులను జగన్ ప్రత్యేకంగా అభినందించారు. నందీశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మార్చి 16 నుంచి బడ్జెట్ సమావేశాలు..

ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5.19 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులతోపాటు 2.38 లక్షల మంది పెన్షనర్లు రూపాయి కూడా ప్రీమియం చెల్లించకుండా లబ్ధిపొందనున్నారు. బ్యాంకర్ల ఆధ్వర్యంలో సింగరేణి బొగ్గు గనుల సంస్థతో పాటు విద్యుత్ సంస్థల్లో ఇప్పటికే అమలు చేస్తున్న ఈ టర్మ్ ఇన్సూరెన్స్ పథకాన్ని ఇకపై ఉద్యోగులందరికీ వర్తింపజేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సుమారు 5 గంటల పాటు సుదీర్ఘంగా చర్చించి ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం సమాచార, ప్రజాసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహచర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో కలిసి సచివాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఉద్యోగ సంఘాల చిరకాల డిమాండ్ మేరకు ఉద్యోగులకు నగదు రహిత వైద్య సదుపాయం కల్పించడానికి క్యాష్‌లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్(ఈహెచ్ఎస్) అమలు చేయాలని కేబినెట్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. 3.56 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులు, 2.88 లక్షల మంది పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు కలిపి మొత్తం 17.07 లక్షల మందికి ఈ పథకం కింద ప్రయోజనం లభించనుంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు 652 ఎంప్యానెల్ అయిన ప్రైవేట్ ఆస్పత్రుల్లో రూపాయి కూడా చెల్లించకుండా 1,998 రకాల వ్యాధులకు చికిత్స అందించనున్నారు. ఉద్యోగులు తమ మూల వేతనం నుంచి 1.5 శాతం వాటాను, రాష్ట్ర ప్రభుత్వం సమాన వాటాను ట్రస్ట్‌కు చెల్లించనుంది. ఏడాదికి ఉద్యోగులు, ప్రభుత్వం నుంచి చెరో రూ.528 కోట్ల చొప్పున మొత్తం రూ.1056 కోట్లు సీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ట్రస్ట్‌లో జమ కానున్నాయి. ఇటీవల ఉద్యోగులు, పెన్షనర్లకు వైద్య సేవల కోసం ప్రభుత్వం లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసీ) ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడిన ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని పొంగులేటి తెలిపారు. పథకం అమలు కోసం ఉద్యోగులు, పెన్షనర్లకు డిజిటల్ హెల్త్ ఎంప్లాయ్ కార్డు అందజేయనున్నారు.

గ్రామీణ, పట్టణ ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మరింత మెరుగైన వైద్య సేవలతోపాటు వైద్య ఆరోగ్య శాఖలో కీలక సంస్కరణలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ)ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ (డీఎస్‌హెచ్)గా మార్చే బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇన్నాళ్లు స్వయంప్రతిపత్తి గల వ్యవస్థగా ఉన్న టీవీవీపీకి పూర్తిస్థాయి ప్రభుత్వ విభాగ హోదా లభిస్తుంది. నిధుల కేటాయింపులో ప్రాధాన్యం పెరుగుతుంది. సర్జికల్స్, మెడిసిన్స్ కొనుగోలు వేగంగా జరుగుతుంది. డాక్టర్లు, సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడంతో వైద్య సేవలు మెరుగుపడుతాయి. రాష్ట్రంలో వివిధ విభాగాల పరిధిలో ఉన్న అన్ని ఆసుపత్రుల నిర్వహణ సమర్థవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని చర్చించింది. అవసరమైన కొత్త విధానాలపై అధ్యయనం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయ, డాక్టర్ శ్రీనాథ్ రెడ్డితో పాటు మరో ఇద్దరు అధికారులను కమిటీలో నియమించి వారి సూచనలు తీసుకుంటారు. ఆసుపత్రుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టేందుకు వైద్య సేవలు, పరిపాలన బాధ్యతలను వేర్వేరుగా విభజించే ప్రత్యామ్నాయాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. హెచ్ఎండీఏ విస్తరణలో భాగంగా వికారాబాద్ జిల్లాలోని నవాబ్‌పేట్ మండలంలోని చిట్టిగూడ, యావపూర్, మోమిన్‌పేట మండలంలోని టేకులపల్లి, ఎంకతాల గ్రామాలను హెచ్ఎండీఏలో విలీనం చేసే ప్రక్రియకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రూ.3,145 కోట్ల జీహెచ్ఎంసీ నిధులతో కాంప్రెహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రామ్ (సీఆర్ఎంపీ2) చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. తొలి దశ కింద ఉన్న 744 కిలోమీటర్లకు అదనంగా 300 కి.మీ. రోడ్లను రెండో దశ కింద అభివృద్ధి, నిర్వహణ చేపడతారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రూ.722 కోట్లతో మంజీరా తాగునీటి సరఫరా పథకం తొలి దశ, రెండో దశ పథకాలను.. రూ. 282 కోట్లతో ఉస్మాన్‌సాగర్ తాగునీటి సరఫరా పథకాన్ని ఆధునీకరించాలని కేబినెట్ నిర్ణయించింది. కాలం చెల్లిన పైప్‌లైన్లు, పంప్‌హౌజ్‌లు, మోటార్లు, ట్రీట్‌మెంట్ ప్లాంట్లతో 30 శాతం నీళ్లు వృథా అవుతున్నాయి. ఆధునీకరణలో భాగంగా వీటిని కొత్తగా ఏర్పాటు చేస్తారు. నీటి సరఫరా మెరుగు పడుతుంది. హైదరాబాద్ మెట్రో రైలు తొలి దశ ప్రాజెక్టును నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ నుంచి మార్చి 31లోగా స్వాధీనం చేసుకోవాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. 69 కి.మీ. తొలి దశ ప్రాజెక్టు స్వాధీనానికి తక్షణమే అవసరమైన చర్యలు ప్రారంభించాలని ఆదేశించింది. హైదరాబాద్ మెట్రో రైల్ స్వాధీనం, సాధ్యాసాధ్యాలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. అవసరమైతే రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనూ ఈ అంశంపై చర్చించాలని నిర్ణయించింది. మెట్రో రెండో దశ విస్తరణ పనులను వేగంగా ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రెండో దశ విస్తరణను మొత్తం ఒకే సంస్థ ఆధ్వర్యంలో చేపట్టాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మెట్రో తొలి దశ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ .. ఆర్థికంగా లాభాదాయకం కాదని రెండో దశ విస్తరణ చేపట్టేందుకు విముఖత తెలిపింది. పెరుగుతున్న ట్రాఫిక్, మెట్రో విస్తరించాల్సిన అవసరాల దృష్ట్యా ప్రభుత్వం మెట్రో తొలి దశను స్వాధీనం చేసుకోవటం అనివార్యమైందని ప్రభుత్వం తెలిపింది. రుణభారం సహా మొత్తం రూ.15 వేల కోట్లకు ప్రభుత్వం 'ఎల్ అండ్ టీ'కి చెల్లించాల్సి ఉంటుందని ఉపసంఘం తెలిపింది. మెట్రో ఆస్తుల విలువ రూ.19 వేల కోట్ల నుంచి రూ.22 వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా వేసింది. 22 శాతం తగ్గింపు ధరకు ప్రభుత్వం మెట్రో తొలి దశను సొంతం చేసుకుంటుంది. ఫేజ్2ఏలో భాగంగా 5 కొత్త కారిడార్లలో 76.4 కి.మీ., ఫేజ్2బీలో భాగంగా 3 కారిడార్లలో 86.1 కి.మీ. మెట్రో విస్తరణ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి పంపింది. ఈ నిర్ణయంతో మెట్రో విస్తరణ వేగవంతమవనుంది. టేకోవర్ కోసం ఏర్పాటు చేసిన కమిటీలో కేంద్రం తమ ప్రతినిధిగా యూపీ మెట్రో ఆథారిటీ ఎండీ సునీల్ కుమార్‌ను సభ్యుడిగా నియమించింది.

మార్చి 16 నుంచి బడ్జెట్ సమావేశాలు

రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మార్చి 16న ప్రారంభం కానున్నాయి. మొదట గవర్నర్ ప్రసంగం ఉండనుంది. 20న బడ్జెట్ ప్రతిపాదనలు సభలో ప్రవేశపెడతారు. 30వరకు సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

మే 11న జనగణనకు శ్రీకారం

జన గణన 2027 నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం తొలి విడత జరిగే ఇళ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్)ను రాష్ట్రంలో మే 11న ప్రారంభించి జూన్ 9 వరకు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. హౌజ్ లిస్టింగ్‌కు కేంద్రం నిర్దేశించిన 33 ప్రశ్నల నమూనాను సమావేశంలో సీఎస్ వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతోపాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జనగణన ప్రక్రియలో పాలుపంచుకుంటారు. రెండో దశ జనగణన ప్రక్రియను 2027 ఫిబ్రవరిలో చేపడతారు.

కోహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్

రంగారెడ్డి జిల్లా కోహెడలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్, ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు అవసరమైన 223.09 ఎకరాల భూమిని టీజీఐఐసీకి బదలాయించాలని నిర్ణయించింది. ఓఆర్ఆర్‌కు ఆనుకుని కోహెడలో టీజీ హౌసింగ్ బోర్డు ఆధీనంలో ఉన్న 239 ఎకరాలను ప్రపంచస్థాయి ప్రమాణాలతో పండ్ల మార్కెట్ ఏర్పాటుకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు బదిలీ చేయాలని నిర్ణయించింది. మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం గుమ్మడూరులో జేఎన్టీయూ ఆధ్వర్యంలోని ఇంజనీరింగ్ కాలేజీకి 70 ఎకరాలు, శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణానికి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్‌లో 36 ఎకరాలను కేటాయించింది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, మెదక్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాల్లోని 21 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణానికి 2025 ఎకరాల భూములు కేటాయించింది. రూ.200 కోట్లతో ఒక్కో స్కూల్ నిర్మించనున్నారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు అవసరమైన 42 ఎకరాల రక్షణ శాఖ భూములను తీసుకున్నందున సమాన విలువైన 153 ఎకరాల భూములను రక్షణ శాఖకు కేటాయించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. భద్రాచలంలో గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియం నిర్మాణానికి 5 ఎకరాల భూమిని కేబినెట్ కేటాయించింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం నిర్మాణానికి ఖమ్మం అర్బన్ మండలం ధంసలాపురం గ్రామంలో 20 ఎకరాలు కేటాయించింది. టీటీడీ సొంత నిధులతో దేవాలయం, స్టేడియం, ఫంక్షన్ హాల్ నిర్మించడానికి బోర్డు ఆమోదం తెలిపింది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి 3 ఎకరాల 12 గుంటలను దేవాదాయ శాఖకు కేటాయించింది. హెచ్ఎండీఏ (నవీణూ) పరిధిలోని నియోపోలీస్ పరిసర ప్రాంతాల్లో నీటి సరఫరాకు సంబంధించి మౌలిక వసతుల కల్పనకు గండిపేట మండలం కోకాపేటలో శారద పీఠానికి చెందిన స్థలాన్ని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ అండ్ సీవరేజీ బోర్డుకు కేటాయించడంతోపాటు శారద పీఠానికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. క్యూర్ ఏరియాలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల దగ్గర నిర్మించిన దుకాణాలు వేలం వేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులను రాబట్టుకోవడానికి ప్రయత్నించడంపై చర్చించింది. డేటా సెంటర్లకి క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 300 మెగావాట్ల లోపు విద్యుత్తు వినియోగించే డేటా సెంటర్లకు రెన్యుబుల్ ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

# పారిశ్రామికాభివృద్ధికి 'క్లస్టర్' వ్యూహం..

మొదటి పేజి తరువాయి

సూపర్-6 హామీల్లో భాగంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పనపై ప్రభుత్వ ప్రణాళికను ఆయన వివరించారు. ఈ కొత్త విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించినట్లు లోకేశ్ తెలిపారు. రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, కడప-చిత్తూరుల్లో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్, నెల్లూరులో గ్లాస్, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైసెస్ వంటి క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒకే చోట ప్రధాన పరిశ్రమలతో పాటు వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లను నెలకొల్పడం ద్వారా బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మించడమే తమ లక్ష్యమని వివరించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో తయారయ్యే ప్రతి 100 ఏసీలలో 50 మన రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతున్నాయని, డైకిన్, ఎల్జీ వంటి కంపెనీలు తమకు అవసరమైన కోర్సులను ఐటీఐలలో ప్రవేశపెట్టాలని కోరాయని చెప్పారు. పరిశ్రమల భాగస్వామ్యంతో కోర్సుల కరిక్యులమ్ మార్చి, యువతకు నాణ్యమైన శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీఎస్ఎస్‌డీసీ, సీడాప్, న్యాక్ ద్వారా 73,000 మందికి శిక్షణ ఇవ్వగా, వారిలో 40,000 మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగావకాశాలు సులభంగా కల్పించేందుకు 'నైపుణ్యం' పేరుతో ఒక వినూత్న పోర్టల్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ప్రపంచంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత టెక్నాలజీతో ఈ పోర్టల్ పనిచేస్తుందని, దీని ద్వారా యువత తమ నైపుణ్యాలను స్వయంగా అంచనా వేసుకోవచ్చని, రెస్యూమ్ తయారు చేసుకోవచ్చని, ఆన్‌లైన్ కోర్సులు నేర్చుకోవచ్చని వివరించారు. ఏఐ ట్యూటర్ ద్వారా ఇంటర్వ్యూలకు కూడా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటివరకు నిర్వహించిన 1,587 జాబ్ మేళాల ద్వారా 1,08,747 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. నిర్మాణ రంగంలో ప్రపంచస్థాయి కార్మికులను తయారు చేసేందుకు న్యాక్‌ను 90 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన బలోపేతం చేస్తామని మంత్రి లోకేశ్ సభకు హామీ ఇచ్చారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేసి ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించడమే తమ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో
# శంతను నారాయణ్ సమావేశం

హైదరాబాద్: అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణను తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, గ్రీన్ ఎనర్జీ, కొత్త అవకాశాలు వంటి అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై శంతను నారాయణ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణను తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి కీలక కంపెనీలను ఆకర్షించడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# "ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్యం వద్దు"..

మొదటి పేజి తరువాయి




కలకలం రేపిన కల్తీ పాల ఘటనలపై బుధవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళంలో డయేరియా బారిన పడి ప్రస్తుతం 76 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని.. ఒకరికి వెంటిలేటర్‌పై, మరొకరికి డయాలసిస్ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా క్లీన్ డ్రింకింగ్ వాటర్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. కాగా, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా స్వయంగా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. రాజమహేంద్రవరం ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. పాల శాంపిల్స్ నివేదిక రాగానే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా మున్సిపల్, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

## ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి మోదీకి
# ఘన స్వాగతం పలికిన నెతన్యాహు

మొదటి పేజి తరువాయి


ఆ దేశ గడ్డపై అడుగుపెట్టడం ఇరు దేశాల మధ్య బలపడుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలిచింది. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన ఘట్టం ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పార్లమెంట్ ను ఉద్దేశించి ప్రసంగించనుండటం. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించబోతున్న మొట్టమొదటి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించనున్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని నెస్సెట్ భవనాన్ని భారత త్రివర్ణ పతాక వర్ణాలతో అలంకరించడం విశేషం. ఈ గౌరవం ప్రపంచంలోని అతికొద్ది మంది నేతలకు మాత్రమే దక్కుతుంది. పర్యటనలో భాగంగా ఇరువురు నేతలు పశ్చిమాసియాలో మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. రేపు జరగనున్న ఉన్నత స్థాయి సమావేశంలో ఆర్థిక, భద్రత, రక్షణ, సాంకేతికత, వ్యవసాయ రంగాల్లో కీలక ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకాలు చేయనున్నాయి. ముఖ్యంగా రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతికత బదిలీపై చర్చలు జరగనున్నాయి. మరోవైపు, మోదీ రాకను పురస్కరించుకుని ఇజ్రాయెల్ మీడియా 'నమస్తే.. షాలోమ్' అంటూ ఫ్రంట్ పేజీ కథనాలతో స్వాగతం పలికింది. "మోదీ, నెతన్యాహుల మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహం కేవలం ఇద్దరు నేతల మధ్య సంబంధం మాత్రమే కాదు, ఇది రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న దృఢమైన బంధం" అని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం పేర్కొంది. పర్యటనలో భాగంగా మోదీ ప్రవాస భారతీయులతో కూడా సమావేశమై, వారితో సంభాషించనున్నారు.

# కేరళ కేరళం అయింది.. మరి ఏళ్లుగా బెంగాల్ పేరు ఎందుకు మారడం లేదు?

మొదటి పేజి తరువాయి

అయితే, ఈ పరిణామం పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ చర్చకు దారితీసింది. తమ రాష్ట్రం పేరును 'బంగ్లా'గా మార్చాలన్న ప్రతిపాదన ఏళ్లుగా పెండింగ్‌లో ఉండగా, కేరళకు సులువుగా అనుమతి ఇవ్వడంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మలయాళంలో రాష్ట్రాన్ని 'కేరళం' అనే పిలుస్తారు. ఈ నేపథ్యంలో తమ భాష, సాంస్కృతిక అస్తిత్వానికి అనుగుణంగా రాజ్యాంగంలోనూ పేరు మార్చాలని కోరుతూ 2024 జూన్‌లో కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ ప్రతిపాదనను పరిశీలించిన కేంద్రం, కేబినెట్‌లో ఆమోదించింది. త్వరలో పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదం పొందిన తర్వాత ఈ పేరు మార్పు అధికారికంగా అమల్లోకి వస్తుంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్ పేరు మార్పు వ్యవహారం దశాబ్దాలుగా నలుగుతోంది. తమ రాష్ట్రం పేరును 'బంగ్లా'గా మార్చాలని మమతా బెనర్జీ ప్రభుత్వం 2018లో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. అయితే, ఈ పేరు పొరుగున ఉన్న 'బంగ్లాదేశ్' పేరుతో గందరగోళానికి దారితీస్తుందని గతంలో కేంద్ర విదేశాంగ శాఖ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడు కేరళ ప్రతిపాదనకు ఆమోదం లభించడంతో, తమకు ఎందుకు అనుమతి ఇవ్వరంటూ కేంద్రాన్ని మమతా బెనర్జీ నిలదీస్తున్నారు. ఈ అంశంపై ఆమె కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచే అవకాశం కనిపిస్తోంది.

## ఐ-ప్యాక్ తో ఒప్పందం కుదుర్చుకున్న అఖిలేశ్ యాదవ్



ఢిల్లీ: భారత రాజకీయాల్లో కీలకమైన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు 2027 ప్రారంభంలో జరగనున్నాయి. కానీ, అప్పుడే ఆ రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలయింది. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో అధికారాన్ని కైవసం చేసుకునేందుకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ భారీ స్కెచ్ వేశారు. వరుసగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యంగా... దేశంలోనే అత్యంత విజయవంతమైన రాజకీయ వ్యూహకర్తల సంస్థ 'ఐ-ప్యాక్' తో అఖిలేశ్ ఒప్పందం కుదుర్చుకున్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ ఇచ్చిన సూచన మేరకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు అఖిలేశ్ యాదవ్ స్పష్టం చేశారు. ఐ-ప్యాక్ వ్యూహాలతోనే బెంగాల్‌లో టీఎంసీ, తమిళనాడులో డీఎంకే విజయాలు సాధించిన నేపథ్యంలో, అదే ఫార్ములాను యూపీలోనూ వర్తింపజేయాలని ఆయన నిర్ణయించారు. పార్టీ ప్రచారాన్ని కేవలం పట్టణాలకే పరిమితం చేయకుండా జిల్లా, బూత్ స్థాయి వరకు బలంగా తీసుకువెళ్లే బాధ్యతను ఐ-ప్యాక్‌కు అప్పగించారు.

## పట్టణ కేంద్రంలోని ప్రగతి కళాశాల ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .

పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ సెక్షన్ 163 (144 సెక్షన్) అమలు.

పరీక్షల సమయంలో పట్టణంలోని అన్ని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేత.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 25.(లోకల్ గైడ్).జిల్లాలో ఫిబ్రవరి 25 నుండి మార్చి 18, 2026 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రగతి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మికంగా సందర్శించి, పరీక్షల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, పోలీస్ సిబ్బంది డ్యూటీలను స్వయంగా పరిశీలించారు. పరీక్షల పారదర్శకతకు ఎలాంటి భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, పరీక్ష కేంద్రాల వద్ద భారతీయ న్యాయ సంహిత ( బి ఎన్ ఎస్) సెక్షన్ 163 (144 సెక్షన్) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులుగా తిరగడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు, ఇతర అనధికార కార్యకలాపాలు నిర్వహించరాదని ఆదేశించారు. పరీక్ష సమయాల్లో సంబంధిత సెంటర్లను మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.పరీక్ష కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. విద్యార్థులు నిబంధనలు కచ్చితంగా పాటించి, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పరీక్షల కాలమంతా ప్రతి కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు, మొబైల్ పట్రోలింగ్, ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్యను సన్మానించిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 25 .(లోకల్ గైడ్)మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న-సోమనర్సయ్య ని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న-సోమనర్సయ్య ని ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపిన వారిలోఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ ,మోత్కూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిరుమర్తి యాదయ్య,బండారి మల్లయ్య, జిల్లా నాయకులు బోయ లింగయ్య,మాతంగి అశోక్,తొంట పాండు, యాదగిరి,పానుగంటి రాణి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి .

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25.( లోకల్ గైడ్). ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఇందుకు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణతను పొందాలన్నారు.బుధవారం ఆయన జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ హాస్టల్లలో ఉంటూ పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో



ఉన్న ఉదయాదిత్య భవన్లో ఏర్పాటుచేసిన ఓరియంటేషన్, కౌన్సిలింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఎలా చదివామన్నది ముఖ్యం కాదని ,పరీక్ష ఎంత బాగా రాశామన్నది ముఖ్యమని అన్నారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడవద్దని ,ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, ఏవైనా సందేహాలు తలెత్తితే టీచర్ల ద్వారా ముందే నివృత్తి చేసుకోవాలని, ప్రశ్నించినప్పుడే లాభం కలుగుతుందని ,ఈ సూత్రాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత సంవత్సరం జిల్లాలో ఎస్ సి హాస్టల్లలో ఉంటూ పదవ తరగతి చదివిన విద్యార్థుల ఉత్తీర్ణత 93% శాతం ఉండగా ,ఈ సంవత్సరం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి సబ్జెక్టు, ప్రతి లెసన్ బాగా చదవడమే కాకుండా, రివిజన్ చేయాలని ఇందుకు పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి జీవితానికి టర్నింగ్ పాయింట్ అని, భవిష్యత్తు మొత్తం దీనిపైనే ఆధారపడి ఉంటుందని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు, ఉద్యోగాలు సాధించేందుకు, అలాగే బ్యాంకు ద్వారా పొందే రుణాలు పొందేందుకు పదవ తరగతి మార్కులను ప్రమాణికంగా తీసుకోవడం జరుగుతుందని, అందువల్ల బాగా చదివి మంచి మార్కులు పొందాలన్నారు. కాగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఈ సంవత్సరం జిల్లాలో 726 మంది హాజరవుతున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ తెలిపారు. ఎస్ సి సంక్షేమ హాస్టళ్ల సంక్షేమ అధికారులు, ట్యూటర్స్ తదితరులు ఉన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాల కల్పనలో రాజీ పడవద్దు.

ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి ఆదేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 25. (లోకల్ గైడ్). బుధవారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, పరీక్ష కేంద్రాలలో సౌకర్యాలు, తదితర అంశాలపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, టాయిలెట్స్, తాగునీరు, క్లాక్ రూమ్, ప్రశ్న పత్రాలు, ఆన్సర్ షీట్ల డిపాజిట్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి వెంట తీసుకువచ్చిన పుస్తకాలు, మొబైల్ ఫోన్లు, వాచ్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులన్నింటిని భద్రపరచుకునేందుకు ప్రతి పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని పునరుద్ఘటించారు.అలాగే అన్ని పరీక్ష కేంద్రాలలో తాగునీటితోపాటు, విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్లో నుంచి క్వశ్చన్ పేపర్లను జాగ్రత్తగా బందోబస్తుతోపాటు తీసుకురావాలని, అలాగే ఆన్సర్ సీట్లు సైతం పోలీస్ భద్రతతో డిపాజిట్ చేయాలని చెప్పారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా జిల్లాలో ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగడానికి వీలులేదని, అంతేకాక విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నారు. పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 18 వరకు జరగనున్నాయి. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలను నిర్వహించనుండగా, జిల్లా నుండి మొదటి, రెండవ సంవత్సరం జనరల్, ఒకేషనల్ కలుపుకొని 27018 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. మొదటి రోజు పరీక్షకు జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో కలుపుకొని 97% హాజరు నమోదయినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి తెలిపారు.

## యూరియా యాప్ రద్దు చేయాలి.

రైతాంగానికి సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి.

రైతులతో కలిసి సిపిఎం ధర్నా.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 25. (లోకల్ గైడ్).యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని, యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియా యాప్ ను ఎత్తివేసి రైతులకు సరిపడా అందించాలని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు. బుధవారం పానగల్లు పిఎసిఎస్ గోదాం ముందు రైతులతో కలిసి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా పంపిణీ పై సరైన ప్రణాళిక లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు పొలాలు పొట్టదశలో ఉన్నాయని, ఈ సమయంలో వ్యవసాయానికి యూరియా ఎంతో అవసరం అన్నారు. యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, చాలామంది అవగాహన లేని రైతులు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. యాప్ ద్వారా యూరియా కోసం సబ్మిట్ టచ్ చేయగానే యూరియా స్టాక్ లేనట్లు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు యూరియా కొనుగోలు కోసం యాప్ ప్రక్రియను వెంటనే ఎత్తివేయాలన్నారు. రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచాలని కోరారు. యాప్ ద్వారా వస్తున్న ఓటీపీ నెంబరు చెప్పడం ద్వారా సైబర్ నేరాలు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు ప్రభుత్వం వెంటనే యూరియా యాప్ రద్దుచేసి రైతాంగానికి సరి పడ అన్ని షాపులలో నిల్వ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రోజు వందలమంది రైతులు పనులు వదులుకొని యూరియా కోసం ఎదురుచూస్తున్నారని నిమిషంలో స్టాక్ అయిపోయినట్టుగా చూపిస్తుందని అన్నారు విడతల వారీగా ఇవ్వడం ద్వారా యూరియా వేసిన పంట పెరిగి వేయని పంట ఎదగకపోవడం వలన దిగుబడి తగ్గి రైతు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు యాప్ రద్దుచేసి పంటకు అనుగుణంగా అన్ని షాపులలో యూరియా అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు అవుట రవీందర్, మైల యాదయ్య, ఆకిటి లింగమ్మ ,పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, గుండాల నరేష్, కన్నెకంటి సత్యనారాయణ, రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు ఊట్కూరి మధుసూదన్ రెడ్డి సిపిఎం రైతు సంఘాల నాయకులు సింగం రాములు ఆదిరెడ్డి రుద్రాక్ష యాదయ్య, నకరికంటి జానయ్య, ఆవుల అనురాధ, కనుకుంట్ల ఉమారాణి, రుద్రాక్షి రామచంద్రు, సోములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి డివిజన్ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం... మేయర్



ఖమ్మం:లోకల్ గైడ్ :నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ సుగ్గలవారి తోటలో సీసీ డ్రైన్ నిర్మాణానికి నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ, కొబరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులను



ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి సుమారు 19 లక్షల వ్యయంతో చేపట్టనున్నారని తెలిపారుప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు ఈ సీసీ డ్రైన్ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు డీసీసీబి బ్యాంక్ డైరెక్టర్ పునుకొల్లు రామబ్రహ్మం, పృధ్వి ,బుజ్జి,వలభజ్జి ప్రసాద్, సుభాష్, లక్ష్మణ్,వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చదివేలా బోధన అభ్యసన ప్రక్రియలు కొనసాగించండి..

జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్,పెసర ప్రభాకర్ రెడ్డి..



మధిర,ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్):ఈరోజు అకాడమిక్ సందర్శనలో భాగంగా మధిర మండలములోని సిరిపురం ప్రాథమిక పాఠశాల,సిరిపురం హరిజనవాడ ప్రాథమిక పాఠశాల,మరియు సిరిపురం ఉన్నత పాఠశాలలో జిల్లా అకాడమిక్ అధికారి సందర్శించడం జరిగింది.దీనిలో భాగంగా ఉన్నత పాఠశాలలో తరగతి గది పరిశీలన మరియు ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని మరియు ఫౌండేషనల్ లెర్నింగ్ సర్వే కోసం జరుగుతున్న సన్నద్ధతను పరిశీలించారు.ప్రాథమిక పాఠశాలలో రెండు మూడవ తరగతి విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించిన అనంతరం వర్కు బుక్కుల కరెక్షన్ ను పరిశీలించారు.అనంతరం ఆయన ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి ప్రతి తరగతిలోని ప్రతి విద్యార్థి చదివేలాగా ప్రోత్సహించాలని విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధనఅభ్యసన ప్రక్రియలను చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల,మరియు ప్రాథమిక పాఠశాలల,ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు,పాల్గొన్నారు....

## కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో తుడుమేడు గ్రామానికి చెందిన నిల్మకంటి శంకరయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం.

కానా ప్రతినిధులకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం తరపున ధన్యవాదములు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 25. (లోకల్ గైడ్) నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం తుడుమేడు గ్రామం చెందిన కల్లుగీత కార్మికుడు వెల్మకంటి శంకరయ్య తండ్రి శ్రీరాములు గౌడ్ వయసు 52 సంవత్సరాలు తన కులవృత్తిలో భాగంగా తేదీ 31-12 2025 రోజున సాయంత్రం7-00 గంటలకు తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలుజారి కిందపడి ఎడమ కాలు కుడి చెయ్యి మరియు బర్రింక బొక్కలు విరిగినవి. వెంటనే నల్గొండ విటల్ హాస్పిటల్ అడ్మిట్ అయినాడు అదే రోజు చికిత్స చేసినారు వీరికి సంబంధించిన వివరాలు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ పుచ్చకాయల నర్సిరెడ్డి కానా స్థానిక ప్రతినిధి బల్గూరి వెంకట్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న. కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్ర స్ట్ సభ్యులు వెంటనే వారి కుటుంబానికి రూ.10 వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం ఉత్తిదారుల భవనంలో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కానా స్థానిక ప్రతినిదులు బల్గూరి వెంకట్ గౌడ్, నాతి గణేష్ సహకారంతో కానా సంస్థ సభ్యులు ఆర్థిక సాయం చేసినందుకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా కమిటీ ఎం వి ఎన్ విజ్ఞాన ట్రస్ట్ తరపున కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ సందర్భంగాఎంవిఎన్ విజ్ఞాన ట్రస్ట్ కన్వీనర్ పుచ్చకాయల నర్సిరెడ్డి కొండా వెంకన్న లు మాట్లాడుతూ వారి జీవనో ఉపాధి తాటి చెట్టు ఎక్కి కళ్ళు తీసుకొని జీవించేవారు వారు తాడిచెట్టు ఎక్కుబడి ఉండటం వల్ల జీవనోపాధి కొరకు వారికి ఆర్థిక సాయంగా పదివేల వారి కుటుంబానికి అందించడం అభినందనీయమని వారు అన్నారు కొండా వెంకన్న మాట్లాడుతూ తాటి చెట్టు ఎక్కి జీవనోపాధికి. కళ్ళు గీసి అమ్ముకొని జీవిస్తున్నారని వీరికి ప్రమాదవశాత్తు తాటిచెట్టు నుంచి పడి ఆర్థిక సాయం కానా సమస్త ఆర్థిక సాయం అందించడంతోపాటు వారి పిల్లలు చదువులు కూడా సహాయం చేస్తున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా బేరర్ ఉప్పల గోపాల్ బొల్లు రవీంద్ర కుమార్ , కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సిఐటియు జిల్లా నాయకులు ఆదిమల సుధీర్ భీమ గాని గణేష్ కుర్తాల గోపాల్ జ్యోతి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## తుమ్మల నాగేశ్వర్ రావు గారిపై దుష్ప్రచారాలు చేయడమే పనిగా ఈ రోజు కొందరు రాజకీయ పార్టీలు, ముఖ్యంగా ఎందుకు అరుస్తున్నాయి తెలుసా?



ఖమ్మం లోకల్ గైడ్ :భయం. స్పష్టమైన భయం.ఎందుకంటే తుమ్మల నాగేశ్వరరావు గారు ఒకసారి అక్రమాలపై దృష్టి పెట్టితే ఆ ఫైల్ చివరివరకు వెళ్తుంది. ప్రభుత్వ భూములు ఎక్కడ దోచుకున్నారో, ఎవరి పేర్లపై దాచారో, ఎవరు పేదల పేరుతో డబ్బులు వసూలు చేసారో అన్నది వెలుగులోకి వస్తుందనే భయం.అక్రమంగా ప్రభుత్వ భూములు ఆక్రమించి కోట్ల విలువైన ఆస్తులు సొంతం చేసుకున్నవారికి ఇప్పుడు నిద్ర పట్టడం లేదు. “రేపు తుమ్మల మన వెనకాల పడతారా? మనం దోచుకున్న భూములను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలా? జైలుకు వెళ్లాల్సి వస్తుందా?” అన్న ఆందోళన వారిని కుదిపేస్తోంది. అందుకే ఫేక్ న్యూస్, అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాలు.తుమ్మల గారు భూములు ఆక్రమించే నాయకుడు కాదు. ఆక్రమించిన భూములను తిరిగి ప్రభుత్వానికి తీసుకువచ్చే నాయకుడు. అదే తేడా.పేదల పేరుతో రాజకీయాలు చేసే వారు ఒక వైపు.పేదలకు నిజంగా న్యాయం చేసే వారు మరో వైపు.అధికారంలో ఉన్నా, లేకపోయినా ఆయన వ్యక్తిత్వం మారదు. అధికారంలో ఉంటే అభివృద్ధి కోసం కఠిన నిర్ణయాలు తీసుకుంటారు. అధికారంలో లేకపోతే తన వ్యవసాయం చూసుకుంటూ గౌరవంగా జీవిస్తారు. రాజకీయాలు ఆయనకు వ్యక్తిగత సంపాదన కోసం కాదు, ప్రజల ఆస్తిని కాపాడటానికి.ఖమ్మం ప్రజలు చూస్తున్నారు. ఎవరు దోచుకున్నారు, ఎవరు కాపాడుతున్నారు అన్నది వారికి తెలుసు.భూములు దోచుకున్నవారే ఈరోజు ఎక్కువగా కేకలు వేస్తున్నారు.నిజం నెమ్మదిగా నడిచినా గమ్యానికి చేరుతుంది. తుమ్మల గారి పోరాటం చట్టపరమైనది, ప్రజాపరమైనది, న్యాయపరమైనది.అసత్యాలు గోల చేస్తాయి. నిజం తీర్పు చెబుతుంది.చిట్ల నర్సింహ ముదిరాజ్ దశదినకర్మ కార్యక్రమంలో టెలికం బోర్డు నెంబర్ బైండ్ల కుమార్ ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు బిదిశా కమిటీ మెంబర్స్ సుజాత మరియు పటాన్ చేరువు టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు అడ్వకేట్ బి నాగరాజు యాదవ్ పాల్గొన్నారు

## రబీ రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి సిపిఎం డిమాండ్



నారాయణపేట ఫిబ్రవరి 25:(లోకల్ గైడ్)మాగనూరు మండల కేంద్రంలో బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులకు రబీ రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగాసిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం రబి రైతు భరోసా పెట్టుబడి సాయం సాగుకాలం గడుస్తున్న సాయం అంద కపోతే రైతు ఎలా బత కాలి అనీ ప్రశ్నించారు.అన్నదాత ఆకలి కేకలు వినబడడం లేదా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తా ఉందనీ అన్నారు. తక్షణమే రబీ రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజ నూర్ ఆంజనేయులు ,భరత్ కుమార్ మంగలి అశోక్ పుంజనూరు మహాదేవ్ బొల్ల దేవప్ప గడ్డమీది నరసప్ప కొత్తపల్లి శంకరప్ప వడ్డే మారెప్ప ఎలిగండ్ల నర్సింలు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు భరోసా : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్)ఆడబిడ్డల వివాహానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ గ్రామీణ మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద కుటుంబాల్లో పుట్టిన ఆడబిడ్డల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని వారికి ఆడబిడ్డలకు భరోసా కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వివాహ సమయంలో భారం తగ్గించేందుకు ఈ పథకాన్ని ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తోందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల అభివృద్ధి, సాధికారత కోసం వారి పేరుతోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు పథకాలు ప్రవేశపెట్టామని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దరాం సుధాకర్ రెడ్డి ,హన్వాడ మండల్ ప్రెసిడెంట్ మహేందర్ ,సర్పంచ్ బొట్టు శ్రీను ,సుధాకర్ ,సతీష్ ,సుదర్శన్ ,లింగం నాయక్ ,శంకర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు టంకర కృష్ణయ్య ,నవనీత ,మల్లేష్ ,సత్యం,సీతారాం నాయక్ ,వెంకటయ్య ,యాది రెడ్డి ,లీడర్ రఘు , ఏసు దాస్ ,కార్పొరేటర్ ప్రశాంత్ ,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఈఎస్ఐ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి25(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్‌పేషెంట్ విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులు, మందుల సరఫరా, వైద్య సేవల పరిస్థితిని ఎంపీ స్వయంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు వరంగల్ జిల్లాకు త్వరలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్టైల్ పార్క్, విమానాశ్రయం వంటి మూడు ప్రధాన ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో కార్మికుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. ఈ కారణంగా చికిత్స కోసం ఈఎస్ఐ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య మరింత పెరుగుతుందని పేర్కొంటూ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి సౌకర్యాలను ఇప్పటినుంచే బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఈఎస్ఐ ఆసుపత్రిని తనిఖీ చేసినట్లు ఎంపీ వెల్లడించారు.అనంతరం ఆసుపత్రి వైద్యులు, నర్సులు, సిబ్బందితో సమావేశమై ఆసుపత్రి నిర్వహణ, సౌకర్యాల లోటుపాట్లు, సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వైద్యుల ఖాళీల భర్తీ, మందుల కొరత, శానిటేషన్ పరిస్థితులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.ఆసుపత్రికి అవసరమైన నిధులు, వసతులు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం తో పాటు జంగిల్ క్లియరెన్స్ చేపట్టి తక్షణమే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓడాక్టర్ బి. సాంబశివరావు, ఆసుపత్రి సివిల్ సర్జన్స్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ అశోక్, డాక్టర్ రామచంద్ర, ఆర్ ఎం ఓ డాక్టర్ యుగేందర్ ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిటిఆర్ఎస్ హైదర్షగోట్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొనడం జరిగింది



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25 ( లోకల్ గైడ్ ప్రతినిధి)చిట్ల నర్సింహ ముదిరాజ్ దశదినకర్మ కార్యక్రమంలో టెలికం బోర్డు నెంబర్ బైండ్ల కుమార్ దిశా కమిటీ మెంబర్స్ సుజాత మరియు పటాన్ చేరు టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు అడ్వకేట్ బి నాగరాజు యాదవ్ ,టిఆర్ఎస్ హైదర్షగోట్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్న ఘనంగా నివాళులు అర్పించారుహైదరాబాద్ జిల్లా గడ్డిపోతారం కాజిపల్లి గ్రామానికి చెందిన చిట్ల నర్సింహ ముదిరాజ్ అకాల మరణం పట్ల ప్రాంతమంతా తీవ్ర విషాదంలో మునిగిపోయింది. తన ఆప్యాయ స్వభావం, స్నేహసౌహార్దం, సామాజిక సేవా దృక్పథంతో అందరికి చేరువైన ఆయన ఆకస్మిక మరణం స్థానిక ప్రజలనుకలచివేసింది.బంధుమిత్రులు, స్నేహితులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి కన్నీటి పర్యంతమయ్యారు. ప్రజలు మాట్లాడుతూ "నర్సింహ ముదిరాజ్ గారు మంచి మనసున్న వ్యక్తి. ఎవరైనా ఇబ్బందిలో ఉంటే ముందుగా సహాయం చేసేవారు. ఆయన లేని లోటు ఎప్పటికీ తీరదని" అన్నారు.కాజిపల్లి మరియు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు.పలువురు రాజకీయ నాయకులు ఇటీవల కాలం చేసిన తమ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అలాగే చిట్ల శివ కుమార్ ముదిరాజ్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటాము అని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి చింతా మహేందర్ ముదిరాజ్, బిజెపి పటాన్ చేరు జ్యోతి, నాగాసాని జగదీష్ ముదిరాజ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల పరీక్షల నిర్వహణ పరిశీలన

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతి



సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ )బుదవారం జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇంటర్మీడియట్ -2026 బోర్డు మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్ష



రాసేలా విధులు నిర్వహించాలని చీఫ్ సూపరిండెంట్ ను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలి. పరీక్ష కేంద్రంలోకి పోన్ లకు అనుమతి లేదని పూర్తి చెక్ చేశాకే లోపలికి అనుతించాలని, సెంటర్ చుట్టు 144 సెక్షన్ అమలుతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## గ్రామాభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులే కీలకం

### జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ




మిడ్జిల్ ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్ ):జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం మహబూబ్ నగర్ టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ నాన్ గేజిట్టెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్నుఆవిష్కరించారుఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి టీఎన్జీవో జిల్లా కార్యదర్శి చంద్ర నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణమోహన్, మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామ పాలనలో కీలక భూమిక పోషిస్తున్నారని కొనియాడారు.గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో వారి సేవలు అమూల్యమని తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల ఐక్యత, కృషి, నిబద్ధత వల్లే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఫోరం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు మరియు సభ్యుల మధ్య సమన్వయాన్ని పెంపొందించే ప్రయత్నాలు అభినందనీయమని అన్నారు.గ్రామీణ పరిపాలన బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శుల సేవలు గ్రామీణ అభివృద్ధికి వెన్నెముకలాంటివని అన్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ పథకాల అమలు, పన్నుల వసూలు, పుట్టిన-చనిపోయిన నమోదు, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక వంటి అనేక కీలక బాధ్యతలను కార్యదర్శులు సమర్థంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.గ్రామ సభల నిర్వహణ, అభివృద్ధి పనుల పర్యవేక్షణ, పారదర్శక పరిపాలనకు అవసరమైన రికార్డుల నిర్వహణ వంటి పనుల్లో కూడా కార్యదర్శుల పాత్ర అత్యంత ముఖ్యమని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేయడంలో వారే ప్రధాన మాధ్యమమని పేర్కొన్నారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఫోరం నాయకత్వం కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమం టౌన్ ప్రెసిడెంట్ మహేష్ రెడ్డి, బాల్‌నగర్ యూనిట్ కార్యదర్శి నరసింహులు ఫోరం కార్యదర్శి కృష్ణ, ట్రెజరర్ గఫార్, స్టేట్ ఫోరం సభ్యురాలు కల్పన, చంద్రశేఖర్, సాయినాథ్, కృష్ణ నాయక్, రవీందర్ రెడ్డి, చంద్రశేఖరు, శీను, శ్రీకాంత్, మోహన్, భాస్కర్ రెడ్డి, శ్రీను, శ్వేత జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## దోమ కరుణాకర్ రెడ్డి కూతురు వివాహని కి

### హాజరైన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



మిడ్జిల్ ఫిబ్రవరి 25(లోకల్ గైడ్ ):మిడ్జిల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోమ కరుణాకర్ రెడ్డి కూతురు వివాహ వేడుకలు కల్వకుర్తి పట్టణంలోని కెసిఆర్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి వర్యులు, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి దంపతులకు శు భాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గిరి నాయక్ , మిడ్జిల్ మాజీ జడ్పీటీసీ సుధా బాల్ రెడ్డి, మిడ్జిల్ మండల మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, జగన్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలకు శోభ తీసుకువచ్చారు.వివాహ వేడుకలుసంప్రదాయబద్ధంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. వేదికను పూలతో అలంకరించి, సాంప్రదాయ సంగీతం మధ్య వధూవరులు వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అతిథులకు సాంప్రదాయ విందు ఏర్పాటు చేయగా, అందరూ కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, దోమ కరుణాకర్ రెడ్డి కుటుంబానికి పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేసి, వధూవరులకు ఆయురారోగ్యాలతో కూడిన సుఖసంతోషాల జీవితం కలగాలని ఆకాంక్షించారు.

## డిఫాల్ట్ రైస్ మిల్లులపై క్రిమినల్ కేసుల నమోదు అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



ఖమ్మం:లోకల్ గైడ్ :ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యం కస్టమ్ మిల్లింగ్ (సిఎంఆర్)లో ఒప్పంద నిబంధనలు ఉల్లంఘించి, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా డిఫాల్ట్ చేసిన రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం మంగలగూడెం గ్రామంలోని శ్రీ సత్యనారాయణ సిల్కీ సార్టెక్స్ రైస్ మిల్ యాజమాన్యం 202122 ఖరీఫ్, 202223 ఖరీఫ్, రబీ, 202324 ఖరీఫ్ సీజన్లలో ప్రభుత్వానికి బియ్యం అందజేయడంలో విఫలమై 9.49 కోట్ల రూపాయలు అసలు బకాయి కలిగి ఉండగా, పెనాల్టీలతో కలిపి 13.84 కోట్ల వరకు డిఫాల్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మిల్లు మేనేజింగ్ భాగస్వామి కన్నేటి జ్యోతి, భాగస్వామి మామిడాల మానసపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్. నెం. 129/2026 నమోదు చేయబడిందని అన్నారు.అలాగే నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్ 202223 ఖరీఫ్, రబీ సీజన్లలో 7.59 కోట్ల అసలు బకాయి కలిగి ఉండగా, పెనాల్టీలతో కలిపి 10.88 కోట్ల వరకు డిఫాల్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మిల్లు యజమాని మేకల రామారావుపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్. నెం. 47/2026 నమోదు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ ధాన్యం, నిధుల పరిరక్షణలో రాజీ పడబోమని, డిఫాల్ట్ చేసే మిల్లర్ల పై చట్టపరమైన కఠిన చర్యలు కొనసాగుతాయని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. బకాయిల వసూలు చర్యలు వేగవంతం చేయడంతో పాటు సంబంధిత శాఖల ద్వారా తదుపరి విచారణ కొనసాగుతున్నదని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

## ఫిబ్రవరి 27న దిశ సమావేశం నిర్వహణ ... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం:లోకల్ గైడ్ :ఫిబ్రవరి 27న శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 27న జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యులు అందరూ హాజరు కావాలని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గం-- సత్తుపల్లి మున్సిపాలిటీలో ......ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన



సత్తుపల్లి:లోకల్ గైడ్ :సత్తుపల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి ని పరిశీలించిన ..... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి సింగరేణి వారి ఆధ్వర్యంలో సత్తుపల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి కీ వైద్య పరికరాలు అందించిన రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ . ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, ఆసుపత్రి సూపెరడెంట్ సురేష్ నాయక్, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ ఐనపనూరు కుమారి, ఫయాజ్, మొరిశెట్టి సాంబశివరావు, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్, మెడికల్ ఆఫీసర్స్, హాస్పిటల్ సిబ్బంది, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు....

## ప్రజలందరికీ విద్య,వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




మిర్యాలగూడ ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్,తెలంగాణ ) ప్రజలందరికీ విద్య,వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామములో సూర్యాపేట లయన్స్ క్లబ్ సౌజన్యంతో యశోద హాస్పిటల్ డాక్టర్ల బృందంతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను లయన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి పేదవాడిని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలను గుర్తించి వారికి సంక్షేమ ఫలాలను అందించడమే రేవంత్ సర్కార్ లక్ష్యమన్నారు. దాతృత్వం కు మిర్యాల సోదరులు రాశీమ్మూర్తి,సుధాకర్, వెంకటేశ్వర్లు నిలిచారని కొనియాడారు.మనం సంపాదించిన సంపదను ఇతరులకు పంచడంలో సంతృప్తి లభిస్తుందని అన్నారు.మారుమూల ప్రాంతాల్లోని పేదలకు వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ మాట్లాడుతూ ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపు లో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చామని పేర్కొన్నారు. మెగా హెల్త్ క్యాంపు గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఏ ఆపద వచ్చిన గ్రామ ప్రజలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఉచిత మెగా హెల్త్ క్యాంపుకు అనూహ్య స్పందన వచ్చిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లల సందీప్, ఎలికంటి భరత్, ఉపసర్పంచ్ శాలెం రాజు, రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ రేపాల మదన్మోహన్, ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహాదేవ్,జిల్లా కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు మిర్యాల రామ్మూర్తి,వెంకటేశ్వర్లు,కొండ సంతోష్, రాచర్ల కమలాకర్, తోట శ్యామ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## 48వ డివిజన్లో స్వయం ఉపాది టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేసినతోట రామారావు



(ఖమ్మం లోకల్ గైడ్)ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లో మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు స్వయం ఉపాధి పొందే శిక్షణను అందించే దిశగా ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులను గత కొంతకాలంగా వివిధ బ్యాచుల రూపంలో ౨== కాంప్లెక్స్ నందు శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. దీనిలో భాగంగా బుధవారం 60 రోజుల టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలను జిల్లా దీ=ా నాయకులు మాజీ కార్పొరేటర్ తోటరామారావు గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. మాతృశ్రీ ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తోట రామారావు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ యాజమాన్యం మాతో సంప్రదించి మూడు డివిజన్ల (46,47,48) పరిధిలోని పేద, మధ్యతరగతి మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఇచ్చే విధంగా మాకు శిక్షణ కేంద్రం మీ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేయగలరని అడగడం వారు అడిగిన వెంటనే అన్ని విధాలా సౌకర్యం ఉన్న మాకాంప్లెక్స్ నందు ఉన్న హాలును కేటాయించడం జరిగిందని వారు ఈ విషయంపై ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వెంటనే అనేకమంది మహిళలకు వివిధ బ్యాచుల వారీగా గత ఆరు నెలల నుంచి ఇక్కడ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని. ప్రతి బ్యాచ్ లో శిక్షణ పొందిన మహిళలకు ఫౌండేషన్ ధృవీకరణ పత్రాలను కూడా ఇవ్వడం జరుగుతున్నదని ఉచితంగా వారిచ్చే ఈ శిక్షణ మహిళలకు ఎంతో ఉపాధి కల్పిస్తుందని నేర్చుకున్న మహిళలకు శిక్షణతో పాటు వారి ఫౌండేషన్ లోనే ఉపాధి కల్పించే విధంగా అవకాశాలు ఇవ్వడం చాలా సంతోషమైన విషయమని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా నిర్వహిస్తున్న ఫౌండేషన్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి 3వ బ్యాచ్ లో శిక్షణ పొంది ధ్రువీకరణ పత్రాలు అందుకున్న 50 మంది మహిళలకు



అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం శిక్షణ పొందిన మహిళలతో కేక్ కట్ చేయించి వారికి ప్రత్యేక భోజన సదుపాయం కల్పించారు.ఈ వేదికలో మాతృశ్రీ ఫౌండేషన్ నిర్వాహకులు తమకు ఎల్లప్పుడూ అండగా ఉండి శిక్షణ అందించే దిశగా శిక్షణ కేంద్రానికి అవకాశం ఇచ్చి సహాయ సహకారాలు అందిస్తున్న తోట రామారావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో వారిని సన్మానించారుఈ కార్యక్రమంలో డివిజన్ యువ నాయకుడు తోట రమేష్, డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్,=జ బాబు, లింగారెడ్డి, వీరేందర్ మధు, మహేష్, రవీందర్, సత్యం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్య, అధికారులతో కలిసి సమీక్ష



లోకల్ గైడ్ తెలంగాణ: రాజన్న సిరిసిల్ల జిల్లాలో డ్రగ్స్ , మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో బుధవారం నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి ఆరోగ్య చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, గంజాయితో కలిగే ఇబ్బందులపై యువత, విద్యార్థులకు ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ పోలీస్ ఎస్సైగా వెంకటేష్ గౌడ్



నారాయణపేట ఫిబ్రవరి 25: లోకల్ గైడ్ :ధన్వాడ పోలీస్ స్టేషన్ నూత న ఎస్సై గా ఏ. వెంకటేష్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీక రించారు. ఆయన ఇంతకు ముందు మహబూబ్‌నగర్ విఆర్‌లో విధులు నిర్వహిస్తూ ఉండగా, బదిలీపై ధన్వాడకు నియమితులయ్యారు.ఇప్పటి వరకు ధన్వాడ ఎస్సైగా విధులు నిర్వహించి న ఎస్సై రాజశేఖర్ మహబూ బ్‌నగర్ జిల్లా రాజాపూర్ పోలీ స్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై ఏ. వెంకటేష్ గౌడ్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ని కార్యా లయంలో మర్యాదపూర్వకం గా కలిసి పూలమొక్క అంద జేశారు. ఈ సందర్భం గా ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల పరిధిలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవా లని సూచించారు. ప్రజలకు సత్వర సేవలు అందిస్తూ, పోలీసులపై విశ్వాసం పెంపొం దించే విధంగా పని చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్సై ఏ. వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి జిల్లా ఉన్నతాధి కారులకు కృతజ్ఞతలు తెలు పుతూ, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేం దుకు కృషి చేస్తానన్నారు. పోలీస్-ప్రజల మైత్రిని బలో పేతం చేస్తూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

## హిందూ ధర్మ అవగాహన నిరుద్యోగ యువతకు ఉచిత వేద విద్యా శిక్షణ

### అమ్మ అనాధ వృద్ధాశ్రమం ఓబులాపూర్.



లోకల్ గైడ్ :తెలంగాణ: రాజన్న సిరిసిల్ల:తేదీ 25-02-2026 బుధవారం ఉదయంహరిత వేద విద్యాలయమునకు భూమి పూజ చేయడం జరిగింది కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ వార్డు సభ్యులు యూ కళా కారుల బృందం గ్రామ పెద్దలు గ్రామస్తులు వేద విద్యా లయ కమిటీ బృందం గడ్డం శ్రీనివాస్ గడ్డం తిరుమల గడ్డం కృష్ణ వంశీ గడ్డం దిలీప్ కుమార్ గడ్డం పురుషోత్తం పర్శ లచ్చయ్య కార్య వర్గ సభ్యులు పాల్గొన్నారు హరిత వేద విద్యాలయ జ్యోతిష్య & పురోహిత శిక్షణ సంస్థ వేద అధ్యాపకులు అనుభవ జ్యోతిష్య గురువుల తో నిరుద్యోగ యువతకు ఉచిత వేదవిద్య శిక్షణ సామాజిక సమానత్వ ధర్మం క్షేత్రం నిత్యాగ్ని హోమంభక్తి జ్ఞానం ఉపాధి గడ్డం తిరుమల శ్రీనివాస్ నిర్వాహకులుఅమ్మా అనాధ వృద్ధాశ్రమము గ్రామం, ఓబులాపూర్, మం, తంగళ్ల పల్లి. సంసార జీవనంలో ఇబ్బందులు రావడం సహజం.కాని ఆ ఇబ్బందులకు మూఢనమ్మకాలు పెరగడం, మత మార్పిడీలు జరగడం,నిరుద్యోగ యువత ఉపాధి లేక తప్పుడు మార్గాలు ఎంచుకోవడం మానవ సంబంధాలు క్షీణించడం,బంధుత్వాల బలం తగ్గిపోవడం,మనిషి తన మనసును నియంత్రించలేకపోవడం ఇవన్నీ అజ్ఞానపు నీడలు. మా ఉద్దేశంభక్తితో ప్రారంభమై, జ్ఞానంతో వికసించి, ఉపాధితో స్థిరపడే మార్గమే మా ప్రయాణం.వేద జ్ఞానం అజ్ఞానాన్ని తరిమివేస్తుంది.వేద విద్య, భారతీయ సంస్కృతి కాపాడుదుంది సాత్విక జీవనం సద్మార్గాన్ని చూపుతుంది.జ్యోతిష్య & పురోహిత శిక్షణ యువతకు గౌరవప్రదమైన ఉపాధిని అందిస్తుంది.మేము ఒక వర్గంలో , ఒక కులంలో ఒక వేద జ్ఞానీ ఒక విధ్వంసడు ఉంటే నమ్మకం మూఢ నమ్మకం తెలుసుకోవడానికి సులువుగా ఉంటుంది వేద జ్ఞానం అందరికీ అన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాము.మా లక్ష్యం, అనుభవం కలిగిన వేద పురోహితులు జ్యోతిష్యం పండితుల తో నిరుద్యోగ యువతకు ఉచిత వేద విద్య బోధన అందిస్తుయువతకు గౌరవం తో కూడిన ఉపాధి మార్గాలు చూపడం వేద మంత్రాలూ జ్యోతిష్య శాస్త్రం శాస్త్రోక్త పూజా విధానాలు హోమాలు శాంతి క్రతువులు వంటి ప్రయోగిక శిక్షణ ఇవ్వడం అధ్యాత్మిక అవగాహనా పెంచడం బాధల్లో వున్నా వారికీ మనో ధైర్యం ఆత్మ విశ్వాసం కల్పించడం ప్రతి రోజు నిత్యాగ్ని హోమం లోక క్షేమం శాంతి సమృద్ధి అంతరాయం లేని లక్ష్య సాధన కోసం.మా వంతు మేము చేసే ఈ చిన్న ప్రయత్నం మీ అందరి సహకారంతో.

## చిన్నారిపై దాడిచేసి ఆమె మృతికి కారణమైన నిందితులపై హత్య కేసు నమోదు చేయాలి -సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్రకుమార్.



రాజేంద్ర నగర్ ఫిబ్రవరి 25, ( లోకల్ గైడ్ ): కుమ్మెర గ్రామం జాతరలో పసిబిడ్డపై దాడిచేసి ప్రాణాలు తీసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జాగల రుద్రకుమార్ డిమాండ్ చేశారు. ఘటన జరిగి సుమారు వారం రోజులు కావస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం తమకేమీ పట్టినట్లు వ్యవహరించడంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఘటనను నిరసిస్తూ బుదవారం రాజేంద్రనగర్ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ ఫిల్టర్ బెడ్ దగ్గర ప్ల కార్డ్స్ ప్రదర్శిస్తూ రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రంగారెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం కుమ్మెర గ్రామంలో ఐదు రోజుల క్రితం జాతరలో చిన్నారిని హత్య చేసిన పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కుమ్మెర జాతరలో దాడి చేయడమే కాకుండా రజక, దళిత కుటుంబాల మహిళలపై దాడి చేయడంతోపాటు చంటి పిల్లను హత్య చేసిన భూస్వామ్య దొరలు, పెత్తందారులు శ్రీనివాస్‌రెడ్డి, మధురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, దాడి చేసిన ఆలయ నిర్వాహకులపై తక్షణమే హత్యానేరం కింద కేసు నమోదుచేయాలని అన్నారు. వారిని అరెస్టు హెచ్చరించారు. చిన్నారిని చంపిన ఘటన జరిగి వారం రోజులు దాటినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దారుణమన్నారు. కుమ్మెర సర్పంచ్‌నూ వెంటనే అరెస్ట్ చేయాలని, పోలీసులు బాధితుల ఫిర్యాదును పట్టించుకోకుండా నిందితులిచ్చిన దరఖాస్తు ఆధారంగా దళిత కుటుంబంపై కేసులు బనాయించడం దూర్మగం అన్నారు. దాడి చేసిన పెత్తందారులు అధికార పార్టీకి చెందిన వారు కావడంతో కేసును నీరు కార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఏద్దేవా చేశారు. ఇప్పటికైనా దుండుగులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ లిరాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు లిబచ్చులకూర స్వామి. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు అ జంగన్న. సిపిఎం పార్టీ నాయకులు పార్వతి. కవిత. నాగరాజు. ఈశ్వర్. శ్యాంసుందర్. నోకియా నాయక్. నర్సింగ్ రావు. వెంకటేష్. నాగయ్య. మొగిలి కృష్ణ. మన్నెం. చంద్రశేఖర్. కపిట రాజు. వీర పోగు స్వామి. తదితరులు పాల్గొన్నారు

## గంగారం పెద్ద చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

### -అభివృద్ధికి సానుకూల స్పందన..కసిరెడ్డి సింధూ రెడ్డి





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ పరిధిలోని గంగారం పెద్ద చెరువు అభివృద్ధి అంశంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి చెరువును స్వయంగా సందర్శించడం ముదావహం చందానగర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కసిరెడ్డి సింధూ రెడ్డి పేర్కొన్నారు. గంగారం పెద్ద చెరువులో పెరుగుతున్న కాలుష్యం, దోమల సమస్యలు, అభివృద్ధి పనులు కుంటు పడుతున్న అంశాలపై తేది 2026 ఫిబ్రవరి 21న స్థానికులతో కలిసి ఆమె నిరసన ధర్నా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హైడ్రా అధికారులు వేగంగా స్పందించి చెరువును సందర్శించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సింధూ రెడ్డి మాట్లాడుతూ..ఎఫ్‌టీఎల్ (ఎఫ్ టి ఎల్) గుర్తింపు ప్రకారం గంగారం పెద్ద చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, చెరువు పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. కాలుష్య నివారణ, దోమల నిర్మూలన, చెరువు చుట్టూ పారిశుధ్య మెరుగుదల వంటి అంశాలలో తక్షణ చర్యలు అవసరమని ఆమె స్పష్టం చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ అంశాలపై సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గంగారం పెద్ద చెరువు అభివృద్ధి పనులు వేగవంతం అయితే పరిసర ప్రాంత ప్రజలకు పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్య భద్రత కూడా కలుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీలు, అపార్ట్మెంట్ వాసులు, హైడ్రా, రెవెన్యూ, సిఎంసి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాపై పిల్లలకు వ్యాసరచన పోటీ.



మిర్యాలగూడ ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్ తెలంగాణ) మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సిడిపిఓ మమత మేడం ఆదేశాల మేరకు శ్రీనివాస నగర్ మోడల్ స్కూల్లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్. వాణి మాట్లాడుతూ సోషల్ మీడియా పై పిల్లలకు వ్యాసరచన పోటీ నిర్వహించారు పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, బహుమతులు సర్పంచ్ , ఉప సర్పంచ్ చేతుల మీదగా అందజేశారు బేటి బచావో-బేటి పడావోకార్యక్రమంలో ఆడపిల్లల్ని కాపాడుకోవడం అందరి బాధ్యత, ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయి. ఆడపిల్లలు వద్దు అనుకున్న వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయగలరు అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదు అని తెలియజేశరూ టోల్ ఫ్రీ నెంబర్, గుడ్ టచ్,బ్యాడ్ టచ్ ఆడపిల్లల చదువు గురించి ఆడపిల్లల భద్రత గురించి అక్రమ దత్తత గురించి డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలి అని, బాల్య వివాహాలు చేసుకోకూడదు అని అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరికీ ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ సర్పంచ్, వి .మంగాదేవి ఉప సర్పంచ్, జి .నాగలక్ష్మి, తుంగపాడు ఉపసర్పంచ్ నర్సిసీమా, మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి అంగనవాడి టీచర్ దుర్గాభవాని, సక్కు, లలిత,పాల్గొన్నారు



## ప్రతి ఒక్క రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.



మిర్యాలగూడ ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రైతులు మిర్యాలగూడ రైతు వేదికకు వచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా రైతు సోదరులకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.అందువల్ల, రైతు సోదరులు తమ క్లస్టర్లో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులను ఏ ఈ ఓ ఎస్ సంప్రదించి త్వరితగతిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు అందుబాటులో లేని పరిస్థితుల్లో, రైతులు సమీపంలోని మీ సేవ కేంద్రాలను మీసేవ కేంద్రం ను సందర్శించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు రమేష్ నాయక్, షఫీ, గోపి, జ్యోతి మండలంలోని రైతులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిశుభ్రతతో పాటు విద్యార్థులు శుభ్రంగా ఉండేలా చూడవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 25 . (లోకల్ గైడ్) పాఠశాల పరిశుభ్రతతో పాటు, విద్యార్థులు శుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.బుధవారం అయన నల్గొండ జిల్లా, అనుముల మండలం కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల మరుగుదొడ్లు, తాగునీటి కొళాయిలు ,తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. తాగునీటి కుళాయిల ద్వారా నీరు రాకపోవడం గమనించి ఎప్పుడు తాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. అంతేకాక నల్లాల ద్వారా ఏర్పడ్డ లీకేజీలను వెంటనే అరికట్టాలని చెప్పారు. పాఠశాల టాయిలెట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, ప్రతిరోజు మూడుసార్లు టాయిలెట్లు శుభ్రం చేయించాలన్నారు. టాయిలెట్లలో చీకటి ఉందని అందువల్ల వెంటనే బల్బులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.టాయ్ లెట్లతో లతోపాటు, పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు విద్యతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతను బోధించాలని, పాఠశాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగతంగా వారు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలకు వచ్చిన ఫర్నిచర్ ను తక్షణమే వినియోగంలో తీసుకురావాలని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణలో కూడా విద్యార్థులతో మాట్లాడి టాయిలెట్స్ ఉపయోగం, టాయిలెట్లు ఉపయోగించిన తర్వాత తప్పనిసరిగా నీటిని వాడాలని,టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు దరిచేరవని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రెడ్ కో ద్వారా పైలెట్ పద్ధతిన అనుముల గ్రామానికి మంజూరైన "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాట్లపై అడిగారు .రూఫ్ టాప్ సోలార్ సిస్టం మంజూరైన గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు గురించి అడిగారు. ఫోటోలు తీసుకున్నారా? మీ ఇంటిపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తున్న విషయం తెలుసా అని ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వెంట హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్, మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రఘు, ట్రాన్స్కో తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## నల్గొండ యువతకు ఉపాధి కల్పించాలి.
## డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 25. (లోకల్ గైడ్) భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని ఐటి టవర్ వద్ద యువతకు ఉపాధి కల్పించాలని నిరసన చేయడం జరిగింది .ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికల ముందు నల్గొండ యువతకు ఉపాధి కల్పించడానికి ఐటి టవర్ నిర్మిస్తున్నామని ప్రకటించి జాబు మేళ నిర్వహించింది, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కానీ ఐటి టవర్ ని పెట్టుబడులు ఆహ్వానించి యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమైంది, 100 కోట్లు పెట్టి ఐటీ టవర్ నిర్మించి హైదరాబాద్ బెంగళూరు ఇతర ప్రాంతాలకు మన జిల్లా వాసులు వెల్లవసరం లేదు ఇక్కడే ఉపాధి లభిస్తుందని హామీ ఇచ్చారు కానీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటి టవర్లను పూర్తిగా పక్కకు పెట్టారు. స్కిల్ యూనివర్సల్ ఐటీసీ సెంటర్ల యువతకు నైపుణ్యం కల్పించే ఉద్యోగాలు కల్పిస్తామని మళ్లీ కోట్లు పెట్టి బిల్డింగులు నిర్మించారు. ప్రస్తుతం ఉన్న ఐటీ టవర్ ని వినియోగించుకొని యువతకు స్కిల్స్ నైపుణ్యం అందించి ఐటి శాఖ ద్వారా కంపెనీలను పెట్టుబడులకు ఆహ్వానించి జిల్లా యువతకు ఉపాధి కల్పించాలి. ఐటీ టవర్ గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది మాకు సంబంధం లేదు అన్నట్టుగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సరికాదు. జిల్లా మంత్రి గతంలో ఐటీ శాఖ మంత్రిగా పని చేసినారు కావున మంత్రి మరియు ముఖ్యమంత్రి వెంటనే స్పందించి జిల్లాలో యువతకు ఉపాధి కల్పించాలి. ఐటీ టవర్ అనేది ఉత్సవ విగ్రహంగా, సోషల్ మీడియాలో రిల్స్ కోసం అన్నట్టుగా మారింది. నల్గొండ జిల్లా అభివృద్ధి కావాలంటే తక్షణం పెట్టుబడుల ను ఆహ్వానించి ఉపాధి కల్పించాలి.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, నాయకులు సైఫ్,కిరణ్,రియాజ్, కుమార్, తరుణ్,కార్తీక్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను మార్చి మొదటి వారం లోపు పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 25(లోకల్ గైడ్ తెలంగాణ ). నల్గొండ జిల్లాలో పైలెట్ పద్ధతిన ఎంపిక చేసిన గ్రామాలలో గృహ జ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు పనులను మార్చి మొదటి వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, కనగల్ గ్రామంలో టి ఎస్ రెడ్ కో ఆధ్వర్యంలో గృహజ్యోతి లబ్ధిదారులకు అమలు చేస్తున్న "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" పనులను పరిశీలించారు. కనగల్ మండలంలో, కనగల్ గ్రామంలో 292 మంది గృహ జ్యోతి లబ్ధిదారులు ఉండగా, వీరికి రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు పైలట్ పద్ధతిన ఎంపిక చేయడం జరిగింది. అంతేకాక జిల్లాలోని అనుముల మండలం అనుముల, దేవరకొండ మండలం ముదిగొండ గ్రామాలలో సైతం పైలెట్ పద్ధతిన "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 81 గ్రామాలలో ఈ పథకం అమలు చేయనుండగా, నల్గొండ జిల్లాలో మూడు గ్రామాలు ఇందుకు ఎంపిక కాబడ్డాయి. ఈ మూడు గ్రామాలలోని గృహ జ్యోతి లబ్ధిదారుల ఇళ్లపై రెండు కిలోవాట్ల " రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేస్తారు. ముందుగా ఎంపిక చేసిన లబ్ధిదారుల గృహాలపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు ఉన్న అనుకూలతను అధికారులు సర్వే నిర్వహించి అనంతరం "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయనున్నారు. రెండు ,మూడు రోజుల్లో పైన పేర్కొన్న మూడు గ్రామాలలో సర్వే పూర్తయిన వెంటనే" రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటుండగా, కనగల్ గ్రామంలో ఇదివరకే 77 ఇళ్లపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసే పనులు మొదలయ్యాయి. "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు వల్ల గృహజ్యోతి లబ్ధిదారులకు సోలార్ ద్వారా విద్యుత్తు అందుతుంది. దీంతో వారు 200 లోపు యూనిట్ల విద్యుత్తును వినియోగించుకుని తక్కిన విద్యుత్తును గ్రిడ్ కు అనుసంధానం చేయడం జరుగుతుంది. రెండు కిలోవాట్ల "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు ద్వారా సుమారు 240 యూనిట్ల వరకు విద్యుత్తు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది దీని ద్వారా ఇటు లబ్ధిదారులకు, అటు ప్రభుత్వానికి ,రెండు వైపులా మేలు కలిగే ఈ పథకం పైలెట్ పద్ధతిన విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది .మొదటి విడతన పైలెట్ పద్ధతిని చేపట్టిన" రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్" పనులను నల్గొండ జిల్లాలో త్వరితగతిన పూర్తి చేసే విషయమై జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా కనగల్, హాలియా మండలాలలో బుధవారం తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిక చేసిన గ్రామాలలోని గృహ జ్యోతి లబ్ధిదారుల గృహాలపై "రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కనగల్ గ్రామంలో ఇప్పటివరకు 77 ఇళ్లపై పై" రూఫ్ టాప్ సోలార్ సిస్టం" ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, తక్కిన ఇళ్లపై కూడా సోలార్ సిస్టం ఏర్పాటు చేసేందుకు అవకాశాలను పరిశీలించి నిర్దేశించిన సమయంలో సోలార్ సిస్టం యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పక్కనే నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. లబ్ధిదారు నల్లబోతు వెంకటమ్మతో మాట్లాడుతూ ఇంతవరకు ఎంత ఖర్చు అయిందని ? ఇంటి నిర్మాణం ఎప్పుడు మొదలుపెట్టారని? బిల్లులు వస్తున్నాయా? అని అడిగారు. మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులన్ని త్వరితగతిన పూర్తిచేయాలని, అలాగే బిల్లులు సైతం చెల్లిస్తున్నామని, ఎలాంటి అకౌంట్ సమస్యలు లేవని, శాంక్షన్ ఆర్డర్ తీసుకున్న తర్వాతే ఫోటో క్యాప్చర్ చేసుకొని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి తో మాట్లాడుతూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ నెలాఖరునాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. కనగల్ మండలంలో ఇప్పటివరకు కేవలం 47% మాత్రమే ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయడం జరిగిందని, అందువలన రైతులందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అవగాహన కల్పించి ప్రోత్సహించాలని, మండలంలో నూటికి నూరు శాతం రైతులు ఫార్మర్స్ రిజిస్ట్రీ కావాల్సిన అవసరం ఉందని అన్నారు.రైతులు ఎవరైనా ఇతర ప్రాంతాలలో ఉన్నట్లయితే వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చూడాల్సిందిగా సర్పంచ్ మురళీధర్ తో కోరారు. జిల్లా కలెక్టర్ వెంట రెడ్ కో జిల్లా మేనేజర్ సంతోష్,ట్రాన్స్కో ఏఈ ఆర్ ఎన్. జె. కుమార్, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, సెక్రటరీ వీరబాబు, తదితరులు ఉన్నారు.

## ప్రతి పౌరుడు భద్రత నిర్ధారించడానికి ట్రాఫిక్ నియమాలను పాటించాలి.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ప్రవార్ ఐపీఎస్.



మిర్యాలగూడ ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్ తెలంగాణ)ఎరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కాంపెయిన్ -2026 లో భాగంగా మాడ్గులపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం ను నల్లగొండ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.దీనికి సంబంధించి జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఐపీఎస్, మిర్యాలగూడ ఎస్ డి పి ఓ, మిర్యాలగూడ రూరల్ సీఐ, ఎస్సై ఇన్స్పెక్టర్, డి టి ఆర్ బి ఎంపీడీఓ, తహసిల్దార్, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఐపీఎస్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు ప్రజలకు అన్ని ట్రాఫిక్ నియమాలు నిబంధనలనులి గురించి స్పష్టంగా వివరించారు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి పౌరుడి భద్రతను నిర్ధారించడానికి ట్రాఫిక్ నియమాలను పాటించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు బాధితుల కుటుంబాలను పరామర్శించినారు గ్రామ రోడ్డు భద్రతా కమిటీ సభ్యులతో రోడ్డు ప్రమాదాల నివారణ కై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సంభాషించారు.

## శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు సందర్భంగా నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులు



లోకల్ గైడ్ కేశంపేట : మండల పరిధిలోని భైర్ ఖాన్ పల్లి గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న తరుణంలో నృత్య ప్రదర్శనలో పాల్గొన్న అర్ వి కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు జానపద గేయాలు పల్లె ప్రకృతి సాంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని నృత్య ప్రదర్శన చక్కటి వేషధారణలో ఆలపించారు. గ్రామ నాయకులు ఆధ్వర్యంలో అర్ వి కాన్సెప్ట్ పాఠశాల డైరెక్టర్ టి రవీందర్ ను ఘనంగా సన్మానించారు. డైరెక్టర్ టి రవీందర్ మాట్లాడుతూ నేటి సమాజంలో చదువు ఒక్కటే ఉంటే సరిపోదు చదువుతోపాటు ఆటపాటలను కూడా విద్యార్థినీ విద్యార్థులకు తెలియపరచడమే మా యొక్క లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బైర్ఖానపల్లి సర్పంచ్ బైకని సమంత . బైకని శివ యాదవ్. మాజీ సర్పంచ్ రాఘవేంద్ర రావు.మాజీ సర్పంచ్. యాదగిరి రావు. మాజీ సర్పంచ్ బైకని వెంకటేష్ యాదవ్. వార్డు మెంబర్లు. యాదగిరి యాదవ్. డిప్యూటీ సర్పంచ్. దన్ సింగ్ నాయక్. సభావాట్ రాజు నాయక్. హరి కిషన్ నాయక్. కుమ్మరి వెంకటేష్. కుమ్మరి విజయ్ కుమార్. కృష్ణయ్య. అఖిల్. రాఘవేందర్. పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం....
## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్ -1 పరీక్షకు 17 వేల 667 మంది హాజరు

విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి

గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం:లోకల్ గైడ్ :జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రం నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తూ, విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ దైర్యం చెప్పారు. పరీక్ష సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1 పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 18 వేల 258 మంది హాజరు కావాల్సి ఉండగా, పరీక్షకు 17 వేల 667 మంది హాజరు కాగా, 591 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వెల్లడించారు.జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు. .

## జి ఐ తో పేట చేనేతకు మరింత గుర్తింపు

సి ఈ ఓ తేజస్




నారాయణపేట ఫిబ్రవరి 25:లోకల్ గైడ్ :భౌగోళిక సూచిక జి ఐ ద్వారా నారాయణపేట చేనేతకు మరింత గుర్తింపు లభిస్తుందని చేనేత సి ఈ ఓ తేజస్ అన్నారు.అధికృత యూజర్ ఏజెన్సీ శిబిరం ద్వారా బుధవారం నారాయ ణపేటలో నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో, జౌళి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, చేనేత అభివృద్ధి కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో, భౌగోళిక సూచిక యూజర్ అధికరణ శిబిరంను ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు.ఈ శిబిరం యొక్క ప్రధాన ఉద్దేశ్యం వివరిస్తూ తేజస్ మాట్లాడుతూ స్థానిక చేనేత కార్మికులకు భౌగోళిక సూచిక సర్టిఫికేట్ పొందడం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. నమోదు ప్రక్రియలో వారికి మార్గదర్శనం చేశారు.జి ఐ సర్టిఫికేషన్ కలిగి ఉండటం ద్వారా "నారాయణపేట చేనేత చీరలు" వంటి సంప్రదాయ హ్యాండ్లూమ్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, మార్కెట్ విస్తరణ, లాభదాయకతను పొందు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రసంగించిన అధికారులు జి ఐ ద్వారా ఈ ప్రాంతానికి బ్రాండ్ విలువను పెంచడమే కాకుండా "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమానికి తోడ్పడుతుందన్నారు. ఎగు మతులను పెంచుతుందనీ, హ్యాండ్లూమ్ ఉత్పత్తులకు విలువను జోడిస్తుంది అని పేర్కొన్నారు.జి ఐ సర్టిఫికేషన్ ద్వారా కళాకారులను శక్తివంతం చేయడం తో పాటు సంప్రదాయాలు తో కూడిన విలువలు నేతదారుల పద్ధతులను రక్షించడం, అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలను సృష్టించ డం లో సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతదారులు, కళాకా రులు, హ్యాండ్లూమ్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ నారా యణ పేట్ చేనేత చీరలు యొక్క గొప్ప వారసత్వాన్ని కాపాడుతూ ఆధునిక బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలను స్వీకరించ డానికి తమ కట్టుబడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్చా ర్జి బిఎస్ గణేష్ ,అసిస్టెంట్ డైరెక్టర్ బాబు,టెక్నికల్ స్టాఫ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులకు శుభాకాంక్షలు
## -తెలిపిన బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన..రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఆందోళనకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఆకాంక్షించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పరీక్షలు జీవితంలో ఒక దశ మాత్రమేన ని, భయాందోళనలు వీడి ధైర్యంగా ప్రశ్నాపత్రాలను ఎదుర్కొంటే విజయాన్ని సాధించగలరని తెలిపారు. క్రమశిక్షణ, సమయపాలన, ఏకాగ్రత విజయానికి మూలస్తంభాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి విజయం సాధించి తల్లిదండ్రులు, గురువులు, రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

## అంతర్జాతీయ సదస్సులో గీతం అధ్యాపకుడికి ఉత్తమ పత్ర అవార్డ




ANDERSON UNIVERSITY
ICfBIT 2026
CHRIST

INTERNATIONAL CONFERENCE ON BUSINESS INNOVATION AND TRANSFORMATION (ICfBIT 2026)

CERTIFICATE OF APPRECIATION

This is to certify that the paper titled
SUSTAINABLE TRANSFORMATION AND FINANCIAL MARKETS: THE ROLE OF IBC IN GREEN TECHNOLOGY FIRMS

authored by
DR. P. SRIDHAR (GITAM DEEMED TO BE UNIVERSITY, HYDERABAD CAMPUS)

was awarded the **Best Paper in the Finance Track** at ICfBIT 2026 conducted by the School of Business and Management, CHRIST (Deemed to be University), Bangalore, and Anderson University, USA, held on the 18th and 19th of February 2026.

Dr Mark Williamson, FACULTY COORDINATOR, ANDERSON UNIVERSITY
Dr Arun TC, FACULTY CONVENOR, ICfBIT 2026
Dr Jain Mathew, DEAN, SCHOOL OF BUSINESS AND MANAGEMENT

పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం అధ్యాపకుల కృషి మరోసారి విద్యారంగ నిపుణుల ప్రశంసలను అందుకుంది. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. శ్రీధర్ ఫైనాన్స్ ట్రాక్ లో మొదటి స్థానం పొంది, ఉత్తమ పత్ర అవార్డును గెలుచుకున్నారు. బెంగళూరులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించిన వ్యాపార ఆవిష్కరణ, పరివర్తనపై అంతర్జాతీయ సమావేశం (ఐసిఎఫ్ బిఐటి 2026)లో ఆయన ఈ ప్రశంసలందు కున్నారు. 'స్థిరమైన పరివర్తన, ఆర్థిక మార్కెట్లు: పర్యావరణ హిత సాంకేతిక సంస్థలలో ఐబీసీ పాత్ర' అనే శీర్షికన డాక్టర్ శ్రీధర్ సమర్పించిన పరిశోధనా పత్రం సమీక్ష మండలి మన్ననలను చూరగొంది. ఇది ఎంతో వాస్తవికంగా, లోతైన పరిశోధనతో చక్కని భావ ప్రకటనలో ఎంతో స్పష్టంగా ఉందని ప్రశంసించింది. సదస్సు నిర్వాహక కమిటీ కూడా ఈ పత్రం విద్యాపరంగా అభిప్రాయాలను సూటిగా వెల్లడించిందని, సమావేశ ఇతివృత్తానికి సంబంధించిన ఔచిత్యానికి అనుగుణంగా ఉందని పేర్కొంది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తాతో సహా గీతం నాయకత్వం ఈ విజయాన్ని సాధించిన డాక్టర్ శ్రీధర్ ను అభినందించింది. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించమని ఆయనను ప్రోత్సహించింది. గీతంలో వందేమాతరం 150వ వార్షికోత్సవం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపు కున్నారు. వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా పాడారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రేరేపించిన, జాతీయ ఐక్యత, మాతృభూమి పట్ల భక్తికి ప్రతీకగా నిలిచిన జనాదరణ పొందిన కూర్పుకు ఈ కార్యక్రమం ద్వారా నివాళులర్పించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన దేశవ్యాప్త ఉత్సవాలలో భాగంగా ఈ వేడుకలను నవంబర్ 2025 నుంచి నవంబర్ 2026 వరకు ఏడాది పొడవునా జాతీయ గీతం స్మారకోత్సవం నిర్వహిస్తున్న విషయం విదితమే. భారతదేశ గొప్ప సాంస్కృతిక వారతస్వం, దేశభక్తి పట్ల తమ గౌరవాన్ని పునరుద్ఘాటిస్తూ గీతం అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# న్యాయవాదుల పరిరక్షణ చట్టం కోసం న్యాయవాదుల పాదయాత్ర




నారాయణపేట ఫిబ్రవరి 25లోకల్ గైడ్ :న్యాయవాదుల వృత్తి నిర్వహణలో తమ బాధ్యతలు నిర్వహిస్తున్న న్యాయ వాదుల పరిరక్షణ చట్టం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నారాయ ణపేట నుంచి న్యాయవాదు లు చలో హైదరాబాద్ కు బుధవారం నారాయణపేట నుంచి పాదయాత్రగా బయలు దేరారు.ఈ పాదయాత్ర ఉదయం 6 గంటలకు జిల్లా కోర్టు ముందు నుంచి ప్రారంబించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన దాడులలో దాదాపు 51 మంది న్యాయవాదులు బలైన కారణంగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్న న్యాయ వాద పరిరక్షణ బిల్లును వెంట నే చట్టంగా మార్చాలని డిమాండ్ చేశారు.పాదయాత్రను కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్, నారా యణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్,ఉపాధ్యక్షుడు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయ వాది నందు నామాజీ,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి ప్రారంబించారు.పాదయాత్రలో యువ న్యాయవాదులు ప్రవీణ్ నామాజీ,శ్రీకాంత్ చామకూర,సురేంద్ర చారి,వినోద్ కుమార్,రవి కుమార్,హన్మేష్,భరత్ కుమార్ మహ్మద్ రఫీ బయలు దేరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సాలి నారా యణ పి నరసింహులు యాదవ్ ,విజయభాస్కర్ రెడ్డి టి రామచంద్రయ్య అడ్వకేట్ ప్రవీణ్ కుమార్ నామాజీ, రవికుమార్ ,శ్రీకాంత్ చామకూర, వినోద్ కుమార్, అమిరుద్దీన్ ,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను తని ఖీ చేసిన డీఎస్పీ లింగయ్య

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు



నారాయణపేట ఫిబ్రవరి 25లోకల్ గైడ్ : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష లు బుధవారం నుంచి ప్రారం భం అయిన సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియ ర్ కళాశాల పరీక్ష కేంద్రాలను డీఎస్పీ నల్లపు లింగయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులు సిబ్బం దికి భద్రతపరమైన సూచన లు చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును, భద్రతా ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికా కుండా ప్రశాంత వాతావ రణంలో పరీక్షలు రాసెందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేశామని 163 బి ఎం ఎస్ ఎస్ (144) సెక్షన్ అమల్లో ఉన్నందున అనవసర గుంపులు ఏర్పడ కుండా చూడాలని, సెల్‌ఫోన్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరా లను పరీక్ష కేంద్రాల్లోకి అను మతించవద్దని ఆదేశించారు. విద్యార్థులకు తాగునీరు,వైద్య సదుపాయాలు అందు బాటు లో ఉండేలా చర్యలు చేపట్టా లని తెలిపారు.పరీక్షల నిర్వ హణలో ఎలాంటి అవకతవ కలకు తావు లేకుండా కఠినం గా వ్యవహరించాలని అధికా రులను డీఎస్పీ ఆదేశించా రు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా, ప్రశాంతం గా, పారదర్శకంగా నిర్వహిం చేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోం దని ఆయన తెలిపారు.ప్రశ్నపత్రాల రవాణా సమ యంలోనూ, పరీక్షలు ముగి సిన అనంతరం జవాబు పత్రా లను పూర్తిస్థాయి పోలీస్ బందోబస్తుతో సురక్షితంగా పోస్ట్ ఆఫీస్ కు తరలించాలని ఆయన సూచించారు. డిఎస్పి తో పాటు ఎస్ఐ వెంకటే శ్వర్లు,సిబ్బంది ఉన్నారు.

# ఇంటర్ పరీక్షల్లో పొరపాట్లు జరగనియొద్దు పరీక్షా కేంద్రాన్ని పరిశీలిం చిన కలెక్టర్



నారాయణపేట ఫిబ్రవరి 25లోకల్ గైడ్ :ఇంటర్ పరీక్ష లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారంనారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేద సరస్వతి జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఇంటర్మీ డియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్షలకు నిర్వహణ కు గాను అధికారులు జిల్లాలో మొత్తం 15 పరీక్షా కేంద్రాలను అధికా రులు ఏర్పాటు చేశారు. బుధ వారం కలెక్టర్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్ మార్గంలోని వేద సరస్వతి జూనియర్ కళాశాలపరీక్ష కేంద్రాన్ని పరిశీలించి ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని?, ఎంతమంది గైర్హాజరు అయ్యారని ఆ కళా శాల ప్రిన్సిపల్ నడిమింటి శేషమ్మ ను అడిగి తెలుసుకు న్నారు. తొలి రోజు ఎవరైనా 9:05 నిముషాల తర్వాత కేంద్రానికి వచ్చారా ? అని ప్రశ్నించగా ఎవరూ రాలేదని అందరూ నిర్ణీత సమయం లోనే వచ్చారని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులకు తాగునీటి వసతి కల్పించా రా? లేదా? సీసీ కెమోరాలను ఏర్పాటు చేశారా? ఎన్ని కెమో రాలను అమర్చారని అడిగి తెలుసుకున్నారు.తర్వాత కేంద్రంలోని గదులకు వెళ్ళి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వ హించాలని అధికారులను ఆదేశించారు.


# పేట కోర్టు ముందు 3వ రోజుకు చేరిన దీక్షలు




నారాయణపేట ఫిబ్రవరి 25లోకల్ గైడ్ ::న్యాయవాదుల వృత్తి నిర్వహణలో తమ బాధ్యతలు నిర్వహిస్తున్న న్యాయ వాదుల పరిరక్షణ చట్టం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నారాయ ణపేట జిల్లా కోర్టు ముందు చేపట్టిన రీలే నిరాహార దీక్షలు బుధవారం3వ రోజుకు చేరుకున్నాయి.ఇప్పటివరకు జరిగిన దాడులలో దాదాపు 51 మంది న్యాయవాదులు బలైన కారణంగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్న న్యాయ వాద పరిరక్షణ బిల్లును వెంట నే చట్టంగా మార్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నలుమూలల నుండి జరుగుతున్న న్యాయ వాద పాదయాత్రలకు మద్ద తుగా నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆధ్వర్యంలో రెండవ రోజు నిరాహార దీక్ష కొనసాగింది.ఈ దీక్షలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సీని యర్ న్యాయవాది నారా యణ ఇతర న్యాయవాదులు నిరాహార నిరాహార దీక్షలో కూర్చున్నరు. న్యాయవాదులకు పూలమాలనేసి కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘు వీర్ యాదవ్,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ కూర్చోబెట్టా రు.ఈ కార్యక్రమంలో నరసింహులుయాదవ్ ,విజయభాస్కర్ రెడ్డి టి రామచంద్రయ్య, రవికుమార్ ,శ్రీకాంత్ చామకూర, వినోద్ కుమార్, అమిరుద్దీన్ ,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను మాత్రం నిరుపేదలకు...ఇంద్రమ్మ ఇండ్లు మాత్రం దొరలకా...ఎటు పోతుంది కాంగ్రెస్ ప్రజాపాలన..

బిజెపి మండల కార్యదర్శి శివ



నారాయణపేట ఫిబ్రవరి 25లోకల్ గైడ్ :ఇంటి బిల్లు మాత్రం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మాత్రం దొరలకు ఇందిరమ్మ ప్రజాపాలన ఎటు పోతోందని నారాయణపేట మండల బిజెపి కార్యదర్శి శివ కుమార్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఇల్లు లేదు భూమి లేదు కనీసం టూ వీలర్ బైక్ కూడా లేదు భర్త చనిపోయినాడు పొట్టకూటికై ఇద్దరు పిల్లల్ని తీసుకొని హైదరాబాద్లో బతుకుతున్న వంటి ఆనంద మ్మ ఇల్లు కూలి 10 సంవ త్సరాలు అవుతుందన్నారు. రేకులు వేసుకొని బ్రతుకు తుందనీ తెలిపారు. కానీ ప్రజా పాలనలో దరఖాస్తు చేయగా ఇందిరమ్మ ఇల్లులో లబ్ధి పొందలేదన్నారు. జలాల్పూర్ గ్రామంలో 30 ఇండ్లు మంజూరు అయినా కూడా అందులో కేవలం కాంగ్రె స్ కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేయడం జరిగిందన్నారు. భూమి ఉన్న వాళ్లకు ఫోర్ వీల్ ఉన్నవాళ్లకు అని చట్టం పెట్టినా కూడా అన్ని ఉన్నవాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇళు మంజూరు చేయడం జరిగిందనీ తెలి పారు. ఏమీ లేని నిరుపేదలు ఎంతోమంది ఉన్నా కూడా వారికి ఇల్లు మంజూరు లేదనీ వితంతు పింఛను తీసుకోవ డానికి వెళ్తే ఇంటి పన్ను కట్ చేసుకొని మిగతావి ఇవ్వడం జరిగిందనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇదేనా ప్రజాపాలన అని ఇది ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. పేదలకు ఇల్లు ఇవ్వకపోతే బిజెపి ఆందోళన చేపడుతుం దని హెచ్చరించారు.


గ్రామ పంచాయతీ కార్యాలయము
జలాల్‌పూర్, మం॥ & జి॥ నారాయణపేట.
రశీదు
నెం. 200 తేది 24/02/26
ఈ దిగువ తెలిపిన పన్నులు ఫీజులు క్రింద వసూలు చేయనైనది.

| వివరములు | పాతబాకీ | ప్రస్తుతము | మొత్తము |
| --- | --- | --- | --- |
| ఇంటిపన్ను | — | 433 | 433 |
| నీటిపన్ను | | | |
| లైటింగ్ పన్ను | | | |
| లైసెన్సు ఫీజు | | | |
| వృత్తి పన్ను | | | |
| వాహనపు పన్ను | | | |
| దాఖల చిట్టీలు | | | |
| నిర్మాణ ఫీజు | | | |
| మార్కెట్ కిస్తు | | | |
| పశువధ రుసుము | | | |
| బందెల దొడ్డి | | | |
| ఇతరములు | | | |
| మొత్తం | | | 433 |

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంత ఇంటి కల సాకారం అవుతుంది : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేసింది
- ఏ గ్రామాన్ని చూసినా నేటికీ ఇందిరా గాంధీ ఇచ్చిన లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు కనిపిస్తున్నాయి



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్)మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని హన్వాడ,కొత్తపేట గ్రామంలో , రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం



హన్వాడ మరియు కొత్తపేట గ్రామాలలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై,లబ్ధిదారులతో కలిసి ఇళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేసింది. కానీ ప్రజా ప్రభుత్వం పేదల కోసం నిజమైన సంక్షేమాన్ని అమలు చేస్తోందని. స్వంత ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి పక్కా గూడు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదల ఎన్నో సంవత్సరాల కల నేడు నిజమవుతోందని, నేటికీ ఏ గ్రామాన్ని చూసినా నాడు ఇందిరా గాంధీ గారు ఇచ్చిన లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు ఆశ్రయంగా నిలిచాయి” అని అన్నారు.అర్హులైన లబ్ధిదారులను పూర్తిస్థాయి పారదర్శకతతో ఎంపిక చేసి, మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఇందిరమ్మ ఇండ్ల డబ్బు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. గూడు లేని కుటుంబాలకు భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని, ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇల్లు నిర్మించే వరకు తన కృషి ఆగదని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధరాం సుధాకర్ రెడ్డి ,హన్వాడ మండల్ ప్రెసిడెంట్ మహేందర్ ,సర్పంచ్ ఇస్నత్ సుధాకర్ ,గ్రామ కమిటీ అధ్యక్షుకు శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ రాములు ,మైనారిటీ అధ్యక్షులు షబ్బీర్ హుసేన్ ,యాది రెడ్డి ,బొక్కి రాములు,శేఖర్ గౌడ్ ,కృష్ణయ్య గౌడ్ ,గ్రామ అధ్యక్షులు తిరుపతయ్య ,మల్లయ్య ,రాజేష్ ,చెన్నప్ప వెంకటేష్ ,యేసు దాస్ ,మహబూబ్ నగర్ కార్పొరేటర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన..పార్ నంది శ్రీకాంత్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఇంటర్మీడియట్ పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు చందానగర్ డివిజన్‌కు కాబోయే కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పార్ నంది శ్రీకాంత్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో కీలక మలుపు అని పేర్కొన్న ఆయన, ధైర్యం, ఏకాగ్రతతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమపై నమ్మకం ఉంచుకుని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలు, గురువుల మార్గదర్శకత్వం తమ విజయానికి పునాది అవుతాయని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి కుటుంబానికి, సమాజానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రతి విద్యార్థి విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నానని పార్ నంది శ్రీకాంత్ అన్నారు.

# కౌన్సిలర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



తొర్రూర్ (లోకల్ గైడ్ )ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 06వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పెద్దగాని కళావతి సోమన్న ని వారి నివాసంలో పరామర్శించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా సోమన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, వైద్యుల సూచనలు కచ్చితంగా పాటిస్తూ విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజాసేవలో తిరిగి చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పార్టీ ఎల్లప్పుడూ తనతో పాటు ఉంటుందని భరోసా ఇచ్చారు..వారి వెంట.మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, సీనియర్ నాయకులు గంజి విజయపల్ రెడ్డి, గంజి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్ ముద్దసాని సురేష్,జక్క మహబూబ్ రెడ్డి,బొమ్మన బోయిన వెంకన్న, యర్రం రాజు, పంజాల బుజ్జి రాములు, గద్దల పరుశురాం, బిక్షపతి స్థానిక నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు ముఖ్య సమాచారం




ఖమ్మం లోకల్ గైడ్ :భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఈరోజు తేదీ 26-02-2026 ఉదయం 12:00 గంటలకు ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల ప్రాంతంలో ఇటీవల నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను పరామర్శించడానికి ఖమ్మం నగరానికి విచ్చేస్తున్నారు.కావున, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు తప్పనిసరిగా రేపు ఉదయం 11:00 గంటలకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ వద్దకు చేరుకోవలసిందిగా కోరడమైనది.పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యం..

52 డివిజన్ అండ్ 6వ డివిజన్‌లలో రూ.2.30 కోట్ల పనులకు శ్రీకారం..



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి25(లోకల్ గైడ్ న్యూస్):బుధవారం రోజున ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూఎన్నికల వరకే రాజకీయాలు, అభివృద్ధి విషయంలో మాత్రం పార్టీలకు అతీతంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని 52వ డివిజన్, 6వ డివిజన్‌లలో సుమారు రూ. 2.30 కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, వర్షపు నీటి పారుదల సదుపాయాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న డ్రైనేజీ పరిస్థితులను స్వయంగా గమనించారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అలాగే నైం



నగర్ ప్రధాన నాలాకు అనుసంధానంగా ఉన్న కాలనీల నాలాలను పరిశీలించిన ఎమ్మెల్యే, డ్రైనేజీ నిల్వలు తరచుగా ఏర్పడకుండా సమయానుకూలంగా శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో నీటి నిల్వల సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఎమ్మెల్యే నాయిని ప్రతి డివిజన్ లో తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరిస్తున్నాం అన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలు మెరుగుపడితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి అని అన్నారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చాడ స్వాతి-శ్రీనివాస్ రెడ్డి, చెన్నం మధు,మాజీ డిప్యూటీ మేయర్ అశోక్ రావు,డివిజన్ అధ్యక్షులు తడుక సుమన్, శివాజీ నాయకులు బొమ్మతి విక్రమ్,సుగుణకర్ రెడ్డి,బాలు, దేవేందర్ రెడ్డి, లక్ష్మణ్, అశ్విన్ అధికారులు ఈ ఈ రవి కుమార్, డిఇ సారంగం, ఎఈ హరి కుమార్ కాలనీ వాసులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చే పరిపాలన అందించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నారాయణపేట ఫిబ్రవరి 25:(లోకల్ గైడ్ ప్రతినిధి):ప్రజలు మీపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించారని, ఇది మంచి అవకాశమని, ప్రజలు మెచ్చేలా ఐదు సంవత్సరాల పాటు పాలన అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సర్పంచి అనేది కేవలం పదవి కాదని ఒక బాధ్యత , కర్తవ్యం అని ఆమె తెలిపారు. గ్రామాలలో మెరు గైన పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలను ఏర్పాటు చేసి ఆదర్శ సర్పంచులుగా పేరు తెచ్చుకోవాలన్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలు పు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో ఈ నెల 23 నుంచి ప్రారంభమైన మూడో విడత సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణ తరగ తుల శిబిరాన్ని బుధవారం కలెక్టర్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మీరంతా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. కానీ శిక్షణా తరగతుల కు చాలా మంది సర్పంచులు గైర్హాజరు కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మీరంతా ప్రజా ప్రతినిధులు ఇలా శిక్షణ కు హాజరు కాకపోతే ఎలాగని ప్రశ్నించారు. ఏదైనా నేర్చు కుంటేనే కదా ఐదేళ్ల పాటు ప్రజలకు ఏమైనా చేయగలు గుతారు కదా అన్నారు.

కానీ జాతరలు, పండగలు అని ఇలా శిక్షణ కు గైర్హాజరు కావ డం సబబు కాదు అన్నారు. జిల్లాలో నేటికి చాలా గ్రామా ల్లో ముఖ్యంగా మక్తల్ నియో జక వర్గంలోని గ్రామాలలో ఇంకా బహిర్భూమికి వెళ్తు న్నారనీమంత్రి కూడా చాలా సందర్భాలలో తనతో చెప్పా రని ఆమె గుర్తు చేశారు. గ్రామాల్లో ప్రజలు మరుగు దొడ్లను వినియోగించుకునేలా కొత్తగా ఎన్నికైన సర్పంచులు చైతన్యం కల్పించాలన్నారు. మరుగు దొడ్లు లేని వారికి కొత్తగా నిర్మించుకునేందుకు నిధులు ఇస్తామన్నారు. అవ సరమైనతే గ్రామాలలో సామూహిక మరుగు దొడ్లను నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ నెలలో మిషన్ భగీరథ అధికారులు అన్ని గ్రామాల్లో పర్యటించి తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తిస్తున్నారని, మీ గ్రామాలకు అధికారులు వచ్చారా అని ఈ సందర్భంగా కలెక్టర్ సర్పంచులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా గ్రామాల్లో ఎక్కడైనా తాగునీ టి సమస్య తలెత్తే అవకాశం ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాలని ఆమె సూచించారు. అలాగే గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ కోసం సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ ఏ. ఈ. వో లకు సహకారం అందించా లని అన్నారు. మీ మీ గ్రామా లలో ఇండ్లు లేని వారు ఎవ రైనా ఉంటే ఎంపీడీవో లతో పేర్లు రాయిస్తే వెంటనే కొత్తగా ఇందిరమ్మ ఇండ్లను మంజూ రు చేస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అలాగే మార్చి 14 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని, గ్రామాలలో ఉన్న పాఠశాలల హెచ్. ఎం లకు సహకరించి విద్యార్థులను రెగ్యులర్ గా పాఠశాలకు పంపించేలా సర్పంచులు విద్యార్థుల తల్లి దండ్రులకు సూచించాలన్నా రు. పాఠశాలకు రెగ్యులర్ గా రాని విద్యార్థులే పదో తరగతి లో ఫెయిల్ అవుతున్నారని ఆమె స్పష్టం చేశారు. కొత్తగా ఎన్నికైన సర్పంచుల గ్రామా లకు చెందిన పదో తరగతి విద్యార్తులెవ్వరూ ఈ సారి పరీక్షలలో ఫెయిల్ కావొద్దని కలెక్టర్ కోరారు. శిక్షణ ను సద్వినియోగం చేసుకుని గ్రామాలలో ప్రజలు మెచ్చేలా పరిపాలన అందించాలని అన్నారు. కొత్త సర్పంచుల గ్రామ పరిపాలనను చూడటా నికి తాను గ్రామాల సందర్శన చేస్తానని కలెక్టర్ ప్రకటించా రు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ దేశ జనాభాలో 2.60 లక్షల మంది సర్పంచులు ఉన్నారని, కొత్త గా ఎన్నికైన సర్పంచులు తమ తమ గ్రామాలకు పెద్ద దిక్కులా ఉండి గ్రామాభివృ ద్ధికి పాటు పడాలన్నారు. గ్రామాల్లో ఏమైనా అభివృద్ధి పనులు చేయాలంటే నిధులు తప్పని సరి అని, కానీ నిధు ల ఖర్చు లేకుండా గ్రామాల్లో బాల్య వివాహాలను నివారిం చవచ్చునీ, కుల వ్యవస్థను నిర్మూలించవచ్చునీ, మత సామరస్యాలు లేకుండా చేయవచ్చని, ఘర్షణలు లేని గ్రామాలుగా తయారు చేయ వచ్చని ఆయన తెలిపారు. గ్రామాలకు ఎవరైనా అను చిత వ్యక్తులు వస్తే వారిపై దృష్టి పెట్టాలన్నారు. వేరే వాళ్లు వచ్చి ఉంటే వాళ్ళ పేర్లు రాసుకోవాలన్నారు. గ్రామ భద్రతకు సర్పంచి కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. ఇకపై గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఒక వాల్ పోస్టర్ పెట్టి వాటిపై చైల్డ్ హెల్ప్ లైన్, గ్రామ పోలీసు అధికారి, షీ టీమ్ నంబర్ల ను రాసి పెడతాం అని ఆయన తెలిపారు. గ్రామాభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం అని అన్నారాయన. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, సీఐ శివశంకర్, ఎస్ ఐ. వెంకటేశ్వర్లు, ఆయా మండలాల ఎంపీడీవోలు, డిపివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు

ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం



ఖమ్మం లోకల్ గైడ్ : రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్ మరియు ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు తెలిపారు.మొదటి దశలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రెండవ విడతలో శిధిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్



కార్యాలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. బుధవారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. "ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలి" అన్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి గారు స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే ప్రజలకు దూరంగా కలక్టరేట్‌లను నిర్మించి నిర్వహణను గాలికివదిలేశారని విమర్శించారు.

# జగద్గిరిగుట్టలో తాళం చెవి దాచిన చోటే దొంగతనం

-14 తులాల బంగారం అపహరణ

-ఎల్లమ్మబండలో చోరీ కేసు ఛేదించిన పోలీసులు

-నిందితుడు అరెస్ట్, నగలు స్వాధీనం




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీలో తాళం చెవిని ఇంటి బయట దాచడం దొంగతనానికి దారి తీసింది. ఫిబ్రవరి 23న సాయంత్రం రేకపల్లి లక్ష్మి (63) ఇంటికి తాళం వేసి, తలుపు పక్కనే ఉన్న డ్రమ్ కింద తాళం చెవి దాచారు. అదే కాలనీకి చెందిన పత్రో శంకర్ (36) ఆమె తాళం దాచిన విధానాన్ని గమనించి, అనంతరం ఆ తాళంతో ఇంట్లోకి ప్రవేశించాడు. అల్మారాలోని లాకర్‌ను తెరిచి సుమారు 14 తులాల బంగారు ఆభరణాలు అపహరించి పరారయ్యాడు. సాయంత్రం ఇంటికి చేరుకున్న బాధితులు నగలు కనిపించక పోవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. విశ్వసనీయ సమాచారం, సాంకేతిక ఆధారాల ఆధారంగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి బంగారు హారం, నల్లపూసల గొలుసు, మూడు పొరల గొలుసు, లాకెట్ గొలుసు, నాలుగు ఉంగరాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇళ్ల తాళం చెవులను డోర్ మ్యాట్లు, షూ రాక్‌లు, కిటికీ సందులు లేదా డ్రమ్ముల వెనుక దాచవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. హాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# హైదరాబాద్ రవీంద్రభారతంలో ఏకాంత జీవి బ్రతుకులాట గ్రంథావిష్కరణ కార్యక్రమం సాహిత్య వాతావరణంలో ఘనంగా నిర్వహించారు

బిపుస్తక ఆవిష్కరణరస్కిన్ బాండ్ ఓ ఏకాంతజీవి బ్రతుకాట నాఆత్మకథ .

అనువాదం: దాసరి అమరేంద్ర



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25 (లోకల్ ప్రతినిధి)హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో'ఓ ఏకాంత జీవి బ్రతుకాట' గ్రంథావిష్కరణ కార్యక్రమం సాహిత్య వాతావరణంలో ఘనంగా జరిగింది. ప్రముఖ ఆంగ్ల రచయిత రస్కిన్ బాండ్ఆత్మకథ. లోన్ ఫాక్స్ డాన్సింగ్ కు ఇది తెలుగు




రూపం.దాసరిఅమరేంద్రఅనువదించిన ఈ గ్రంథాన్ని కథా ప్రపంచం ప్రచురించింది.భారతీయ ఆంగ్ల సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన రస్కిన్ బాండ్, ప్రకృతి, ఏకాంతం, బాల్యస్మృతులు, మానవ సంబంధాల సౌమ్యతను తన రచనల్లో సున్నితంగా ఆవిష్కరించిన రచయితగా ప్రసిద్ధి చెందారు. ఏడు దశాబ్దాలకు పైగా సాగిన ఆయన సాహిత్య ప్రయాణం అనేక తరాల పాఠకులను ప్రభావితం చేసింది. ాశీఅవ ఖీశీ× ఖుఅఎఱఅస్త్ర ఆయన వ్యక్తిగత జీవితం, రచనా ప్రస్థానం, అనుభవాలు, సాహిత్య మైలురాళ్లను ఆత్మీయంగా ప్రతిబింబించిన ఆత్మకథగా విశేష గుర్తింపు పొందింది.ఈ ఆత్మకథను తెలుగులో అందించడం విశేష ఘట్టంగా భావిస్తున్నట్లు కథా ప్రపంచం వ్యవస్థాపకుడు, ప్రచురణకర్త కిరణ్ పేర్కొన్నారు. "రస్కిన్ బాండ్ గారి అనుమతి లభించడం మా కోసం అపార గౌరవం. ఆయన విశ్వాసాన్ని నిలబెట్టేలా ఈ అనువాదం మూల రచన ఆత్మను, భావోద్వేగ గాఢతను ప్రతిబింబించేలా తీసుకువచ్చాం," అని ఆయన తెలిపారు.కార్యక్రమానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత జె.ఎల్. రెడ్డి, నటి మరియు యాంకర్ గాయత్రి భార్గవి, రచయిత మరియు జర్నలిస్ట్ సతీష్ చంద్ర, సీనియర్ జర్నలిస్ట్ రాజేశ్వరి కళ్యాణం, కుమార్ మొలుగారం తదితర ప్రముఖులు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ గ్రంథావిష్కరణ కేవలం పుస్తక విడుదల కార్యక్రమం మాత్రమే కాకుండా, ఆంగ్ల మరియు తెలుగు భాషల మధ్య సాహిత్య అనుబంధాన్ని బలపరిచిన సందర్భంగా నిలిచింది. రస్కిన్ బాండ్ జీవన గాథ ఇప్పుడు తెలుగు పాఠకులకు మరింత సన్నిహితమైంది

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



తొర్రూర్ (లోకల్ గైడ్ )తొర్రూర్ పట్టణంలోని బీఆర్ గార్డెన్ లో నిర్వహించిన తొర్రూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దొంగరి రేవతి శంకర్ కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో సాన్నిహిత్యంగా ముచ్చటిస్తూ, ఈ శుభకార్యం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు ముద్దసాని సురేష్, భద్రు నాయక్, బొమ్మనబోయన వెంకన్న, తాళ్లపల్లి రమేష్, రాంబాబు, అలాగే పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే


## యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.



పాలకుర్తి (లోకల్ గైడ్ )పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, తొర్రూరు పట్టణంలో తమ అధికారిక కార్యక్రమాలు ముగించుకుని పాలకుర్తి వైపు ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలోని వెలికట్టే గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించారు.ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న భార్యాభర్తలు అనుకోకుండా కిందపడడంతో గాయాలపాలయ్యారు. పరిస్థితిని గుర్తించిన వెంటనే ఎమ్మెల్యే తమ వాహనాన్ని ఆపించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అత్యవసరంగా వైద్య సహాయం అందించాల్సిన అవసరం ఉందని భావించిన వారు తక్షణమే పోలీసులకు సమాచారం ఇచ్చి, వారి సహకారంతో గాయపడిన దంపతులను సమీప ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అవసరమైన వైద్యసహాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఈ ఘటనను చూసిన స్థానికులు ఎమ్మెల్యే స్పందనకు ప్రశంసలు కురిపించారు. ప్రజా ప్రతినిధిగా మాత్రమే కాకుండా ఒక మానవతా దృక్పథం కలిగిన వ్యక్తిగా వ్యవహరించి ప్రాణాలకు ప్రాధాన్యత ఇచ్చారని అభినందించారు.ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం తమ బాధ్యత అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ సంఘటన ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

# సిఐడి నుంచి సైబరాబాద్‌కు రెండు కేనైన్‌లు

-జాగిలాల సంఖ్య 18కి పెంపు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కేనైన్‌ల సంఖ్య 18కి పెరిగింది. తెలంగాణ రాష్ట్ర సిఐడి నుంచి రెండు కేనైన్‌లు తాజాగా రిపోర్ట్ చేసినట్లు సైబరాబాద్ సిఎస్‌డబ్ల్యూ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ హనుమంతరావు తెలిపారు. సిఐడి నుంచి వచ్చిన 'రానా' (బెల్జియన్ మాలినోయిస్, 4 ఏళ్లు), 'రాడో' (లాబ్రడార్, 10 ఏళ్లు) కేనైన్‌లు కీలక విధులలో పాల్గొన నున్నాయని చెప్పారు. ప్రస్తుతం కమిషనరేట్ పరిధిలో 12 పేలుడు పదార్థాల గుర్తింపు, 2 నార్కోటిక్, 4 ట్రాకర్ జాగిలాలు సేవలందిస్తున్నాయి. పేలుడు పదార్థాల గుర్తింపు కేనైన్‌లు ప్రముఖుల కార్యక్రమాలు, యాంటీ సబోటాజ్ చెకింగ్, బెదిరింపు కాల్స్ సందర్భాలలో ఉపయోగపడుతుండగా, ట్రాకర్ జాగిలాలు నిందితుల అన్వేషణ, మిస్సింగ్ కేసులు, సాక్ష్యాల శోధనలో సహకరిస్తున్నాయి. నార్కోటిక్ కేనైన్‌లు గంజాయి, కొకైన్, హెరాయిన్, ఎండీఎంఏ వంటి మాదకద్రవ్యాల గుర్తింపులో కీలకంగా పనిచేస్తున్నాయి. బీడీ టీం ఆర్‌ఐ నాగరాజు సారథ్యంలో, ఆర్ఎస్ఐ వెంకటేష్ సహకారంతో ఈ కేనైన్‌ల సేవలు మరింత సమర్థంగా వినియోగంలోకి వస్తాయని అధికారులు తెలిపారు. సైబరాబాద్ కే 9 స్క్వాడ్ జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలోను ప్రతిభ కనబరుస్తోంది. నార్కోటిక్ కేటగిరీకి చెందిన 'తేజ' 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ (రాంచి)లో కాంస్య పతకం సాధించగా, తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లోనూ కాంస్య పతకం గెలుచుకుంది. పేలుడు పదార్థాల గుర్తింపు విభాగానికి చెందిన 'రీనా' తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2024 (హైదరాబాద్), 2025 (వరంగల్) పోటీలలో కాంస్య పతకాలు సాధించింది. లాబ్రడార్, డోబర్‌మాన్, బెల్జియన్ మాలినోయిస్ జాతుల కేనైన్‌లు కమిషనరేట్‌లో సేవలంది స్తున్నాయి. ఇవి పేలుడు పదార్థాల గుర్తింపు, నేరాల ఛేదన, ట్రాకింగ్ వంటి కీలక విధుల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.

# సీనియర్ పాత్రికేయుడికి మాతృవియోగం.

## - సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు లక్ష్మణ్ తల్లి నాగమ్మ (85) బుధవారం ఉదయం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బాధితులను పరామర్శించి, సంతాపం తెలిపారు. ఈ మేరకు,బిఆర్ఎస్ పార్టీ బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యం చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి కల సహకరమైన శుభ వేళ

- నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఆర్బిఓఎల్ సీఈవో.

- కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్.



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్, మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన తోపోజీ లక్ష్మీ శేఖర్ లకు ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అందించిన రూ.5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నారు. బుధవారం మంచి ముహూర్తం ఉండడంతో నూతన గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డితో పాటు కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ ఎస్. నారాయణ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజాలో పాల్గొన్నారు.అనంతరం నూతన గృహంలో అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న మా సొంతింటి కళ సహకారమైంది. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. ఎల్లప్పుడూ మా కుటుంబం మనోహర్ రెడ్డి వెంట ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ శ్రీనివాస్ రెడ్డి, అశోక్, మైపుజ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వెంకటేష్ నటించిన మన శంకర వరప్రసాద్ గారు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఫిబ్రవరి 28న సాయంత్రం 5:30 గంటలకు..

మీ జీ తెలుగులో, జీ5లోనూ అందుబాటులో!




నిజామాబాద్ ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్ ప్రతినిధి) మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ మన శంకర వరప్రసాద్ గారు మళ్లీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనుంది. హిట్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ హై-ఆక్షన్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ థియేట్రికల్ రన్‌లో భారీ వసూళ్లు సాధించి, విస్తృత ప్రశంసలు అందుకుంది. మన శంకర వరప్రసాద్ గారు గ్రాండ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఫిబ్రవరి 28, శనివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో.. తప్పక చూడండి! ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన మన శంకర వరప్రసాద్ గారు ఫిబ్రవరి 11 నుంచి డిజిటల్ ప్లాట్‌ఫాం జీ5(జి5) వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గరపాటి, సుష్మితా కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాని నిర్మించారు. మెగాస్టార్ చిరంజీవి శంకర వరప్రసాద్ పాత్రలో కనిపించగా, నయనతార, వెంకటేష్ దగ్గుబాటి, కెథరిన్ ట్రెసా, సచిన్ ఖేడేకర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.భీమ్స్ సెసిరోలియో సంగీతం, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం, తమ్మిరాజు ఎడిటింగ్‌తో ఈ సినిమా మరింత ఆకర్షణీయంగా మారింది. హృదయస్పర్శక కుటుంబ భావాలు, నవ్వులు పూయించే కామెడీ, థ్రిల్లింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆత్మీయ ప్రదర్శనలతో అన్ని వయసుల ప్రేక్షకులకు పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీగా నిలిచింది. డిజిటల్ వేదికపై కూడా సెన్సేషన్ సృష్టించిన ఈ చిత్రం జీ5లో సంచలనాత్మకంగా 500 మిలియన్స్ట్రీమింగ్నిమిషాలనుసాధించిప్రేక్షకాదరణను మరింతగా చాటుకుంది. మెగా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ మన శంకర వరప్రసాద్ గారు సినిమాని జీ5, జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూసేయండి.

# హైదరాబాద్ రవీంద్రభారతంలో ఏకాంత జీవి బ్రతుకులాట గ్రంథావిష్కరణ కార్యక్రమం సాహిత్య వాతావరణంలో ఘనంగా నిర్వహించారు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్ ప్రతినిధి)హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో'ఓ ఏకాంత జీవి బ్రతుకాట' గ్రంథావిష్కరణ కార్యక్రమం సాహిత్య వాతావరణంలో ఘనంగా జరిగింది. ప్రముఖ ఆంగ్ల రచయిత రస్కిన్ బాండ్ఆత్మకథ. లోన్ ఫాక్స్ డాన్సింగ్ కు ఇది తెలుగు రూపం.దాసరిఅమరేంద్రఅనువదించిన ఈ గ్రంథాన్ని కథా ప్రపంచం ప్రచురించింది.భారతీయ ఆంగ్ల సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన రస్కిన్ బాండ్, ప్రకృతి, ఏకాంతం, బాల్యస్మృతులు, మానవ సంబంధాల సౌమ్యతను తన రచనల్లో సున్నితంగా ఆవిష్కరించిన రచయితగా ప్రసిద్ధి చెందారు. ఏడు దశాబ్దాలకు పైగా సాగిన ఆయన సాహిత్య ప్రయాణం అనేక తరాల పాఠకులను ప్రభావితం చేసింది. ాశీఅవ ఖీశీ× ఖుఅఎఱఅస్త్ర ఆయన వ్యక్తిగత జీవితం, రచనా ప్రస్థానం,




అనుభవాలు, సాహిత్య మైలురాళ్లను ఆత్మీయంగా ప్రతిబింబించిన ఆత్మకథగా విశేష గుర్తింపు పొందింది.ఈ ఆత్మకథను తెలుగులో అందించడం విశేష ఘట్టంగా భావిస్తున్నట్లు కథా ప్రపంచం వ్యవస్థాపకుడు, ప్రచురణకర్త కిరణ్ పేర్కొన్నారు. "రస్కిన్ బాండ్ గారి అనుమతి లభించడం మా కోసం అపార గౌరవం. ఆయన విశ్వాసాన్ని నిలబెట్టేలా ఈ అనువాదం మూల రచన ఆత్మను, భావోద్వేగ గాఢతను ప్రతిబింబించేలా తీసుకువచ్చాం," అని ఆయన తెలిపారు.కార్యక్రమానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత జె.ఎల్. రెడ్డి, నటి మరియు యాంకర్ గాయత్రి భార్గవి, రచయిత మరియు జర్నలిస్ట్ సతీష్ చంద్ర, సీనియర్ జర్నలిస్ట్ రాజేశ్వరి కళ్యాణం, కుమార్ మొలుగారం తదితర ప్రముఖులు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ గ్రంథావిష్కరణ కేవలం పుస్తక విడుదల కార్యక్రమం మాత్రమే కాకుండా, ఆంగ్ల మరియు తెలుగు భాషల మధ్య సాహిత్య అనుబంధాన్ని బలపరిచిన సందర్భంగా నిలిచింది. రస్కిన్ బాండ్ జీవన గాథ ఇప్పుడు తెలుగు పాఠకులకు మరింత సన్నిహితమైంది

# .రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సిపిఆర్ పై 108 సిబ్బంది అవగాహన



మిర్యాలగూడ ఫిబ్రవరి 25( లోకల్ గైడ్ తెలంగాణ)రోడ్డు భద్రత వారోత్సవాల లో భాగంగా బుధవారం మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ శరత్చంద్ర పవర్, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు



ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో వాహనదారులకు స్థానిక ప్రజలకు సి పి ఆర్ పై అవగాహన కార్యక్రమం 108 సిబ్బంది వారి నైపుణ్యంతో ప్రజలకు,విద్యార్థులకు సిపిఆర్ ఎప్పుడు చేయాలి ఏ విధంగా చేయాలని అంశంపై నేర్పించారు.అందులో భాగం రానున్న వేసవికాలంలో వేసవి తాపాన్ని హీట్ ఇల్లేస్ ఎలా తగ్గించాలి అనే విషయంపై పూర్తి అవగాహన తో 108 సిబ్బంది ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం పై అవగాహన కలిగిన 108 సిబ్బంది అయ్యిన ఈఎంటి సైదులు పైలెట్ లింగయ్య, రమ్యలను ఎస్పీ శరత్చంద్ర పవర్ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సిఐ ప్రసాద్ ఎస్సై కృష్ణయ్య లు 108 సిబ్బందిని అభినందించారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో ప్రజా పోలీసింగ్

–ఇంటర్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు, ప్రత్యేక బృందాలతో విద్యార్థులకు సహకారం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ పరిధిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలు విధుల్లో ఉన్నాయి. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 11 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్నాయి. ప్రతి కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని నియమించి భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు లేదా తప్పు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న వారిని వెంటనే గుర్తించి, పోలీస్ వాహనాల ద్వారా సంబంధిత కేంద్రాలకు చేర్చుతున్నారు. ఇప్పటివరకు సుమారు నలుగురు విద్యార్థులను పోలీసులు సమయానికి సరైన పరీక్షా కేంద్రాలకు చేరవేశారు.పరీక్షల బందోబస్తును సమీక్షించేందుకు కుతుబుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి పరీక్షా కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా గ్రావ్ వెయిట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ విజయ్ వర్ధన్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసుల తక్షణ సహాయానికి విద్యార్థులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ప్రజా పోలీసింగ్‌కు ప్రతీకగా నిలుస్తూ, సైబరాబాద్ పోలీసులు విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సమగ్ర భద్రతా చర్యలు కొనసాగిస్తున్నారు.

## ఘనంగా సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం బంజారా భవన్ నందు సద్గురు సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం నగరం నందు బంజారా భవన్ నందు జరిగింది"భోగ్ బండారు" కార్యక్రమశీలో కుల పెద్దలు ఉద్యోగ ఉపాధ్యాయు , విద్యార్థి యువకులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ భూక్య బిక్షపతి రాథోడ్ అధ్యక్షత వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొని మాట్లాడారు . శ్రీ సేవాలాల్ మహారాజ్ ఈ గిరిజన జాతి చైతన్య పరుస్తూ చేసినటువంటి ప్రబోధలు వల్ల సమాజంలో ఒక గుర్తింపును తీసుకురావడం ఆనాడే పశుసంపద అభివృద్ధి చెందాలని సమాజంలో మూఢవిశ్వాసాలు మానుకొని స్త్రీలను గౌరవిస్తూ స్థిర వ్యవసాయం చేస్తూ సమాజంలో ఈజాతికి ఒక గౌరవం తీసుకొచ్చిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు కిషన్ నాయక్ , ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ యాదవ్ , తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్ , మాలోత్ రాము నాయక్ , టి ఎస్ టి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంగ్యా నాయక్ , బుక్య శోభన్ నాయక్ , గిరిజన నాయకులు రాంబాబు నాయక్ , డి వెంకట్రాం నాయక్ , బిచ్చు నాయక్ , తారాబాయి , ప్రమీల బాయ్ , ఏ సీఎం రాములు నాయక్ , బద్రు నాయక్ , రాజ్ కుమార్ నాయక్ , నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నరు .

## నైతిక విలువలతో కూడిన విద్యాబోధన అందిస్తున్న ఇండియన్ హై స్కూల్ యాజమాన్యానికి అభినందనలు

నల్గొండ ఎంఈఓ కత్తుల అరుంధతి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 25. (లోకల్ గైడ్).స్థానిక పాఠశాల ఇండియన్ హై స్కూల్, శ్రీనగర్ కాలనీ, పానగల్ రోడ్ యందు మంగళవారం సాయంత్రం పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు పార్టీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్గొండ ఎంఈఓ కత్తుల అరుంధతి మాట్లాడుతూ ఇండియన్ హై స్కూల్ లో జరిగే విద్యాబోధన మంచి క్రమశిక్షణ, నైతిక విలువలతో నడిపిస్తున్నందుకు స్కూల్ కరెస్పాండెంట్ డా.సుంకరి యాదగిరి ని అభినందించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు త్వరలో జరగబోయే వార్షిక పరీక్షలు ఎలా అధిగమించాలో వారు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్టాఫ్, తల్లిదండ్రులు, కాలనీ వాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఈర్ల చెరువు పరిరక్షణకు చర్యలు వేగవంతం చేయాలి

–హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి పరిశీలించిన మిద్దెల మల్లారెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): మదీనాగూడ డివిజన్ పరిధిలోని ఈర్ల చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు మిద్దెల మల్లారెడ్డి పాల్గొని చెరువు పరిసరాల పరిస్థితిని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. చెరువు ఆక్రమణలు, మురుగునీటి ప్రవాహం, పరిసరాలలో పేరుకుపోయిన చెత్త వంటి సమస్యలను కమిషనర్‌కు వివరించారు. స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెరువును శుభ్రపరచడం, ఆక్రమణలను తొలగించడం, భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ..చెరువుల సంరక్షణ ప్రభుత్వ ప్రాధాన్యత అంశమని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువుల పరిరక్షణతో భూగర్భ జలాల స్థాయి మెరుగుపడటంతో పాటు పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని పేర్కొన్నారు. మిద్దెల మల్లారెడ్డి మాట్లాడుతూ..మదీనాగూడ డివిజన్ అభివృద్ధిలో భాగంగా ఈర్ల చెరువును పునరుద్ధ రించడం అత్యవసరమని, ప్రజల సహకారంతో చెరువును శుభ్రంగా, ఆక్రమణల రహితంగా మార్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్‌కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

### ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి– ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్లకు పిలుపు..

### ఇందిరమ్మ ఇళ్లలో డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు..



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి25(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు ఛాంబర్‌లో కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులుగా కార్పొరేటర్లు ప్రజలకు అందుబాటులో ఉండటం తమ ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫ్లోర్ లీడర్ ఛాంబర్ లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలను స్వయంగా విని వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదని, స్పందనలో జాప్యం అస్సలు ఉండకూడదని అన్నారు.గతంలో కాంగ్రెస్‌కు చెందిన నలుగురు కార్పొరేటర్లు ఉన్నప్పటికీ అభివృద్ధి పనులకు సరైన నిధులు కేటాయించలేదని విమర్శించారు. ప్రస్తుతం అన్ని డివిజన్లకు, పార్టీ భేదం లేకుండా బి ఆర్ ఎస్, బి జె పి డివిజన్ల కు సమానంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో రాజకీయాలకు స్థానం లేదని, ప్రజలే ప్రాధాన్యం అని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల అమలుపై కూడా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పశ్చిమ నియోజకవర్గం పూర్తిగా పట్టణ పరిధిలో ఉండటంతో చాలా మందికి ఇంటి స్థలాలు లేక ఎంపిక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని వివరించారు. ఇంటి స్థలం ఉన్న అర్హులు తమ పత్రాలను వెంటనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవ్వరికి డబ్బులు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఎవరైనా డబ్బులు అడిగితే వారు ఎంతటి వారైనా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారికి ప్రోత్సాహక బహుమానం ఇవ్వడమే కాకుండా, డబ్బులు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం కార్పొరేటర్ల తో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ని కలిసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, మామిండ్ల రాజు యాదవ్, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, చీకటి ఆనంద్, మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఫుట్‌పాత్ లు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

బల్లేపల్లి పరిసర ప్రాంతంలో నిర్మిస్తున్న ఫుట్ పాత్ పనులను, టైల్స్ డిజైన్ అకృతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం:లోకల్ గైడ్ : ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, నగరంలో ఆధునిక మౌళిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, భద్రత కల్పించే విధంగా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. నగరంలోని 2వ డివిజన్ బల్లేపల్లి పరిసర ప్రాంతంలో నిర్మిస్తున్న ఫుట్ పాత్ పనులను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా, భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో ముఖ్యమైన ప్రాంతాలలో ఫుట్‌పాత్‌ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఫుట్‌పాత్‌ల నడక ద్వారా ప్రజల రోడ్డు భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు.విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో, సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు.నగరంలో తొలిసారిగా వినూత్నంగా టైల్స్ తో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మంచి అకృతితో ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉండేవిధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన చేయాలని, ప్రజలకు వెలుతురు వలన ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్డర్ సూచించారు.నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు నడక వైపు మొగ్గు చూపుతారని, దీని ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ తెలిపారు. జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మల్లీదు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్‌ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఎర్రగుంట్ల చెరువులో అక్రమంగా మట్టి త్రవ్వకం



లోకల్ గైడ్ పెద్దవశీగర మండల మహబూబాబాద్ జిల్లా :మహబూబాబాద్ జిల్లా పెద్దవశీగర మండలం పోచంపల్లి గ్రామంలో దొంగ మట్టి గురించి రోజున రాత్రి 09 గంటల ప్రాంతాన పోచంపల్లి గ్రామంలో ఎర్రగుంట్ల చెరువులో అక్రమంగా మట్టి త్రవ్వకం గురించి మండల రెవెన్యూ అధికారి పెద్దవంగర మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పెద్ద వంగర ఇరిగేషన్ ఏఈ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది విషయమేమనగా పోచంపల్లి గ్రామంలో రాత్రి 10 గంటల ప్రాంతాన కొరిపల్లి గ్రామానికి దగ్గర సమీపంలో ఇటుక పట్టి ఓనర్ రవి అనే వ్యక్తి 600 ట్రిప్పుల మట్టి అక్రమంగా గత రెండు రోజుల క్రితం నుంచి తవ్వి తీసుకపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని గమనించిన స్థానిక మండల పోచంపల్లి గ్రామస్తులు ఆదేశాల మేరకు ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు కనుకుంట్ల నరేష్ ముదిరాజ్ ఫిర్యాదు చేయడమైనది దీనిపై పూర్తి విచారణ చేసి సంబంధిత వ్యక్తిపై రేపు దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తామని స్థానిక పెద్దవంగర మండల ఎస్సై తెలియజేయడం జరిగింది



## పరిశుభ్రత పై అవగాహన సమావేశం..





లోకల్ గైడ్ శేరిలింగంపల్లి : మాదాపూర్ సర్కిల్–50 కార్యాలయంలో డీసీ బాలకృష్ణ, డిఈ రూప దేవి ఆధ్వర్యంలో 100 ఫీట్ రోడ్డు చంద్రనాయక్ తండా వీధి వ్యాపారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. రోడ్లపై చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను తప్పనిసరిగా స్వచ్ ఆటో టిప్పర్‌కే ఇవ్వాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి ఎస్ఎఫ్ఏలు అజారుద్దీన్, సంతోష్, అంకయ్య వ్యాపారులకు అవగాహన కల్పిస్తూ నగర పరిశుభ్రతలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## మదీనాగూడ పోచమ్మ గుడి ఆనుకుని కబ్జా యత్నం

-ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తక్షణ చర్యలు

-పరిశీలించిన..సిఐ బాలగోపాల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): మదీనాగూడ లోని పోచమ్మ గుడి ఆనుకుని జరుగుతున్న కబ్జా యత్నంపై స్థానిక ప్రజాప్రతినిధి మిద్దెల మల్లారెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేశారు. దేవాలయాని కి ఆనుకుని అనుమానాస్పద నిర్మాణ పనులు జరుగుతున్నా యన్న సమాచారంతో వెంటనే స్పందించిన కమిషనర్ రంగనాథ్ సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ఫిర్యాదును గంభీరంగా తీసుకున్న కమిషనర్, సీఐ బాలగోపాల్ ని ఘటన స్థలానికి పంపించి పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆదేశాల మేరకు అక్కడికి చేరుకున్న సీఐ బాలగోపాల్ నిర్మాణ పనులు తక్షణమే నిలిపివేయాలని సూచించారు. అదేవిధంగా టౌన్ ప్లానింగ్ టిపిఎస్ రమేష్ కు, ఇంటి యజమాని కృష్ణ ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి, చట్టబద్ధ అనుమతులు లేకుండా ఎలాంటి పనులు ముందుకు జరపరాదని స్పష్టం చేశారు. సంబంధిత విభాగాలతో సమన్వయం చేసి పూర్తి వివరాలు సేకరించాలనే దిశగా చర్యలు ప్రారంభించారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని మిద్దెల మల్లారెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రజా సమస్యపై వెంటనే స్పందించినందుకు కమిషనర్ రంగనాథ్, సిఐ బాలగోపాల్ ను మిద్దెల మల్లారెడ్డి చొరవను అభినందించినట్లు తెలిసింది. స్థానికులు దేవాలయ ఆస్తుల పరిరక్షణకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. చట్టవిరుద్ధ కబ్జాలకు అవకాశం ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాబు మోహన్ మల్లేష్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



2027 గోదావరి నది పుష్కరాల ఏర్వాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ఫిబ్రవరి- 25: (లోకల్ గైడ్)గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై ఇ.వై టీం నిశాంత్, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీ రాంరెడ్డి ,ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ,డి. పి.ఓ. వీర బుచయ్య,గోదావరిఖని ఏ.సి. పి.రమేష్,ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## వెలుగుమట్ల భూదాన్ భూములపై చర్యలు పూర్తిగా చట్టబద్ధం.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

రూ. 250 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి రక్షణ

వెలుగుమట్ల భూదాన్ భూములపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం :లోకల్ గైడ్ :వెలుగుమట్ల గ్రామ సర్వే నం. 147, 148, 149 లోని భూదాన్ భూములపై జిల్లా యంత్రాంగం చేపట్టిన కూల్చివేతలు, స్వాధీనం చర్యలు పూర్తిగా చట్టబద్ధమైన వని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.31 ఎకరాల 7 గుంటల భూదాన్ భూమి ఆక్రమణలో ఉండగా, సంబంధిత భూమి మొత్తం విలువ సుమారు 250 కోట్లకు పైగా ఉంటుందని, భూదాన్ బోర్డు భూమిని సిసిఎల్ఏ, హై కోర్ట్ ఆదేశాల మేరకు ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకోవడం ద్వారా భారీ స్థాయిలో ఆస్తిని రక్షించగలిగామని కలెక్టర్ తెలిపారు.ఫిబ్రవరి 24 నాడు నిర్వహించిన కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు దానిని తిరస్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. భూదాన్ యజ్ఞ బోర్డు, రెవెన్యూ శాఖ సమగ్ర విచారణలో నకిలీ పత్రాలు, అక్రమ కేటాయింపులు వెలుగు చూశాయని, ఇప్పటికే పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. హైకోర్టు స్టే ఉన్న నిర్మాణాలను మినహాయించి మిగిలిన భూమిని ప్రభుత్వం స్వాధీనం లోకి తీసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూమిని భవిష్యత్ ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని, ఇండ్లు కోల్పోయిన వారిలో అర్హులైన స్థానిక పేదలకు ప్రభుత్వం తగు విధంగా న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## ఈ స్కూటీ పథకాన్ని దరఖాస్తు గడువును పొడిగించాలని సయ్యద్ ఫసి హుసేన్ రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25 ( లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ మైనారిటీ సంక్షేమ పథకాలను మరి ఈ స్కూటీ సంక్షేమ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. మరి యువకులకు ఈ అవకాశం ని సద్వినియోగం చేసుకోవాలని సయ్యద్ ఫసి హుసేన్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తెలిపారు వయసు మరి 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వరకు ఉండాలి ఆన్లైన్ అప్లై చేసుకోవడానికి డాక్యుమెంట్స్ ఆధార్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ ఎస్ ఎస్ సి మెమో తెల్ల రేషన్ కార్డు మరి క్యాస్ట్ సర్టిఫికెట్ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ ఇవన్నీ జతపరిచి ఆన్లైన్ చేసుకోవాలి మరి లాస్ట్ డేట్ 30 తేదీ వరకు చేసుకోవాలిమైనారిటీ పథకాల పోర్టల్ లో 8 జిల్లాలు మాయమైనట్టు తెలుస్తుంది కావున ఈ 8 జిల్లాలు కలుపుకొని తీసుకోవాలీ తెలంగాణ రాష్ట్రా ముఖ్యమంత్రి ని కోరడం జరిగింది మరి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్ ని కలిసి చెప్పడం జరిగింది పోర్టల్ లో లేని జిల్లాల పేర్లు నారాయణపేట జిల్లా మరి నాగర్ కర్నూల్ మరి భూపాలపల్లి మరి కొమరం భీమ్ ఆసిఫాబాద్ నిర్మల్ రాజన్న సిరిసిల్ల సూర్యాపేట ములుగు జిల్లాల పేర్లు జాబితాలో కనిపించడం లేదు గడువుముగిస్తుండడంతో అభ్యర్థుల ఆందోళన మరి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఈ స్కూటీ యొక్క పథకాన్ని దరఖాస్తు గడువును పొడిగించాలని పది రోజులకు తేదీని పెంచాలని సయ్యద్ ఫసి హుస్సేన్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి టిపిసిసి కోరారు యువకులకు ఈ అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి తెలియజేయడం జరిగింది మరి మన రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్ ని కలిసి చెప్పడం జరిగింది మరి మన రాష్ట్రంలో నిరుద్యోగ మైనారిటీ యువకులు చాలావెనుకబడి ఉన్నారు కావున ప్రతి యువకునికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మైనార్టీ యువకులని మంచి పథకాలు ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రిని సయ్యద్ ఫసి హుసేన్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కృతజ్ఞతలు తెలియజేశారు

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి.. సమయానుకూలత లేకుండా ట్రాక్టర్లలో మట్టి సరఫరా...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని రామకృష్ణాపూర్ పట్టణం భగత్ సింగ్ నగర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మందమర్రికి చెందిన చంటి మల్లేశ్వరి (39)బుధవారం ఓ మహిళ మృతి చెందింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ సమీపంలోని అమరవాది చెరువుల నుండి పూడికతీత మట్టిని అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ వల్లనే రోడ్డు



ప్రమాదం జరిగి మహిళ మృతి చెందినట్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు,సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు ఆరోపించారు. సమయానుకులత పాటించకుండా సంబంధిత కాంట్రాక్టర్ స్థానిక ట్రాక్టర్ యజమానులతో కుమ్మక్కై చెరువు పూడిక తీత మట్టిని రైతుల పొలాల్లో వేయకుండా అమ్ముకుంటు ఆక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.ట్రాక్టర్లలో మట్టిని తరలించే సమయంలో సమయాల్లో ట్రాలీలపై ప్లాస్టిక్ లేదా ఇతర కవర్లు కప్పాలని నిబంధనలు ఉన్నప్పటికీ ట్రాక్టర్ల యజమానులు డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఇలాంటి రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటు ఎంతోమంది అమాయకుల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాత్రి సమయాల్లో చెరువుకు సంబంధించిన పూడికతీత మట్టిని అక్రమంగా తరలిస్తుంటే సంబదిత ఇరిగేషన్,సింగరేణి,రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. అయితే సంబంధిత ట్రాక్టర్ల డ్రైవర్లు యజమానులు అధిక ట్రిప్పులు కొడితే ఎక్కువ ఆదాయం వస్తుందని అతివేగంగా ట్రాక్టర్ నడుపుతు రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారని ఆరోపించారు.రోడ్డు ప్రమాదంలో మహిళ మృతికి కారణమైన సంబంధిత ట్రాక్టర్ యజమానులు,డ్రైవర్ పై హత్య కేసు నమోదు చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లతో.. నెరవేరిన నిరుపేదల సొంతింటి కల

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

( లోకల్ గైడ్ షాద్ నగర్) కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల సొంతింటి కల





నెరవేరిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం బండకుంట, ధన్సింగ్ తాండలలో ఇందిరమ్మ ఇండ్లను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సర్పంచిల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు యాదవ్, సీ డీ తాండ సర్పంచి ముడావత్ గబ్రు, మాజీ సర్పంచి రాజు నాయక్, ఉప సర్పంచి రవీందర్ నాయక్, నర్సప్పగూడ మాజీ సర్పంచి కావాలి కృష్ణ, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, దేపల్లి కుమార్ గౌడ్, బీసీ సంగం మండల అధ్యక్షుడు తోట మహేందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనునాయక్, నేతలు తులసీరామ్ నాయక్, రవీందర్ నాయక్, విజయ్ నాయక్, రవీందర్ గౌడ్, జింకల జంగయ్య, జ్ఞానేశ్వర్, వెంకటేష్ గౌడ్, శ్రీను నాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 20 25 26 రబి ధాన్యం సేకరణకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలి .

రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 25. (లోకల్ గైడ్).2025-26 రబీ ధాన్యం సేకరణకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అయన తన చాంబర్లో 2025- 26 రబీ ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు ,రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో 2025-26 రబీ సీజన్లో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, రబి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. రబీ సీజన్లో ధాన్యం అంచనా ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీ బ్యాగుల సమీకరణ, తూకం పరికరాలు, తేమ కొలిచే యంత్రాలు, మిల్లర్లతో సమన్వయం వంటి అంశాలలో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు .ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా ఇబ్బంది పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీ బ్యాగులు, హమాలీలు, లారీలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. అవసరమైతే రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచాలని, రైతులకు సమీపంలోనే సౌకర్యాలు కల్పించాలని,తగినన్ని గన్నీ బ్యాగులు ముందుగానే నిల్వ చేయాలని,గన్నీ బ్యాగుల కొరత రాకుండా రాష్ట్ర స్థాయి నుంచి సరఫరా కోరడం,హమాలీల కొరత లేకుండా తగిన సంఖ్యలో కార్మికులను సిద్ధంగా ఉంచడం,ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను ముందుగానే గుర్తించి ఒప్పందాలు చేసుకోవడం ముందే పూర్తి చేయాలని చెప్పారు.తేమ శాతం ప్రమాణాలు పాటిస్తూ పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించడం, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లు, టాయిలెట్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం, అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పాడు కాకుండా చూడడం చేయాలన్నారు. పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశానికి హాజరైన నల్గొండ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ రైస్ మిల్లర్ల తరఫున 2025-26 రబీ సీజన్ ధాన్యం సేకరణను ప్రభుత్వానికి సహకరిస్తామని చెప్పారు . డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశం, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రామ్ పతి నాయక్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి బిసిఓ పద్య నాయక్ లీగల్ మెట్రోలాజికల్ అధికారులు శ్రీనివాస్, ఆర్టీవో అధికారులు, పౌర సరఫరాల ఎన్ఫోర్స్మెంట్ డీటీలు , తదితరులు ఉన్నారు.

## జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి .

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 25. (లోకల్ గైడ్). జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు .బుధవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో పదవ తరగతి పరీక్షలపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు,ప్రధానోపాధ్యాయులకు ఉద్దేశించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సంవత్సరం జిల్లాలో



19,835 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, ఇందుకు 106 రెగ్యులర్,3 ప్రయివేట్ మొత్తం 109 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రతి సెంటర్లో సిబ్బంది నియామకం, స్పెషల్ స్క్వాడ్ ఏర్పాటు చేసి కట్టుదిమైన పర్యవేక్షణ చేయాలన్నారు.ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, బ్లూటూత్ పరికరాలు, పరీక్షా కేంద్రాలలోకి అనుమతించరాదని,అన్ని పరీక్ష కేంద్రాలలో లైటింగ్, ఫ్యాన్లు, బెంచ్ లు ఏర్పాటు చేసుకోవాలని,విద్యార్థులకు తాగునీటి సదుపాయం, మూత్రశాలల సౌకర్యం కల్పించాలని,ప్రతి కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఉండాలన్నారు.ఎవరైనా ప్రైవేట్ పాఠశాలలు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తే, సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పదవ తరగతి పరీక్షల సందర్భంగా డీఈఓ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల రోజుపరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయడం జరుగుతుందని, సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం అమలు చేయనున్నట్లు చెప్పారు, తహశీల్దార్లు, మున్సిపల్ అధికారులు కలిసి పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేయాలన్నారు.సీఎస్, డీవోలకు అందించిన మాన్యువల్ ప్రకారం విధులు నిర్వర్తించాలని అన్నారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించడమే అందరి బాధ్యత అని కలెక్టర్ చెప్పారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి జడ్పీ సీఈవో శ్రీనివాసరావు,ఉన్నారు.

## నానక్ రామ్ గూడ్‌లో ప్రముఖ బంగారం రిటైల్ బ్రాండ్ మలబార్ గోల్డ్ & డైమండ్స్

షోరూమ్‌ను టీపిసిసి అధ్యక్షులు ,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25 ( లోకల్ గైడ్ ప్రతినిధి)నానక్ రామ్ గూడ్‌లో ప్రముఖ బంగారం రిటైల్ బ్రాండ్ మలబార్ గోల్డ్ & డైమండ్స్ షోరూమ్‌ను టీపిసిసి అధ్యక్షులు ,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. మలబార్ గోల్డ్ &




డైమండ్స్ 1993లో ఎంపీ అహమ్మద్ చేత స్థాపించబడిన ప్రపంచ ప్రసిద్ధ భారతీయ ఆభరణాల రిటైల్ బ్రాండ్, ఇది 11 దేశాలలో 330+ షోరూమ్‌లను కలిగి ఉంది. స్వచ్ఛత, నాణ్యతకు హామీ ఇస్తూ, ఆధునిక డిజైన్లు మరియు పారదర్శకమైన ధరలతో (16%-26% మేకింగ్ ఛార్జీలు) బంగారు, వజ్రాల ఆభరణాలను విక్రయిస్తుంది. ఇది మలబార్ గ్రూప్ యొక్క ప్రధాన సంస్థ, మరియు విశ్వసనీయతకు ప్రసిద్ధి చెందిందిఅని మలబార్ గోల్డ్ డైమండ్స్ నానిత అండ్ హామీవీఐఎస్ హాల్‌మార్క్ బంగారం, ఐజిఐ సర్టిఫైడ్ వజ్రాలు మరియు వాపసు/మార్పిడి విధానాలను అందిస్తుంది.వైవిధ్యమైన డిజైన్ సాంప్రదాయ నుండి ఆధునిక డిజైన్ల వరకు విస్తృతమైన ఎంపికలు అందుబాటులో ఉన్నాయి.షోరూమ్‌లలో వీల్ చైర్ యాక్సెస్, పార్కింగ్, మరియు స్నేహపూర్వక సిబ్బంది ఉంటారు. డిజిటల్ ఎండ్ ఆన్లైన్ ఆన్‌లైన్ షాపింగ్, హోమ్ డెలివరీ, మరియు వివిధ చెల్లింపు పద్ధతులు, గూగుల్ పే క్రెడిట్ కార్డులు) అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ యాజమాన్యానికి మహేష్ గౌడ్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతంగా చేశారు మలబార్ గోల్డ్ ఎండి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు మలబార్ గోల్డ్ ను సందర్శించి ఇక్కడున్న ఆఫర్లను తగ్గట్టుగా కొనుగోలు చేసుకోవాలని తెలియజేశారు.మలబార్ గోల్డ్ & డైమండ్స్ సాధారణంగా ఉదయం 11 నుండి రాత్రి 9 వరకు తెరిచి ఉంటుంది.

## ఎన్.ఎం.ఎం.ఎస్ ఫలితాలలో సత్తా చాటిన మాటూరు చిన్నారులు వేముల నరసింహారావు పూల జశ్వంత్..




మధిర, ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థులకు గత నవంబర్ లో నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ ప్రతిభా పరీక్ష నందు మాటూరు ఉన్నత పాఠశాలకు చెందిన వేముల నరసింహారావు,పూల జస్వంత్ లు ఉపకార వేతనాలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి తెలిపారు.ప్రొవిజినల్ గా ఎంపికైన విద్యార్థులు తదుపరి సెలక్షన్లో కూడా ఉన్నట్లయితే ప్రతి సంవత్సరం 12వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అందుతాయని తెలిపారు. 8వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రత్యేక శిక్షణ అందిస్తూ ఎన్.ఎం.ఎం.ఎస్ ఉపకార వేతనాలకు ఎంపిక అయ్యేలా కృషి చేస్తున్న పాఠశాల గణిత ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని చౌడవరపు సునీతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు..

## యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పునరావాస పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 .(లోకల్ గైడ్).యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు సంబంధించిన పెండింగ్ భూ సేకరణ , పునరావాస పనులను త్వరితగతన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూసేకరణ పునరావాసం పై నిర్వహించిన సమావేశంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వల్ల భూములు కోల్పోయిన బాధితులకు ఇంకా ఇవ్వవలసిన నష్టపరిహారం, పునరావాస ప్రయోజనాలు ఆలస్యం లేకుండా వెంటనే అందించాలన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిహారం చెల్లింపులు కూడా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు.భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, ఆర్&ఆర్ కాలనీలో మౌలిక వసతులు రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ పూర్తి స్థాయిలో కల్పించాలని చెప్పారు.ప్రాజెక్ట్ పనులు వేగవంతం కావాలంటే భూ సేకరణ, పునరావాస ప్రక్రియ సమర్థవంతంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు.బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన అన్ని బెనిఫిట్స్ సమయానికి అందేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఈ. ఈ . జయరాం రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణకు జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 25. (లోకల్ గైడ్) డ్రగ్స్ నివారణకు జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.బుధవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన "మత్తు పదార్థాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ" సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలను వినియోగించి జీవితం పాడు చేసుకోకుండా అన్ని శాఖల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా పాఠశాలలు, హాస్టల్ల వద్ద మత్తుపదార్థాలు అమ్మకుండా చూడాలని, తల్లిదండ్రులు, టీచర్ల సమావేశంలో అవగాహన కల్పించాలని, పాఠశాలలు, హాస్టళ్ల బయట షాపులలో మత్తుపదార్థాలు అమ్మకుండా చూడాలని, ఈ విషయంలో సరైన విధంగా కౌన్సిలింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల హాస్టల్ అధికారులు వారి పరిధిలోని అన్ని పాఠశాలలు సందర్శించి విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్ల వద్ద మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించే ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ బార్డర్ చెక్ పోస్టులు ఉన్నప్పటికీ నెట్ వర్క్ ఫెసిలిటీని పెంచుకొని జిల్లాలో గాంజా వంటివి ఉత్పత్తి , రవాణా లేకుండా చేయాలని, ఈ అంశంపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో మాదకద్రవ్యాల డి- అడిక్షన్ సెంటర్ ను 15 రోజుల్లో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నశా ముక్త్ భారత్ కింద అవగాహన కార్యక్రమాలు పెంచాలని, ఎన్జీవోల సహకారంతో మత్తుమందులు తీసుకునే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని, మున్సిపాలిటీలలో డిజిటల్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయం ,సహకారంతో విద్యార్థులు, పాఠశాలలు, విద్యాసంస్థల పరిసరాలపై గట్టి నిఘా ఉంచి డ్రగ్స్ మహమ్మారిని జిల్లా నుండి తరిమికొట్టాలని, మానస పోర్టల్ పై విస్తృత ప్రచారం కల్పించాలని పిలుపునిచ్చారు .జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో మత్తుపదార్థాల నియంత్రణలో భాగంగా దాడులు నిర్వహించడమే కాకుండా, మత్తుపదార్థాలు వినియోగించే వారికి కౌన్సిలింగ్ చేయడం, కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. 2024లో 400 మందికి,2025లో 450 మందికి కౌన్సిలింగ్ నిర్వహించామని, చిట్యాల లో ఉన్న డ్రగ్ డి- ఎడిక్షన్ సెంటర్ సరిపోనందున జిల్లా కేంద్రంలో మరో డ్రగ్ డి- అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గాంజా సాగు లేనప్పటికీ ఇతర ప్రాంతాల నుండి మత్తు పదార్థాలు వచ్చేవని,ఇటీవల అవి కూడా తగ్గిపోయాయని తెలిపారు. విద్యాశాఖ తరపున అన్ని పాఠశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా ఈ- సిగరెట్స్ వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ,వీటిపై పెద్ద ఎత్తున అవగాహన తీసుకురావాలని, టీచర్లు, తల్లిదండ్రుల సమావేశాల్లో ఈ- సిగరెట్స్ పై చర్చించాలని తెలిపారు. కొన్ని మందుల దుకాణాలలో మత్తుమందుల ట్యాబ్లెట్స్ వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ,ఈ విషయం తమ దృష్టికి తీసుకువస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ,బీసీ సంక్షేమ శాఖల అధికారులు, ఎక్సైజ్ ,మెడికల్ అండ్ హెల్త్, జిల్లా సంక్షేమ, విద్య, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ... బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల జిల్లా, ఫిబ్రవరి 25ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా బుధవారం జగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్ (బాలుర) జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.పరీక్ష గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్ర పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు విషయాన్ని అధికారులు పాటించాలని సూచించారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని కోరారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో ఒకే విధమైన ప్రమాణాలు పాటించాలని తెలిపారు.వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో డిఐఈవో నారాయణ, తహసీల్దార్ రామ్మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## జవహర్ నవోదయ విద్యాలయం కొరకు స్థల పరిశీలన..

జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత..



జగిత్యాల జిల్లా, ఫిబ్రవరి 25, :జగిత్యాల జిల్లా కోరుట్లలో ప్రతిపాదించిన జవహర్ నవోదయ విద్యాలయ కొరకు బుధవారం స్థలం పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యాలయం నిర్మాణానికి అనుకూలంగా గుర్తించిన స్థలాన్ని సవివరంగా పరిశీలించారు. భూమి విస్తీర్ణం, సరిహద్దులు, రహదారులు, మౌలిక సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించే విధంగా స్థలం ఎంపిక కావాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి ఎలాంటి వివాదాలు లేకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. తాగునీరు, విద్యుత్, రహదారి సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుతో ప్రాంతీయ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ప్రక్రియలు పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ చైతన్య, డిప్యూటీ తహసీల్దార్ ఫరూక్, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల ఆక్రమించిన 6 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం లోకాయుక్త కీలక ఆదేశాలు

హిందూపురం ఫిబ్రవరి 25 పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ అయిన ఎస్.డి.జి.ఎస్ పరిధిలో జరిగిన భూ ఆక్రమణలపై ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీకాంతపురం గ్రామంలోని సుమారు 6.01 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించారన్న ఆరోపణలపై సుదీర్ఘ విచారణ జరిపిన లోకాయుక్త, ఆ భూమిని తక్షణమే పరిరక్షించాలని రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించింది.

### కేసు వివరాల్లోకి వెళ్తే..

పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త నాయక్,ఎస్.డి.జి.ఎస్ కళాశాల ప్రాంగణంలో భారీ ఎత్తున ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని 2023లో లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై (నెం:987/2023/దీ1) గత రెండేళ్లుగా విచారణ కొనసాగింది. రెవెన్యూ రికార్డులను పరిశీలించిన అధికారులు, సదరు 6.01 ఎకరాల విస్తీర్ణం పూర్తిగా ప్రభుత్వ భూమి అని, అది ప్రస్తుతం కాలేజీ ఆధీనంలో ఉన్నట్లు

### ధృవీకరించారు.అధికారులకు కఠిన ఆదేశాలు:

లోకాయుక్త ఇచ్చిన తుది ఆదేశాల మేరకు, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి తాజాగా కీలక ఉత్తర్వులు వెలువడ్డాయి. జిల్లా రెవెన్యూ అధికారి జి. సూర్యనారాయణ రెడ్డి, పెనుకొండ ఆర్డీవో,పురం తహసీల్దార్ మరియు మున్సిపల్ కమిషనర్‌లకు ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. లోకాయుక్త ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఆక్రమణకు గురైన భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని, ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.వేగవంతం కానున్న చర్యలు:చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ వివాదం లోకాయుక్త జోక్యంతో ఒక కొలిక్కి వచ్చింది. లోకాయుక్త ఆదేశించిన విధంగా తక్షణమే చర్యలు చేపట్టి, ఆ నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా యంత్రాంగం కింది స్థాయి అధికారులను ఆదేశించింది. విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుండి కాపాడటంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

## ఆర్టీసీ కాలనీ ఆంజనేయ స్వామి ఆలయానికి నూతన షెడ్డు భూమి పూజ నిర్వహించిన బిఆర్ఎస్ నేత వాలా హరీష్ రావు





రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 25(శేరిలింగంపల్లి మదినగూడ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం నూతన షెడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాలా హరీష్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, భక్తుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని షెడ్డు నిర్మాణానికి అయ్యే మొత్తం వ్యయాన్ని తానే భరిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే పనులు పూర్తి చేసి ఆలయ కమిటీకి అప్పగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఆర్టీసీ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు..

# రోడ్ల నిర్మాణంపై గత పాలకుల నిర్లక్ష్యం.. 43 వేల ప్రాణాలు బలిగొంది : ప్రత్తిపాటి

గుంటూరు జిల్లా అమరావతి/గత ప్రభుత్వంలో ఐదేళ్లలో 1,15,000 రోడ్డు ప్రమాదాలు జరిగాయి.రోడ్ల అభివృద్ధికి గతపాలకులు మొక్కుబడిగా రూ.10కోట్లు కేటాయించారు. అమరావతి అనంతపురం ఎక్స్ ప్రెస్ వేసహా రాష్ట్రంలోని ప్రధాన రోడ్లను గాలికి వదిలేశారు.కూటమిప్రభుత్వం వచ్చిన 9 నెలల్లోనే రాష్ట్రంలోని రోడ్లను గుంతలరహితంగా మార్చింది. తాజా బడ్జెట్లో రోడ్ల అభివృద్ధికి రూ.9,900 కోట్లు కేటాయించి.. ప్రజాభద్రతకు అత్యధిక ప్రాధాన్యమిచ్చింది.చిలకలూరిపేట–నరసరావుపేట రోడ్డు విస్తరణ చేపట్టాలి.ఎన్ హెచ్ 16 బైపాస్ మొత్తం పూర్తయితేనే ప్రజల సమస్యలు తీరతాయి.జాతీయ రహదారి 167 ఏ నిర్మాణ టెండర్లు పిలిచారు.. పనులు ప్రారంభించలేదు..శాసనసభలో మాజీమంత్రి ప్రత్తిపాటి..గత పాలకులు గుంతలమయంగా మార్చిన రాష్ట్ర రోడ్లను కూటమిప్రభుత్వం కేవలం 9 నెలల్లోనే గుంతలరహితంగా తీర్చిదిద్దిందని, తాజా బడ్జెట్ లో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.9,900 కోట్లు కేటాయించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారుబుధవారం అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్ & బీ రోడ్ల దుస్థితి ప్రజల కష్టాలు అనే అంశంపై ప్రత్తిపాటి మాట్లాడారు. గత ప్రభుత్వపాలనలో ఐదేళ్లలో 1,15,000 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, 43వేల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, ఇంత ప్రాణనష్టం జరిగినా నాటి పాలకులు రహదారుల నిర్మాణానికి కేవలం రూ.10 కోట్లే కేటాయించి చేతులు దులుపుకున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6,534 కిలోమీటర్ల మేర కొత్త రహదారుల నిర్మాణానికి ఏఐఐబీతో చేసుకున్న ఒప్పందాన్ని కూడా జగన్ రద్దు చేశారని చెప్పారు. అమరావతి అనంతపురం ఎక్స్ ప్రెస్ వే, అమరావతి రింగ్ రోడ్ నిర్మాణం సహా రాష్ట్రంలో దెబ్బతిన్న 30 వేల కిలోమీటర్ల రహదారుల దుస్థితికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కూటమి ప్రభుత్వం వచ్చాకే రోడ్లకు మహర్దశ..

కూటమిప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలోని రోడ్లకు మహర్దశ వచ్చిందని, చంద్రబాబు నాయకత్వంలో రోడ్లు బాగా నిర్మిస్తారని ప్రజల్లో నానుడి ఉందని, ఈ పరిస్థితుల్లో నిధుల కొరత ఉన్నా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. చంద్రబాబు కృషితో రాష్ట్రంలో రూ.70వేల కోట్లకు పైగా హైవేపనులు జరుగుతున్నాయన్నారు. బడ్జెట్ లో కేటాయింపులు చూస్తే రాష్ట్రంలో ఎక్కడా గుంతలనేవి లేకుండా రోడ్లు ప్రజలకు అందుబాటులోకి వస్తాయనే నమ్మకం ఏర్పడుతోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రధాన మార్గాలైన రోడ్ల నిర్మాణంపై కూటమిప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు.



### అధిక లోడు వాహనాలు తిరిగే రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక డీపీఆర్ లు

భారీ బరువులు ఉన్న వాహనాలు తిరిగే మార్గాల్లోనే ఎక్కువగా రోడ్లు దెబ్బతింటున్నాయని, అధిక లోడు వల్ల కొత్త రోడ్లు వెంటనే పాడైపోతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. అందువల్ల అటువంటి వాహనాలు తిరిగే రోడ్లు రెట్టింపు నాణ్యతతో, అధిక లోడును తట్టుకునేలా నిర్మించాలని ప్రత్తిపాటి సూచించారు. ఆ విధమైన రోడ్ల నిర్మాణ వ్యాల్యుయేషన్ ను కూడా పెంచాలన్నారు. ఆ విధమైన రోడ్లను ప్రత్యేక కేటగిరీగా విభజించి, వాటి నిర్మాణానికి ప్రత్యేక డీపీ ఆర్ లు తయారుచేస్తే బాగుంటుందని ప్రత్తిపాటి అభిప్రాటపడ్డారు. ఈ సమస్యపై రహదారులు భవనాల శాఖ మంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.

### ఎన్ హెచ్ 167ఏ టెండర్లు పిలిచారు.. పనులు ప్రారంభం కాలేదు

చిలకలూరిపేట నియోజకవర్గంలో పలు ప్రధాన రోడ్లను విస్తరించాల్సి ఉందని, పెరిగిన ట్రాఫిక్ సమస్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజల ప్రాణాల భద్రతకు ప్రాధాన్యమివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, తనపై ఉందన్నారు. చిలకలూరిపేట నరసరావుపేట రోడ్లు విస్తరణ చేపట్టాలని, ఎత్తుకూడా పెంచాలని సూచించారు. ఎన్.హెచ్ 167 ఏ నిర్మాణానికి టెండర్లు పిలిచి ఇంకా పనులు ప్రారంభించలేదని, భూసేకరణకు సంబంధించిన పరిహారం ఇంకా అందలేదని, సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ప్రత్తిపాటి సభాముఖంగా ప్రభుత్వాన్ని కోరారు.

### చౌడవరం కొండవీడు రోడ్డుకు ముఖ్యమంత్రి కూడా సుముఖత వ్యక్తంచేశారు

2019 ఫిబ్రవరిలో నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు చౌడవరం (ఎన్ హెచ్-16) నుంచి ప్రఖ్యాత పర్యాటక కేంద్రం కొండవీడు కోటకు 5 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు కోట ఘాట్ రోడ్డును అనుసంధానించే ఈ రోడ్డు నిర్మాణం యొక్క ఆవశ్యకతను గుర్తించి ప్రభుత్వం వెంటనే దీన్ని పూర్తిచేయాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్డు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఆయన కూడా సుముఖత వ్యక్తం చేశారని ప్రత్తిపాటి తెలిపారు. అలానే నియోజకవర్గంలోని సింగిల్ లైన్ రోడ్లను డబుల్ లైన్లుగా మార్చాలన్నారు. చిలకలూరిపేట కోటప్పకొండ (వయా నరసరావుపేట) మార్గంలో అధిక ట్రాఫిక్ ఉంటోందని, ముఖ్యంగా శివరాత్రి తిరునాళ్ల సందర్భంలో ఊహించన విధంగా ప్రజల తాకిడి ఉంటుందని, ఈ నేపథ్యంలో ఈ రోడ్డు విస్తరణపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలన్నారు. ఓగేరు నుంచి గణపవరం బ్రిడ్జి వరకు వాగుపై రెండువైపులా నిర్మించాల్సిన డ్రెయిన్ల నిర్మాణం కూడా పెండింగ్ లో ఉందని ప్రత్తిపాటి సభద్వారా ప్రభుత్వానికి తెలియచేశారు. చిలకలూరిపేట వేలూరు మధ్య వరద తాకిడితో అధిక ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తిచేయాలన్నారు.

### ఎన్ హెచ్ 16 బైపాస్.. మొత్తం పూర్తయితేనే సమస్యలు తీరతాయి..

2014–19లో కేటాయించబడిన ఎన్ హెచ్ 16 జాతీయ రహదారి బైపాస్ నిర్మాణం పూర్తైందికానీ.. అనుబంధంగా ఉన్న సర్వీస్ రోడ్లు, అండర్ పాసులు పూర్తి చేయాల్సి ఉందని ప్రత్తిపాటి తెలిపారు. భారత్ మాల పరియోజన కింద హైబ్రీడ్ యాన్యుటీ మోడ్ లో చేపట్టిన ఎన్.హెచ్ 16 బైపాస్ యొక్క నిర్మాణాన్ని సంపూర్ణం చేయాలని, అప్పుడే ప్రజల సమస్యలు తీరతాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. బైపాస్ నిర్మాణంలోని లోపాల వల్ల పట్టణంలోని కొన్ని ప్రాంతాలు నీటమునుగుతున్నాయన్నారు. అన్నింటికంటే ముందు జాతీయ రహదారి విస్తరణకు భూములిచ్చిన రైతులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని ప్రత్తిపాటి సభద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## గుడిపాడు శ్రీ మోక్ష వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ పూజల్లో పాల్గొన్న

--- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల దంపతులు



భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 9వ డివిజన్ గుడిపాడులోలి నూతనంగా పునర్నిర్మాణం జరిగిన శ్రీదేవి, గోదాదేవి సమేత శ్రీ మోక్ష వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ 5వ రోజు పూజలులి ఘనంగా నిర్వహించారు. బుధవారం పూజారి సింహాద్రి కందాల ఆనందకుమారాచార్యులులి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక హోమ పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులులి పాల్గొన్నారు. అనంతరం దేవాలయం విశిష్టతలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లిడిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత, 9వ డివిజన్ కార్పొరేటర్ చరపా శాంత, కార్పొరేటర్లు పైడిపల్లి జయలక్ష్మి, దంతేబోయిన నరేష్, ధర్మసోత్ నరేష్, కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న గౌడ్, ఎస్ వీ అర్ కే ఆచార్యులు, డాక్టర్ యుగంధర్ రెడ్డి, కొత్తా వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, వాసుమల్ల సుందర్ రావు, కందుకూరి రాము, దారా చిరంజీవి, కె మహీధర్, సందుపట్ల శ్రీనివాస రెడ్డి, రేనాటి శ్రీనివాసరావు, సందు ప్రభాకర్, మాలోత్ కోటి నాయక్, చరపా పాపారావు, రాములు నాయక్, బ్యాంకు చారి, డిష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## డయోరియా పై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు

ఎమ్మెల్సీ అరుణ్ కుమార్




విజయవాడ, ఫిబ్రవరి 25,సనమండలి లో బుధవారం నాడు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో డయేరియా తో చనిపోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది.డయేరియా పై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు. గతంలో జగ్గయ్యపేట, తురకపాలెం, విజయవాడ, ఇప్పుడు శ్రీకాకుళంలో డయేరియా విజృంభిస్తుంది .తురకపాలెంలో ప్రజలు ఈ నీళ్లు తాగలేమని చెప్పినా ప్రభుత్వం పట్టించుకోలేదు.డయేరియా కట్టడికి ఈ ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో సమాధానం చెప్పాలి.కూటమి ప్రభుత్వం కనీసం వాటర్ ట్యాంకుల నిర్వహణ కూడా సరిగా చేయడం లేదు .ప్రజల ప్రాణాలు పోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.అధికారులు ఆదేశించాం. చర్యలు తీసుకుంటున్నాం" అంటూ ప్రభుత్వం సమాధానాలు చెప్తూ ప్రజల ప్రాణాలను గాలికివదిలేసారని ఆగ్రహం చేశారు.

# ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి తెలుగుదేశం పార్టీ విస్తరణే లక్ష్యం



విజయవాడ, ఫిబ్రవరి 25ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి తెలుగుదేశం పార్టీ విస్తరణే మా ప్రధాన లక్ష్యం" అని ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ స్పష్టం చేశారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గొల్లపూడిలో నిర్మాణం చేయనున్న ఎన్టీఆర్ జిల్లా నూతన టీడీపీ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని బుధవారం ఉదయం ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టి బాబు ఇతర టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు.త్వరలో శుభముహూర్తంలో భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. స్థలాన్ని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, భవన రూపకల్పన, విభాగాల వారీ కార్యాలయ గదులు, సమావేశ మందిరం, మీడియా సెంటర్, శిక్షణ హాల్, డిజిటల్ కమ్యూనికేషన్ విభాగం, కార్యకర్తల కోసం ప్రత్యేక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆధునిక సాంకేతిక వసతులతో, పారదర్శకతకు ప్రతీకగా నిలిచే విధంగా కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం కేవలం భవనం మాత్రమే కాకుండాపార్టీ కార్యకలాపాలకు శక్తివంతమైన కేంద్రంగా, కార్యకర్తలకు మార్గదర్శక వేదికగా, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయ కేంద్రముగా నిలిచేల నిర్మాణం చేస్తామన్నారు. టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ నాయకత్వంలో జిల్లా పార్టీ మరింత ప్రతిష్టను సంపాదిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జెడ్పీ చైర్మన్‌గా పనిచేసిన అనుభవం, పరిపాలనా దక్షత, ప్రజలతో ఉన్న అనుబంధం ఆమెకు బలమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమస్యలపై స్పష్టమైన అవగాహనతో, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లే నాయకత్వ లక్షణాలు ఆమెకు ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో సభ్యత్వ విస్తరణ, యువతకు బాధ్యతల అప్పగింత, మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతం చేయడం, సోషల్ మీడియా మరియు డిజిటల్ వేదికల ద్వారా ప్రజలతో నిరంతర సంబంధాలు పెంపొందించడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం జిల్లా నడిబొడ్డున కార్యాలయం ఉండటం వల్ల అన్ని నియోజకవర్గాల ప్రజలకు, నాయకులకు సులభంగా చేరుకునే అవకాశముంటుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షణ, ప్రజల అభిప్రాయాల సేకరణ, సమస్యలపై సమర్థవంతమైన స్పందనకు ఈ కార్యాలయం కేంద్రబిందువుగా పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గొల్లపూడి టిడిపి ప్రెసిడెంట్ నూతలపాటి నారద, రాష్ట్ర వాణిజ్య ఉపాధ్యక్షుడు గూడపాటి పద్మశేఖర్ , విజయవాడ మార్కెట్ చైర్మన్ నర్రా వాసు , ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీను నాయక్, , టిడిపి నాయకులు బొర్రా తిరుపతిరావు టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ లతో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## కే టీ ఆర్ పర్యటను విజయవంతం చేయండి -లకావత్ లక్ష్మణ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 25 : సింగరేణి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ దిశ కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్ మాట్లాడుతూ డిసెంబర్ 26 గురువారం ఖమ్మం జిల్లాకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కె టీ ఆర్ ) విచ్చేస్తున్నారు.ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుండి ఖమ్మం కు బయలుదేరుతారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం అర్బన్ మండలం వెలుగు మట్లలోని భూదాస్ భూముల్లో గుడిసెల కూల్చివేత బాధితులను స్వయంగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పరామర్శించడం జరుగుతుంది.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతారు అనీ సింగరేణి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరినాడు.

## జాతీయ రహదారులపై ప్రమాద స్థలాలను గుర్తించి తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.



లోకల్ గైడ్ :జిల్లా గుండా వెళ్లే జాతీయ రహదారులపై తరచుగా ప్రమాదలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, ప్రమాదాలు తగ్గించే చర్యలను వెంటనే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు .మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన నెలవారీ రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎస్పీ డి. జానకి సమక్షంలో రోడ్డు భద్రతకు సంబంధించిన వివిధ అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా గుండా వెళ్లే జాతీయ రహదారులపై వివిధ జంక్షన్ల వద్ద మొత్తం 28 బ్లాక్ స్పాట్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ ప్రమాద ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్లు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అలాగే రహదారి మలుపులు, ఫ్లైఓవర్ నిర్మాణాలు వంటి పనులు చేపట్టే ముందు పోలీస్ శాఖకు ముందస్తు సమాచారం ఇవ్వాలని జాతీయ రహదారి ఇంజినీరింగ్ అధికారులను సూచించారు. తద్వారా ట్రాఫిక్‌ను సక్రమంగా మళ్లించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు.అపఘాతాలు సంభవించినప్పుడు బాధితులకు తక్షణ వైద్యం అందించేందుకు జాతీయ రహదారులపై తగిన సంఖ్యలో అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.ప్రమాదాలను నివారించేందుకు పోలీస్, ఆర్ & బి, మున్సిపల్ మరియు జాతీయ రహదారి అధికారులతో సమన్వయం చేసుకుని ప్రమాదకర జంక్షన్ల వద్ద సీసీ కెమెరాలు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డి. జానకి, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామానుజుల రెడ్డి, ఆర్ & బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంధ్య, జాతీయ రహదారి రోడ్ సేఫ్టీ ఇన్‌చార్జ్ రఘునందన్ గౌడ్, జాతీయ రహదారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నూతన కౌన్సిలర్ పదవి బాధ్యతలు చేపట్టిన మేరుపాటి గోవర్ధన్ రెడ్డి





మేడ్చల్ జిల్లా, మూడు చింతలపల్లి: లోకల్ గైడ్ :మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ మేరుపాటి గోవర్ధన్ రెడ్డి పదవీ బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మూడు చింతలపల్లి మున్సిపల్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం పాల్గొన్నారు. 9వ వార్డు కౌన్సిలర్ పెద్దిరెడ్డి శ్రీలత వెంకటరెడ్డి, వార్డు శాఖ అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాగరాజు, సురేందర్, శ్రీధర్ రెడ్డి, గణేష్ గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డులోని ఏ సమస్య అయినా నా దృష్టికి వస్తే ఖచ్చితంగా పరిష్కరించే విధంగా పనిచేస్తానని పార్టీలకు అతీతంగా సేవ చేయడానికి వచ్చిన అవకాశం గా భావిస్తున్నాను. తొందర్లోనే ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలు ప్రారంభమవుతాయని వార్డులోని ప్రతి ఒక్కరికి 24 గంటలు అందుబాటులో ఉంటానని ఇంటి సభ్యుడు లాగా భావించి ప్రతి సమస్య నాకు తెలుపగలరని ఈ అవకాశం ఇచ్చిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం





మేడ్చల్ జిల్లా, మూడు చింతలపల్లి : లోకల్ గైడ్ :మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధి నారాయణపూర్ లో తాటిచెట్టి నాగరాణి రమేష్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మున్సిపల్ కౌన్సిలర్లు ముద్దం పాపిరెడ్డి, దోసకాయల లత వెంకటేశం, పెద్దిరెడ్డి శ్రీ లత వెంకటరెడ్డి, రాజ గళ్ళ లత భూపాల్, పులి ప్రభాకర్ ముదిరాజ్ హాజరయ్యారు. వీరితో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామచంద్రయ్య, నాగమల్లి, గుర్రం బసవరెడ్డి, రత్నాల మహేష్, జీవనాదం, అఖిల్ రెడ్డి, బండి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ అధ్యక్షులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్ధిదారుల తరపున ధన్యవాదములు తెలుపుతూ, కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డు అభివృద్ధి దిశగా పనిచేస్తామని తెలియజేశారు.

## నేతల మధ్య పరస్పర ఆరోపణలు

- నగరంలో వేడెక్కిన రాజకీయం.

- అభివృద్ధి అంటే మాదేనంటూ ఒకరిపై ఒకరు విమర్శలు.






లోకల్ గైడ్/తాండూర్: నగరంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు ఉద్రిక్తంగా మారుతుంది. అభివృద్ధి పనులు, నిధుల వినియోగం మరియు హామీల అమలు విషయాలపై అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు. ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ వివాదం మరింత ముదిరింది. అధికార కాంగ్రెస్ వర్గానికి చెందిన నేతలు, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యర్థి పార్టీ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పైన పెరుగుతున్న ఆదరణ చూసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పై బురద జల్లుతున్నారని, ఓటమిని జీర్ణించుకోలేకనే ఎమ్మెల్యే పై దుష్ప్రచా రాలు చేస్తున్నారని అంటుంటే... అభివృద్ధి పేరుతో నిధుల దుర్వినియోగం జరిగిందని, పారదర్శకత లోపించిందని, తాండూరు నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని ఎమ్మెల్యే, వారి అనుచరులపై బిఆర్ఎస్ వర్గం ఆరోపిస్తున్నారు. దీనికి మరో వర్గం నేతలు ఈ ఆరోపణలను ఖండిస్తూ, అవి రాజకీయ ప్రయోజనాల కోసం చేసిన నిరాధార వ్యాఖ్యలేనని మాట్లాడుకుంటున్నారు.ఇద్దరు నేతలు మీడియా సమావేశాల్లో పరస్పరం విమర్శలు గుప్పించడంతో పరిస్థితి వేడెక్కింది. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన వేదిక ఆరోపణల వేదికగా మారిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామాలతో స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రజలు మాత్రం అభివృద్ధి, సమస్యల పరిష్కారం వంటి అంశాలపై స్పష్టత కోరుతున్నారు. పరస్పర ఆరోపణలు తగ్గి, ప్రజాహితం కోసం ముందుకు సాగాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామ సమస్యలపై సర్పంచ్ ఫోకస్. - పలు వార్డులలో తిరిగి సమస్యలపై ఆరా.



లోకల్ గైడ్/తాండూర్: గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంపై పెద్దేముల్ మండల పరిధిలోని ఇందూర్ గ్రామ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్ ప్రత్యేక దృష్టి సారించారు.గ్రామంలో తాగునీరు, రహదారుల దుస్థితి, కాలువల శుభ్రత, వీధి దీపాలు వంటి సమస్యలపై వార్డు ప్రజలను ఆరా తీశారు. ఈ క్రమంలో గ్రామ ప్రజలను కలుపుకొని ఒకటి, రెండు వార్డులో పర్యటించి... మురుగు కాలువలు, రోడ్లు, తాగునీరు వంటి సమస్యలను గుర్తించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ...గ్రామంలో సమస్య ఏదైనా పరిష్కరించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే వేసవినీ దృష్టిలో పెట్టుకొని తాగునీటి కొరత నివారణకు తగు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. యువత, మహిళా సంఘాలతో కలిసి గ్రామ అభివృద్ధికి సహకారం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ ఫలితాలలో సత్తా చాటిన మధిర బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు...




మధిర, ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు గత నవంబర్ లో నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ ప్రతిభా పరీక్ష నందు మధిర పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన తేజస్విని, సమతా లోకేశ్వరి లు ఉపకార వేతనాలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్.హైమావతి తెలిపారు.పాఠశాల సమయంలోనే కాక అదనపు సమయంలో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి ఫలితాలు తీసుకొచ్చిన ఉపాధ్యాయ బృందానికి,ఉపకార వేతనానికి ఎంపికైన చిన్నారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు....

## పేదోడి కళ్ళల్లో ఆనందమే లక్ష్యం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

దాన్ సింగ్ తండాలో సర్పంచ్ గబ్రు చౌహన్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

పాల్గొన్న మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ



లోకల్ గైడ్ కొత్తూరు.: ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలంలోని సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని దాన్ సింగ్ తండాలో సర్పంచ్ గబ్రు చౌహన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు.నూతన ఇంటి గృహప్రవేశానికి సర్పంచ్ గబ్రు చౌహన్ రూ.11,000/- ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసి రామ్ నాయక్,మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి,కుమారస్వామి గౌడ్,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్,మాజీ సర్పంచ్ రాజు,వార్డ్ సభ్యులు నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు, వార్డ్ సభ్యుడు శ్రీను నాయక్, జటావత్ రాజేష్ నాయక్, జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్,బుజ్జి శంకర్ నాయక్, మూడవత్ శాంతి శ్రీనివాస్, మేగావత్ నాగేష్ నాయక్, మెగావత్ పత్తి శ్రీను, తండావాసులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## జూబ్లీ హిల్స్‌లో గ్రాండ్ ఓపెనింగ్డ ప్రతి కస్టమర్‌కి 'వీఐపీ' ఫీల్ అందించే విఐసి సెలూన్ ప్రారంభం







కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్ ప్రతినిధి)హైదరాబాద్ నగరంలోని జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ 36లో ఉన్న ఎన్బీకే బిల్డింగ్ 6వ అంతస్తులో 'వి ఐ సి సెలూన్' ఘనంగా ప్రారంభమైంది. అందం, ఆత్మవిశ్వాసం, విశ్రాంతి, ఈ మూడింటినీ ఒకే చోట అందించే లక్ష్యంతో ప్రారంభమైన ఈ సెలూన్ లాంచ్ వేడుకలో అనేక మంది ప్రముఖులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు. సెలూన్ వ్యవస్థాపకులు భగత్ మరియు మాధురి బొల్లా ఈ సందర్భంగా తమ విజన్‌ను పంచుకున్నారు.ప్రతి కస్టమర్ మా దగ్గర వీఐపి భగత్ ఫౌండర్ భగత్ మాట్లాడుతూ, "ఈ విఐసి సెలూన్‌ను నేను నా భార్య మాధురితో కలిసి ప్రారంభించాం. ఇది ఆమె ఎన్నో సంవత్సరాల కల. సాధారణంగా చాలా సెలూన్లు ఒకే రకమైన సర్వీసులు, ఒకే తరహా అనుభవం అందిస్తుంటాయి. కానీ మేము కస్టమర్‌కు యూనిక్ సర్వీస్‌తో పాటు ప్రత్యేక అనుభవం ఇవ్వాలని భావించాం. మనకు రెస్టారెంట్లు ఉన్నా కూడా ప్రత్యేకమైన అంబియన్స్, సర్వీస్ అనుభవం కోసం కేఫేలకు వెళ్తాం. అదే స్ఫూర్తితో వి ఐ సి సెలూన్‌ను రూపొందించాం. మా దగ్గర ప్రశాంతమైన వాతావరణం, అంతర్జాతీయ స్థాయి సేవలు అందుబాటులో ఉంటాయి. నైపుణ్యం కలిగిన నిపుణుల చేత మా సేవలు క్యూసేట్ చేయబడ్డాయి."మా సెలూన్‌లోకి అడుగుపెట్టిన ప్రతి ఒక్కరూ వీఐపీలా ఫీల్ అవ్వాలి. అందుకే ప్రతి అంశంలోనూ ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. విఐసి అంటే ' వెరీ ఇంపార్టెంట్ కస్టమర్ ఇదే మా భావన. మా దగ్గర నుంచి వెళ్తున్న ప్రతి కస్టమర్ సంతృప్తిగా, రిలాక్స్‌గా, అందంతో నిండిన ఆనందంతో వెళ్లాలి. ఒకసారి వచ్చి మా సేవలు, అంబియన్స్ అనుభవిస్తే మీకే తెలుస్తుంది. ఇది మా మొదటి బ్రాంచ్. మీ అందరి సహకారంతో మరింతగా ఎదుగుతాం" అని తెలిపారు."""నా కల నేడు నిజమైంది" మాధురి బొల్లామ్యానేజింగ్ డైరెక్టర్ మరియు ఫౌండర్ మాధురి బొల్లా మాట్లాడుతూ, "మా వి ఐ సి సెలూన్ లాంచ్‌కు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మా లక్ష్యం ఒక్కటే, కస్టమర్ మా సెలూన్‌లో అడుగు పెట్టిన క్షణం నుంచి బయటికి వెళ్లే వరకు వీఐపీలా అనిపించాలి. మేమిచ్చే సేవల నాణ్యత వల్ల వారు తప్పకుండా మళ్లీ మా దగ్గరకు రావాలి. ఇది నా ఎన్నాళ్లనో కల. ఈ రోజు అది నిజమవుతున్న సందర్భంలో నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అందరూ వచ్చి మా వి ఐ సి సెలూన్‌కు మద్దతుగా నిలిచినందుకు ఎంతో ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.అందం అంటే కేవలం మెరుపు కాదుడ అనుభవం కూడా కావాలి అనే భావనతో ప్రారంభమైన వి ఐ సి సెలూన్, జూబ్లీ హిల్స్ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకునేలా ముందుకు సాగుతోంది.లలల

## 8వ వార్డులో కౌన్సిలర్ అన్నప్రాసన



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 8వార్డు శాంతిఖని బస్తీ అంగన్వాడీ కేంద్రంలో అంగన్ వాడి టీచర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డ్ కౌన్సిలర్ ఎండి నిజాముద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు అన్నప్రాసన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలోని విద్యను అభ్యసించే చిన్నారులకు పూర్తిస్థాయిలో పోషక ఆహారంతో పాటు మెరుగైన విద్యాబుద్ధులు అందిస్తున్నట్లు తెలిపారు.3సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క చిన్నారిని స్థానిక అంగన్వాడి సెంటర్లలో చేర్పించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్,స్థానిక మహిళలు కౌన్సిలర్ ను శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ ని కలిసిన వనపర్తి నూతన మున్సిపల్ ఛైర్మన్

వనపర్తి నూతన మున్సిపల్ ఛైర్మన్‌కు అభినందనలు తెలిపిన ఎస్పీ

ప్రజల కోసం కలిసికట్టుగా పనిచేయాలని ఎస్పీ సూచన



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 25 ( లోకల్ గ్రేడ్ )బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి మున్సిపల్ ఛైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ఎస్ ఎల్ ఎన్, మాదవి రమేష్ జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఎస్పీ నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ కి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పరిపాలన, పట్టణ అభివృద్ధి, ప్రజా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మహిళల రక్షణ, ప్రజలకు మెరుగైన సేవలందించి ప్రజా సమస్యల పరిష్కారం సమాజంలో విశ్వాసం, శాంతి, ప్రజల జీవన ప్రమాణాలు, భద్రత, క్రమశిక్షణ, చట్టపరమైన అవగాహన అన్నీ కలిసివచ్చినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజల అవసరాలు, భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పరిపాలన సాగించాలని ఎస్పీ అన్నారు.

## వాంకిడి మండలంలో బ్లాక్ స్పాట్స్ పరిశీలన.... రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి...

జిల్లా ఎస్పీ నితికా పంత్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల పరిధిలో ఇందాని,గణేష్ పూర్,సోనాపూర్,వాంకిడి,కమాన ఎక్స్ రోడ్ ల వద్ద బ్లాక్ స్పాట్స్ లను జిల్లా ఎస్పీ నితికా పంత్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జాతీయ రహదారుల అధికారులు,పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడారు.రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలు మరింత అప్రమత్తంగా వాహనాలు నడిపేలా అవసరమైన ప్రాంతాల్లో స్పష్టమైన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని,సోలార్ లైటింగ్స్ ఏర్పాటు చేయాలని,ప్రమాదాలకు అవకాశం ఉన్న చోట్ల రోడ్ బంప్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.రోడ్డు భద్రత సూచికలకు సంబంధించిన హెచ్చరిక బోర్డులు,స్పీడ్ లిమిట్ సూచనలు,రిఫ్లెక్టివ్ మార్కింగ్స్ వంటి అంశాలు సమర్థవంతంగా అమలు చేయడం వల్ల వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు.రోడ్డు మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు,ప్రజల్లో అవగాహన పెంపొందించడం అంతే ముఖ్యమని,పోలీస్ శాఖ,సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎస్పి వెంట ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్,వాంకిడి సిఐ సత్యనారాయణ,డిసిఆర్బి సిఐ శ్రీధర్,వాంకిడి ఎస్ఐ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి మరో రెండేళ్లు పదవీకాలం పొడిగింపు



హైదరాబాద్, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): రాష్ట్ర మీడియా రంగ అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ స్టేట్ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం మరో రెండేళ్ల పాటు పదవీ కాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటికే తన పదవీకాలంలో మీడియా రంగానికి సంబంధించి పలు శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సదస్సులు నిర్వహించడంలో శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. గ్రామీణ జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ మీడియా అవగాహన కార్యక్రమాలు, మీడియా నైతిక విలువల పరిరక్షణ వంటి అంశాలలో అకాడమీ చురుకుగా వ్యవహరించింది. పదవీకాల పొడిగింపుతో మీడియా రంగంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని జర్నలిస్టు వర్గాలు భావిస్తున్నాయి. రాష్ట్రంలో మీడియా ప్రమాణాలను మెరుగుపరచడం, యువ జర్నలిస్టులకు అవకాశాలు కల్పించడం వంటి లక్ష్యాల సాధనకు ఈ నిర్ణయం తోడ్పడనుంది. ప్రభుత్వ ఉత్తర్వులతో శ్రీనివాస్ రెడ్డి మరో రెండేళ్లు చైర్మన్‌గా కొనసాగనున్నారు.

## మిర్చి రైతులు మార్కెట్ యార్డ్ లలో ఉన్న సదుపాయాలను వినియోగించుకోవాలి ...

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ఖమ్మం, లోకల్ గైడ్ ::ఖమ్మం, ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిధిలో ఉన్న సదుపాయాలను మిర్చి రైతులు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లాలోని మిరప రైతులు మిరప పంటను ఖమ్మం, ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులకు అమ్మకానికి తీసుకొని వచ్చినప్పుడు పంట కొనుగోలు, అమ్మకం జరిగే వరకు మార్కెట్ కమిటీలో అందుబాటులో ఉన్న షెడ్లలో నిల్వ చేసుకోవచ్చని, అకాల వర్షాల వల్ల పంట నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రైతులు మిరప పంటను మార్కెట్ కమిటీలకు తీసుకువచ్చిన తర్వాత, పంట తడిసిపోకుండా రైతుల సౌలభ్యం కోసం మార్కెట్ యార్డులో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను ఉపయోగించుకోవాలని, మిరప రైతులు మిరప పంటను బయటి ప్రదేశాలలో అమ్మకుండా నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి విక్రయించాలని తెలిపారు.రైతుల సౌకర్యార్థం ప్రత్యేక సిబ్బందిని నియమించామని, ఖమ్మంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఉన్నతశ్రేణి కార్యదర్శి పి. ప్రవీణ్ కుమార్, 7330733375 (ఉదయం వేళల్లో), సహాయ కార్యదర్శి పి. వీరాంజనేయులు ఫోన్ నంబర్ 733073338 (రాత్రి వేళల్లో), ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో బి. రామారావు, సూపర్వైజర్, ఫోన్ నంబర్ 7330733408 నందు అందుబాటులో ఉంటారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు..

## సీట్ బెల్ట్ పోలీసుల కోసం కాదు

## మీ ప్రాణ రక్షణ కోసం :ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్




పెద్దపల్లి,ఫిబ్రవరి.25(లోకల్ గైడ్) రోడ్డు ప్రమాదాలను నిర్మూలించాలనే లక్ష్యంతో అరైవ్ అలైవ్ రెండో విడుత కార్యక్రమం లో భాగంగా వాహనదారులందరు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, తప్పని సరిగా సీటు బెల్ట్ ధరించాలని హెచ్చరించిన పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు..రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో పోలీస్ అధికారులు సిబ్బందితో విస్తృతంగా సీట్ బెల్ట్ వినియోగం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి, ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా సీట్ బెల్ట్ ధరించకపోవడం వలన ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని, తమ విలువైన ప్రాణాలను కోల్పోవడం జరిగిందని, కావున తమ విలువైన ప్రాణాలు కాపాడు కోవడానికిడ్రైవింగ్ సమయంలో సీట్ బెల్ట్ చాలా అవసరమని, ఫోర్ వీలర్స్ వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియజేస్తు అవగాహన కల్పించారు.

## అర్హత లేకున్న డాక్టర్ గా చలామణిలి కంటి వైద్యం చేస్తూ మోసం చేస్తున్న వ్యక్తి అరెస్టు



మిర్యాలగూడ ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్ తెలంగాణ ) ఆప్తమాలజిస్టుగా అర్హత లేకున్నా వేరొకరి పేరు మీద తానే డాక్టర్ అని చెప్పుకొని ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం చేస్తూ మోసం చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డాక్టర్స్ కాలనీలో బాలాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పక్కన గల కాజా లతిఫ్ ఉదిన్ కమర్షియల్ కాంప్లెక్స్ లో మహాలక్ష్మి కంటి హాస్పిటల్ ను ప్రారంభించి వచ్చిపోయే రోగులకు వైద్యం చేస్తూ నమ్మించాడు. తాను 2007 నుండి హైదరాబాదు నందు సరోజిని హాస్పిటల్ నందు డిప్లమా అప్తాలజస్ట్ అసిస్టెంట్ గా కోర్సు చదివానని చదువు అనంతరం హైదరాబాదులో గల ఐ క్లినిక్ నేత్రాలయ నందు అసిస్టెంట్గా ఐదు సంవత్సరాలు పనిచేశానని మిర్యాలగూడలోని హనుమాన్ ఐ క్లినిక్ నందు ఆరు సంవత్సరాల పని చేసినట్లు తెలిపాడు. తానే వైద్యం చేస్తూ ఎక్కువ డబ్బు సంపాదించాలన్న దురుద్దేశంతో జనాలను నమ్మించుటకు ఆస్పత్రి నందు స్పెషలిస్టు ఆప్తమాలజిస్టును కన్సల్టెంట్గా నియమించుకొని అతని పేరు మీద పేపర్ కరపత్రాలు ప్రింట్ చేయించి అతనే ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స చేస్తున్నట్లుగా నమ్మించాడు. కంటి చికిత్సలు చేస్తూ జూన్ నెలలో బైరెడ్డి పద్మ అనే మహిళ కుడి కన్ను పరీక్ష కోసం రాగ ఆ కన్నును పరిశీలించి సర్జరీ చేయాలని చెప్పడంతో అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి సర్జరీ చేశారు అనంతరం ఆమె కన్ను సరిగ్గా కనపడటం లేదని చెప్పగా తానే మందులు రాస్తున్నప్పటికీ ఫలితం లేకపోవడంతో మహిళా పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు దర్యాప్తు చేయగా తెలంగాణ కౌన్సిల్ సైతం విచారణ చేసి మిర్యాలగూడలో శ్రీ మహాలక్ష్మి కంటి హాస్పిటల్ శాలిని,యశస్వి,అన్నపూర్ణ,రా ఐ క్లినిక్ తనిఖీ చేసి ఆసుపత్రిలో పనిచేసేవారు ఆప్తమాలజిస్టులు కాదని వారికి ఆధునిక వైద్యం నేత్ర వైద్యం చేయటానికి ఎలాంటి అర్హతలు లేవని గుర్తించి కేసులు నమోదు చేశారన్నారు. ఈ కేసును చేదించిన వారిలో మిర్యాలగూడ వన్ టౌన్ టూ టౌన్ సిఐలు నాగభూషణ రావు,సోమ నరసయ్యలను ఎస్ఐ సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజారామ్ పోలీసులు వీరబాబు, నరసింహ, ప్రసాద్ లను డిఎస్పి రాజశేఖర్ రాజు అభినందించారు.డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఎవరైనా డాక్టర్లు వైద్యం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నట్లు గుర్తిస్తే నేరుగా సంబంధిత పోలీసులకు తెలియజేయాలని ఎలాంటి అర్హత లేని దొంగ డాక్టర్లు మిర్యాలగూడలో ఉండి వైద్యం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిని ప్రజలు గుర్తించి పోలీసులకు సమాచారం ఇయ్యాలని వారు అన్నారు.

## ఏఐఎఫ్‌బి పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా కొలిపాక శ్రీనివాస్ నియామకం



పెద్దపల్లి ఫిబ్రవరి 25 : (లోకల్ గైడ్)ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా కొలిపాక శ్రీనివాస్‌ను నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి ప్రకటించారు. ఈ నియామకం తక్షణ అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. మండల, పట్టణ, గ్రామ స్థాయి కమిటీలను సమన్వయం చేసి పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని శ్రీనివాస్‌కు సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఆందోళనలు, ప్రభుత్వ విధానాలపై స్పందన వంటి అంశాల్లో చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. సుభాష్ చంద్ర బోస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ జిల్లాలో సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు. యువత, మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజలను పార్టీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు. కొలిపాక శ్రీనివాస్ నాయకత్వంలో పెద్దపల్లి జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన.

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ ఫిబ్రవరి 25 (లోకల్ గైడ్ తెలంగాణ )వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్లి ఆకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతుండగా భోజనాలు బాగుండటం లేదని విద్యార్థులు తెలియజేయడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే మెస్ ఇంచార్జ్ వంట వారిని మార్చాలని ఫిర్యాదు చేయడం జరిగింది... విద్యార్థులు సంతోషంతో ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సందీప్ కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## మానవీయ విలువల్ని పెంపొందించేది సాహిత్యం

### -జిల్లా సెక్టోరియల్ అధికారులు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :భానూదయ సాహిత్య సంస్థ, మండల విద్యాశాఖ అశ్వారావుపేట వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శతాధిక బాల కవిసమ్మేళనం ఆద్యంతం అలరించింది. మానవీయ విలువలను పెంపొందించడమే కాకుండా సాహిత్యం చైతన్యాన్ని ప్రోది చేస్తుందని విద్యాశాఖ జిల్లా మానిటరింగ్ అధికారి అమృతలూరి నాగరాజశేఖర్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సైదులు అభిప్రాయపడ్డారు. స్థానిక సూర్య స్కూల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై మండల విద్యాధికారి పి.ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత జ్యోతిప్రకాశనం చేసి కవిసమ్మేళనాన్ని ప్రారంభించారు. విద్యార్థులలో దాగిన సృజనాత్మకతలను వెలికి తీసేందుకే ఈ కవి సమ్మేళనాన్ని నిర్వహించినట్లు యం.ఇ.ఓ ప్రసాదరావు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ ఎ.యం.ఓ నాగరాజశేఖర్ మాట్లాడుతూ అన్ని భాషలలోకెల్లా తెలుగు భాష అమృతం వలె ఉంటుందని ఆ భాషా నైపుణ్యాలను పెంపొందించడానికి విద్యార్థులలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో చిన్నతనం నుండే ఆంగ్లం వెంట పరుగులు పెట్టించడం సరికాదని మాతృభాషను కూడా నేర్పాలని కవిత్వంలో విద్యార్థులను తీర్చిదిద్దడం లో ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమని అన్నారు. సి.యం.ఒ సైదులు మాట్లాడుతూ విద్యార్థులను సాహిత్యం వైపు నడిపిస్తే మేధస్సు పెరుగుతుందని పద్యం, కవిత్వం వంటి వాటిలో తర్ఫీదునివ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కవిసమ్మేళనం 11 ఆవృతాలలో నిర్వహించగా 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ అంశాలపై తమ కవిత్వాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు పి.హరిత, షాహీనా బేగం, కొండలరావు, వీరేశ్వరరావు, సూర్యస్కూల్ ప్రిన్సిపాల్ పోతన రాంబాబు, డైరెక్టర్ జాహ్నవి, భానూదయ అధ్యక్షులు సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు పాల్గొనగా వివిధ ఆవృతాలకు అధ్యక్షులుగా ఫణికుమారి, సునీతాదేవి, రాంచంద్రరావు, నాగేశ్వరరావు, సునీతాదేవి, కృష్ణ, కమల వాహిని, రమాదేవి తదితరులు వ్యవహరించారు.

## సమ్మర్ ఏద్దాడినీ తట్టుకునేలా ముందస్తు చర్యలు

### -సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 25 : సింగరేణి మండలం పేరేపల్లి పంచాయతీ లోనీ ఎస్ సీ కాలనిలో మంచి నీటి కొరత ఉందాని కాలనీ వాసులు సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం కు తెలపడం తో వెంటనే స్పందించి నా సర్పంచ్ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకోని తనను నమ్మిన గ్రామ ప్రజలు ఎటువంటి ఇబ్బంది కలగా కుండా పాత పైపు లైన్ ను మారమ్మత్తు చేయించిన ప్రయోజనం ఉండదని ఫిబ్రవరి నెలలోనే భానుడి ప్రతాపం 33లీ సీ ఉష్ణోగ్రత్త లు నమోదు అవుతున్న నేపథ్యంలో లో గ్రామ పంచాయతీ ప్రజలు నీటి సమస్యలతో ఎటువంటి ఇబ్బంది జరగవద్దని ముందస్తు ఆలోచిపజేసి కొత్త పైపులైన్ కు శ్రీకారం చుట్టి గ్రామ ప్రజల మొఖంలో చిరునవ్వులను నిప్పిన వ్యక్తిగా సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం ప్రజల గుండెల్లో నిలుస్తూ గ్రామ పంచాయతీ నీ అభివృద్ధి పదంలో ఆదర్శ వంతంగా తీర్చిద్దిదాతంలో ముందుకు నడవా సాగుతున్నాడు. ఈ కార్యక్రమం లో 7 వ వార్డ్ సభ్యుడు దారావత్ లక్ష్మణ్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హక్కులను ఎమ్మెల్యే పరిరక్షిస్తున్నారు

ఇన్నేళ్ల చరిత్ర ఉన్న పెబ్బేరు సంత బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే అవంతరాలు..!!

ప్రజలకు మేలు చేసే ప్రయోజనాలు ఉండాలి గాని, అక్కస్సుతో ఎమ్మెల్యే పై నిరాధారణమైన మాటలు మానుకోవాలి

వ్యక్తిగత బేషాజలు మనసులో పెట్టుకొని మాజీ మంత్రి మాట్లాడడం సిగ్గుచేటు.

అసభ్య పదజాలంతో ఎమ్మెల్యేపై చౌకబార్ మాటలు మాట్లాడడం సరైంది కాదు...!!




వనపర్తి జిల్లా లోకల్ గ్రేడ్ ఫిబ్రవరి 25:విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ.ప్రజల హక్కులను పరిరక్షిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడిన మాటలు అన్నీ వెనక్కి తీసుకోవాలని, పెబ్బేరు సంత ప్రజలకు అంకితం చేసేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై నిరాధారణమైన మాటలు మానుకోవాలి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ లు డిమాండ్ చేశారు.బి

బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారీ, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్ శరవందలు మాట్లాడుతూ.... ఎన్నో ఏండ్ల చరిత్ర ఉన్న పెబ్బేరు సంత పెబ్బేరు ప్రజలకు జీవనోపాధి గా ఆసరాగా నిలుస్తున్న సంతను బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సంతను కబ్జా చేసే కుట్టలు చేయడం వల్ల ఆటంకాలు ఎదురయ్యాయి అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న స్థలాన్ని, పెబ్బేరు సంత స్థలాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అనుచరుడికి కట్ట పెట్టేందుకు కుట్రలు చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసు అన్నారు గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి చేసిన భూ కబ్జా విషయాలపై ప్రజలకు తెలియచెప్పిన ఎమ్మెల్యే పై నిరాధారణమైన మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మెల్యే పై అసభ్య పదజాలం తో మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజల కోసం అండగా ఉంటూ ప్రజల పక్షిపాతిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పై ఆరోపణలు సహించబోమన్నారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.బివరుసగా ఓటమిని అంగీకరించలేకనే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అక్కస్సుతో ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా, ప్రముఖ న్యాయవాదిగా సేవలందించిన మీరు అసభ్య పదజాలంతో దూశించడం పై తప్పుబాట్టారు. సభ్య సమాజానికి మానవ విలువలను నేర్పించాల్సిందిపోయి, నోటికికొచ్చిన మాటలు మాట్లాడడం సరికాదన్నారుకాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించడంతో కాంగ్రెస్ పార్టీ గెలుపును స్వీకరించలేక, ఓర్వలేని తనంతో, కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాజకీయ విలువలతో కూడిన సమాజాల్లో అన్యాయం జరుగుతున్న సంఘటనలు స్పందించి తనవంతుగా బాధ్యత వహించాలని హితువు పలికారు.ఈ సమావేశంలో ప్రముఖ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ పరశురాం, కాంగ్రెస్ నాయకులు శివ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు జానకి రాములు, తిరుపతయ్య, పలువురు ఉన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్

### - శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే విజయరమణారావు

### - కలిసి పని చేద్దాం పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం: చైర్మన్ మల్లయ్య




పెద్దపల్లి ఫిబ్రవరి 25:(లోకల్ గైడ్)అందరి సహకారంతో పెద్దపల్లి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తామని మున్సిపల్‌చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ రమణారావు సమక్షంలో చైర్మన్ గా బాధ్యతలను స్వీకరించారు. ముందుగా చైర్మన్ చాంబర్‌లో వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం చైర్మన్, వైస్‌చైర్మన్ బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు సమక్షంలో తన పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపి, చైర్మన్, పాలకవర్గం కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆదరించి ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలను అప్పగించిన విజన్నకు రుణపడి ఉంటామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ పట్టణంలో సామాన్య రైతు కుటుంబంలో పుట్టి పెరిగాను. ఇక్కడి రోడ్ల మీద నడిచాను, కంచెర బావి నీళ్లు తాగి పెరిగినవాడినని, ఇక్కడి సమస్యలను దగ్గరగా చూశానన్నారు. అందుకే ఈ పదవిని ‘అధికారం‘గా కాకుండా, సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని తెలిపారు. పట్టణంలో ఇంకా చాలా మెరుగుపరచాల్సిన అంశాలు ఉన్నాయని వాటి అన్నిటిని అందరి సహకారంతో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి శుభ్రమైన తాగునీరు, మంచి డ్రైనేజీ వ్యవస్థ, పక్కాగా తడి, పొడి చెత్త అమలు, రోడ్లు, వీధుల దీపాలు, పార్కుల అభివృద్ధి, మెరుగైన ఆరోగ్యం, విద్యా సౌకర్యాలు, యువతకు ఉపాధి అవకాశాలు, స్వచ్ఛతకు పెద్దపీట వేస్తా అన్నారు. ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయనని, పారదర్శకంగా, నిజాయితీగా, పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా పనిచేస్తానని మాట ఇస్తున్నానని తెలిపారు. బాధ్యతలను స్వీకరించిన చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌ను తోటి కౌన్సిలర్లు, అధికారులు సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499